
# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు








## నేడు ఏలూరు జిల్లాలో సీఎం పర్యటన

ఉప రాష్ట్రపతితో కలిసి మొక్కజొన్న కొత్త వంగడాన్ని ఆవిష్కరించనున్న సీఎం

- వివరాలు 2 లో..

# పోర్టులే.. ప్రగతికి కొత్త ద్వారాలు





- తీరరేఖను ఆర్థిక శక్తిగా మలుస్తున్న సీఎం చంద్రబాబు
- కేంద్రంతో సమన్వయం.. పోర్టుల చుట్టూ పరిశ్రమలు, లాజిస్టిక్స్ కారిడార్ల నిర్మాణం
- ములపేట నుంచి రామాయపట్నం వరకు.. పోర్టుల కేంద్రంగా కొత్త పారిశ్రామిక ముఖచిత్రం
- కంటైనర్ నుంచి ఉద్యోగం వరకు.. సముద్ర ఆర్థిక వ్యవస్థతో రాష్ట్రవ్యాప్త అభివృద్ధికి బాటలు

3

సముద్ర తీరాన్ని కేవలం భౌగోళిక సరిహద్దుగా చూసే రోజులుపోయాయి. ఇప్పుడు అదే తీరం రాష్ట్ర ఆర్థిక ప్రగతికి అతి పెద్ద ఆస్తి. 1,053 కిలోమీటర్ల సుదీర్ఘ తీరరేఖ, ఇప్పటికే కార్యకలాపాలు సాగిస్తున్న ప్రధాన, ఇతర పోర్టులు, నిర్మాణంలో ఉన్న కొత్త నౌకాశ్రయాలు.. వీటన్నింటినీ ఒక సమగ్ర ఆర్థిక వ్యూహంలోకి తీసుకురాగలిగితే ఆంధ్రప్రదేశ్ దేశంలోని అత్యంత శక్తిమంతమైన సముద్ర వాణిజ్య గేట్‌వేగా ఎదుగుతుంది. విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు ఈ అవకాశాన్ని గుర్తించే.. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంతో సమన్వయాన్ని బలోపేతం చేస్తూ పోర్టు ఆధారిత అభివృద్ధికి కొత్త దిశను చూపుతున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అవసరాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లడంలో తన అనుభవాన్ని, సమన్వయ సామర్థ్యాన్ని వినియోగిస్తున్నారు. ఫలితంగా పోర్టుల అభివృద్ధి ఒకే ప్రాజెక్టుకు పరిమితం కాకుండా రోడ్లు, రైల్వేలు, లాజిస్టిక్స్, పరిశ్రమలు, నైపుణ్యాభివృద్ధి, ఎగుమతులు, షిప్‌బిల్డింగ్ వంటి అనుబంధ రంగాలతో ముడిపడే సమగ్ర ప్రణాళికగా రూపుదిద్దుకుంటోంది.

## ప్రజా సంక్షేమమే ఆంధ్రకేసరి ఊపిరి


**జయంతి సందర్భంగా టంగుటూరికి సీఎం చంద్రబాబు నివాళి**



అమరావతి (చైతన్య రథం): నిరాడంబరత.. నిజాయితీ, పట్టుదల, క్రమశిక్షణ, నమ్మిన సిద్ధాంతం కోసం ఎంతటి వారినైనా ఎదిరించే గుణం టంగుటూరి ప్రకాశం పంతులు నైజమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్మరించుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధులు టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. "ప్రజా సంక్షేమమే ఊపిరిగా జీవించిన ఆంధ్ర కేసరి తెలుగువారి సాహసానికి, పౌరుషానికి ప్రతీక. ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఆ మహానుభావుని విశిష్ట వ్యక్తిత్వాన్ని, సాహస పోరాటాన్ని స్మరించుకుంటూ... ఆయన స్మృతికి నివాళులు అర్పిద్దాం" అంటూ ఎక్స్ వేదికపై పోస్టు పెట్టారు.

**లోకేష్ లక్ష్యంలో లోతైన గొంతు**

## తరం మారుతోంది.. మన స్వరం మారాలి!



పిల్లల ఆలోచనలే వేగంగా మారుతున్నప్పుడు.. విద్యా విధానంలో మరింత వేగంగా మార్పులు రావాలన్న తపన ఏపీ విద్యా మంత్రి నారా లోకేష్‌లో ప్రస్ఫుటమైంది. పాఠశాల విద్య మార్కుల దగ్గరే ఆగిపోకూడదని.. మానవత్వం వరకూ పిల్లల జ్ఞానం విస్తరించాలన్న లోకేష్ విద్యా దార్శనికతను అభినందించక తప్పదు. విద్యలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామి కావాలంటే.. ముందు పిల్లలను ప్రేమించి వాళ్లను అర్థం చేసుకోవడంపై ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలన్న ఆచరణాత్మక సూచన ప్రశంసించదగ్గది, ఫలితాలివ్వదగ్గది! తరగతి గది మారడంతోనే తరం మారుతోందని, మారుతున్న తరానికి అవసరమైన జ్ఞానం..నైపుణ్యం..విలువల విద్యను అందించాల్సిన బాధ్యత మనపైనే ఉందంటూ విద్యా శాఖామంత్రిగా టీచర్లకు లోకేష్ చేసిన సూచనను – ప్రాధాన్యతాంశంగా.. ప్రామాణికత కలిగిన పాఠ్యాంశంగా తీసుకోక తప్పదు!

4

## గ్రామీణ ప్రాంతాల్లోనూ మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత



- రూ.10 వేల కోట్లతో తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, చెరువులు, పార్కుల అభివృద్ధి
- రూ.2,123 కోట్లతో 1,392 రహదారులు నిర్మాణం
- వినుకొండకు రూ.240 కోట్లతో సమగ్ర మంచినీటి పథకం
- ప్రజలకు మంచి చేయడమే చంద్రబాబు ధ్యేయం
- పల్నాడు జిల్లా ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి

6

## కరవు ప్రాంతానికి జీవనాడి!



**కరవు నేలకు కృష్ణమ్మ పరుగులు**

- మూడు దశాబ్దాల నిరీక్షణకు తెర
- వెలిగొండ జలకళకు శ్రీకారం
- సాగు, తాగునీటికి శాశ్వత భరోసా
- ఆగస్టు 31న వెలిగొండ తొలిదశ ప్రారంభం
- 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు
- 15.25 లక్షలమందికి తాగునీరు

కౌంట్ డౌన్ 8

5



టీవీ5 అమరావతి బ్యూరో సీనియర్ రిపోర్టర్ రాకేష్ కుమారుడు, కుమార్తెల నూతన వస్త్ర బహుకరణ వేడుకకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. తాడేపల్లిలోని ఎస్ఆర్ కన్వెన్షన్‌లో జరిగిన కార్యక్రమానికి హాజరై జిగ్నేష్, అవేక్షలను ఆశీర్వదించారు.




సీనియర్ ఐఏఎస్ అధికారి కె కన్నబాబు కుమారుడి వివాహ రిసెప్షన్ వేడుకకు విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. హైదరాబాద్ వట్టినాగులపల్లిలోని ఈవెంతారా కన్వెన్షన్‌లో జరిగిన వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన దంపతులు రితేష్ సూర్య ప్రీతమ్, హిమ ఐశ్వర్యలను ఆశీర్వదించారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# నేడు ఏలూరు జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన

**ఉప రాష్ట్రపతితో కలిసి మొక్కజొన్న కొత్త వంగడాన్ని ఆవిష్కరించనున్న సీఎం**

అమరావతి (చైతన్య రథం): రైతుల పంటకు విలువ జోడించి, ప్రాసెసింగ్, బ్రాండింగ్‌తో మార్కెట్‌కు తరలించడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే ప్రయోగానికి ఏలూరు జిల్లా ముసునూరు వేదిక కానుంది. దేశంలో తొలి నాన్-జీఎంవో పాప్‌కార్న్ మెయిజ్ హైబ్రిడ్ విత్తనాన్ని ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ముఖ్యమంత్రి చంద్రబాబు సంయుక్తంగా ఆవిష్కరించనున్నారు. ఏలూరు జిల్లా ముసునూరులో గోర్మే పాప్ కార్నికా సంస్థ ఆధ్వర్యంలో జన్యుపరంగా మార్పు చెందని మొక్కజొన్న వంగడాన్ని ఇరువురు నేతలు ఆవిష్కరించనున్నారు. గోర్మే పాప్‌కార్నికా ప్రస్తుతం దేశవ్యాప్తంగా వేల ఎకరాల్లో పాప్‌కార్న్ మెయిజ్ సాగుతో వేలాదిమంది రైతులతో భాగస్వామ్యం కలిగి ఉంది. ముసునూరులోని ప్లాంట్ ఆసియాలోనే అతిపెద్ద పాప్‌కార్న్ ప్రాసెసింగ్ కేంద్రాల్లో ఒకటిగా నిర్మించారు. దేశంలోని వేలాది సినిమా థియేటర్లకు పాప్‌కార్న్ సరఫరా చేయడంలో సంస్థ కీలకంగా ఉంది. సోమవారం తొలి నాన్-జీఎంవో పాప్‌కార్న్ మెయిజ్ హైబ్రిడ్ విత్తనాన్ని



ఆవిష్కరించనున్నారు.

**సీఎం చంద్రబాబు పర్యటన వివరాలు**

ఉదయం 09.55 గంటలకు క్యాంప్ కార్యాలయం నుంచి బయలుదేరి 10.15 గంటలకు ముసునూరు మండలం కాట్రేనిపాడుకు చేరుకుంటారు. 10.45 గంటలకు గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో కలిసి ఆయన, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు స్వాగతం పలుకుతారు. 11.00 గంటలకు హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనం ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 01.20 గంటలకు రాష్ట్ర సచివాలయానికి చేరుకుంటారు.

# పోలీసు వాహన ప్రమాదం దురదృష్టకరం

- కానిస్టేబుల్ రమణ మృతి బాధాకరం
- బాధిత కుటుంబాలకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఓదార్పు
- మెడికవర్ ఆసుపత్రిలో క్షతగాత్రులకు పరామర్శ



విజయనగరం (చైతన్యరథం): కేసు దర్యాప్తు నిమిత్తం వెళుతున్న పోలీసు వాహనానికి ప్రమాదం జరగటం అత్యంత దురదృష్టకరమని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. గాజుల రేగ కొండమీద పోలీసు వాహనం బోల్తా పడిన విషయం తెలిసిన వెంటనే ఎస్పీ దామోదర్‌తో ప్రమాద సంఘటన వివరాలను ఫోన్లో అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులు చికిత్స పొందుతున్న మెడికవర్ ఆసుపత్రి వద్దకు మంత్రి చేరుకుని తీవ్ర గాయాలతో ఐసీయూలో చికిత్స పొందుతున్న ఎస్ఐ అశోక్, కానిస్టేబుల్ రాజారావులను పరామర్శించారు. అనంతరం ప్రమాద బాధిత కుటుంబ సభ్యులతో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడారు. అనుకోని ప్రమాదంలో గాయపడిన పోలీసు మిత్రులకు పోలీసు వ్యవస్థ, ప్రభుత్వం అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని కోరారు. వైద్యం జరుగుతున్న తీరును ఎస్పీ దామోదర్, ఇతర పోలీసు అధికారులను మంత్రి కొండపల్లి అడిగి తెలుసుకున్నారు. ప్రమాద సంఘటన వివరాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, హోం మంత్రి వంగలపూడి అనితకి వివరించినట్లు తెలిపారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎస్పీ దామోదర్ మాట్లాడారు. ఎస్ఐ వీ అశోక్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ జీ నాగేంద్రప్రసాద్, కానిస్టేబుల్ కం డ్రైవర్ కే రాజబాబు, కానిస్టేబుల్ సిహెచ్ వెంకటరమణ కేసు దర్యాప్తు నిమిత్తం వెళుతుండగా వాహనానికి బ్రేక్ ఫెయిల్ కావడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుందన్నారు. వైద్యులు శాయశక్తులా కృషి చేసినప్పటికీ ఈ ప్రమాదంలో కానిస్టేబుల్ ఎస్ వెంకట రమణ మృతి చెందటం బాధాకరమైన విషయం అని మంత్రి కొండపల్లి ఆవేదన వ్యక్తం చేశారు. రాజబాబుకు నడుము వద్ద గాయం కావడంతో ఆపరేషన్ చేస్తున్నారని, డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించడంతో పెను ప్రమాదమే తప్పిందని మంత్రి కొండపల్లి వివరించారు. ఈ ప్రమాదంలో ఎస్సై అశోక్ కుమార్‌కు ఎడమ కాలు విరిగిందని, జి నాగేంద్ర ప్రసాద్ కు ఎడమ చేయి విరిగినట్లు వైద్యులు తెలిపారన్నారు. ఇటువంటి సంఘటన జరగడం దురదృష్టకరమని కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది ధైర్యంగా ఉండాలని మంత్రి కొండపల్లి కోరారు. పోలీస్ సిబ్బందికి మెరుగైన వైద్య చికిత్సను అందించాలని మెడికవర్ వైద్యసిబ్బందిని మంత్రి ఆదేశించారు.

# 28వ రోజూ విజయవంతంగా 'ఇంటింటికీ తెలుగుదేశం'

- 2,51,872 ఇళ్లను సందర్శించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు
- మొత్తంగా 79.39 లక్షల ఇళ్లకు చేరుకున్న వైనం
- ప్రజా భాగస్వామ్యంతో మరింత విస్తృతంగా కార్యక్రమం

అమరావతి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు.. ప్రభుత్వ పనితీరుపై ప్రజల స్పందనను నేరుగా తెలుసుకునేందుకు తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న "ఇంటింటికీ తెలుగుదేశం - 2 ఏళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమం 28వ రోజు ఆదివారం కూడా రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగింది. 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం 75 లక్షల ఇళ్ల



మైలురాయిని దాటి.. 80 లక్షల మైలురాయికి చేరువయింది.

28వ రోజు రాష్ట్రవ్యాప్తంగా 2,51,872 ఇళ్లను టీడీపీ నాయకులు, కార్యకర్తలు సందర్శించారు. దీంతో కార్యక్రమం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు మొత్తం 79.39 లక్షల ఇళ్లను పార్టీ శ్రేణులు సందర్శించారు. ఇప్పటికే 75 లక్షల ఇళ్ల మైలురాయిని అధిగమించి, ప్రజల గడపగడపకు 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం మరింత వేగంగా విస్తరిస్తోంది.

టీడీపీ నేతలు, శ్రేణులు ప్రతీ గడపకు వెళ్లి ప్రతీ కుటుంబాన్ని ప్రత్యక్షంగా కలిసి వారికి అందుతున్న ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను వివరిస్తూ.. రైతులు, మహిళలు, యువత, పేదలు, మధ్య తరగతి వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఆయా కుటుంబాలకు తెలియజేస్తున్నారు. అదే సమయంలో ప్రజల సమస్యలు, అభిప్రాయాలను నేరుగా తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుండటంతో 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం మరింత ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలు కూడా పెద్దఎత్తున భాగస్వామ్యమవుతున్నారు.



# పోర్టులే..

# ప్రగతికి కొత్త ద్వారాలు

- తీరరేఖను ఆర్థిక శక్తిగా మలుస్తున్న సీఎం చంద్రబాబు
- కేంద్రంతో సమన్వయం.. పోర్టుల చుట్టూ పరిశ్రమలు, లాజిస్టిక్స్ కారిడార్ల నిర్మాణం
- ములపేట నుంచి రామాయపట్నం వరకు.. పోర్టుల కేంద్రంగా కొత్త పారిశ్రామిక ముఖచిత్రం
- కంటైనర్ నుంచి ఉద్యోగం వరకు.. సముద్ర ఆర్థిక వ్యవస్థతో రాష్ట్రవ్యాప్త అభివృద్ధికి బాటలు



సముద్ర తీరాన్ని కేవలం భౌగోళిక సరిహద్దుగా చూసే రోజులుపోయాయి. ఇప్పుడు అదే తీరం రాష్ట్ర ఆర్థిక ప్రగతికి అతి పెద్ద ఆస్తి. 1,053 కిలోమీటర్ల సుదీర్ఘ తీరరేఖ, ఇప్పటికే కార్యకలాపాలు సాగిస్తున్న ప్రధాన, ఇతర పోర్టులు, నిర్మాణంలో ఉన్న కొత్త నౌకాశ్రయాలు.. వీటన్నింటినీ ఒక సమగ్ర ఆర్థిక వ్యూహంలోకి తీసుకురాగలిగితే ఆంధ్రప్రదేశ్ దేశంలోని అత్యంత శక్తిమంతమైన సముద్ర వాణిజ్య గేట్‌వేగా ఎదుగుతుంది. విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు ఈ అవకాశాన్ని గుర్తించే.. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంతో సమన్వయాన్ని బలోపేతం చేస్తూ పోర్టు ఆధారిత అభివృద్ధికి కొత్త దిశను చూపుతున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అవసరాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లడంలో తన అనుభవాన్ని, సమన్వయ సామర్థ్యాన్ని వినియోగిస్తున్నారు. ఫలితంగా పోర్టుల అభివృద్ధి ఒకే ప్రాజెక్టుకు పరిమితం కాకుండా రోడ్లు, రైల్వేలు, లాజిస్టిక్స్, పరిశ్రమలు, నైపుణ్యాభివృద్ధి, ఎగుమతులు, షిప్‌బిల్డింగ్ వంటి అనుబంధ రంగాలతో ముడిపడే సమగ్ర ప్రణాళికగా రూపుదిద్దుకుంటోంది. కేంద్ర ప్రభుత్వం 2026 ఫిబ్రవరిలో వెల్లడించిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం, కాకినాడ ఎస్‌ఈజెడ్ పోర్టులు నిర్మాణంలో ఉన్నాయి. అంతేకాదు, ప్రధానమంత్రి గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ కింద రాష్ట్రంలో రూ.7,101.68 కోట్ల విలువైన 13 పోర్టులు, జలరవాణా సంబంధిత ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు, విశాఖపట్నం పోర్టు అథారిటీ ద్వారా అమలవుతున్నాయి. ఇవి కేవలం నౌకాశ్రయాల నిర్మాణ పనులు కావు. రాష్ట్ర ఆర్థిక భవిష్యత్తుకు కొత్త ద్వారాలు తెరవాలన్న ప్రభుత్వ వ్యూహానికి సంకేతాలు. అందుకే 'పోర్టులే.. ప్రగతికి కొత్త ద్వారాలు' అన్నది ఇప్పుడు ఒక నినాదం కాకుండా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కార్యాచరణకు కేంద్రబిందువుగా కనిపిస్తోంది.

చంద్రబాబు నాయుడు పాలనలో పోర్టులపై కనిపిస్తున్న ప్రత్యేకత.. ఒక పోర్టును నిర్మించడంకంటే దాని చుట్టూ మొత్తం ఆర్థిక వ్యవస్థను నిర్మించాలన్న దూరాలోచన. రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ, కేంద్రంలో భాగస్వామిగా ఉన్న ఎన్డీఏ ప్రభుత్వంతో సమన్వయాన్ని ఉపయోగించుకుని రాష్ట్రానికి అవసరమైన మౌలిక వసతులు, పెట్టుబడులు, కేంద్ర సహకారం సాధించే దిశగా ముందుకు సాగుతోంది. పోర్టు అంటే కేవలం నౌకలు నిలిచే ప్రదేశం కాదని, పోర్టు వెనుక పరిశ్రమలు, ముందుకు ప్రపంచ మార్కెట్లు ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. అందుకే పోర్టులను పారిశ్రామిక కారిడార్లు, జాతీయ రహదారులు, రైల్వే మార్గాలు, మల్టీ మోడల్ లాజిస్టిక్స్, గిడ్డంగులు, కోల్డ్‌చైన్లు, ఫుడ్ ప్రాసెసింగ్ కేంద్రాలతో అనుసంధానించే దిశగా ప్రణాళికలు రూపుదిద్దుకుంటున్నాయి. కేంద్రం కూడా సాగర్‌మాల, గతిశక్తి వంటి కార్యక్రమాల ద్వారా రాష్ట్రాలకు పోర్టు మౌలిక వసతులు, కోస్టల్ బెర్తులు, రోడ్డు-రైలు కనెక్టివిటీ, ఫిషింగ్ హార్బర్లు, నైపుణ్యాభివృద్ధి వంటి రంగాల్లో ఆర్థిక సహకారం అందిస్తోంది. విశాఖపట్నం పోర్టు ఆధునీకరణలో కొత్త బెర్తులు, మెకనైజేషన్, కంటైనర్ సామర్థ్యం, నిల్వ సదుపాయాల విస్తరణ వంటి పనులు కొనసాగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ వివరాల ప్రకారం మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టు, మచిలీపట్నం డీప్‌వాటర్ పోర్టు, రామాయపట్నం పోర్టు వంటి ప్రాజెక్టులు కూడా వివిధ దశల్లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో చంద్రబాబు ఢిల్లీతో సమన్వయాన్ని కేవలం నిధుల సాధనకే పరిమితం చేయకుండా.. రాష్ట్రానికి అనుకూలమైన విధానాలు, వేగవంతమైన అనుమతులు, కేంద్ర సంస్థల సహకారం, జాతీయ రహదారి-రైల్వే అనుసంధానాల కోసం వినియోగించాల్సిన అవసరం ఉంది. 'ఒక పోర్టు-ఒక ప్రాంతం' అనే పరిమిత దృక్పథం నుంచి 'ఒక పోర్టు-ఒక ఆర్థిక మండలం' అనే దిశగా ఆలోచిస్తేనే పెట్టుబడులు పెద్దఎత్తున ఆకర్షించగలుగుతాం. ఇప్పటికే రాష్ట్రంలో నాలుగు కొత్త పోర్టులు అభివృద్ధి చెందుతున్నాయని, భవిష్యత్తులో ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్టు ఉండేలా చూడాలన్న లక్ష్యాన్ని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. ఇది సంఖ్యల పెంపు కోసం కాదు.. తీరప్రాంతంలోని ప్రతి భాగాన్ని ఆర్థిక కార్యకలాపాలతో అనుసంధానించాలన్న దీర్ఘకాలిక ఆలోచనగా చూడాలి. అదే సమయంలో కేంద్రం ప్రవేశపెట్టిన 'వన్ నేషన్-వన్ పోర్ట్ ప్రాసెస్' వంటి డిజిటల్ సంస్కరణలు దేశంలోని అన్ని పోర్టులలో ప్రక్రియలను ఏకరీతిగా మార్చి, డాక్యుమెంటేషన్‌ను తగ్గించి సమయం, వ్యయాన్ని తగ్గించే లక్ష్యంతో ఉన్నాయి. ఈ విధానాలను రాష్ట్రంలోని ప్రతి పోర్టుకు సమర్థంగా అనుసంధానించగలిగితే ఆంధ్రప్రదేశ్ పోర్టుల పోటీతత్వం మరింత పెరుగుతుంది.

రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ తీరప్రాంత ముఖచిత్రం గణనీయంగా మారే అవకాశం ఉంది. ఉత్తరాంధ్రలో ములపేట-విశాఖ ప్రాంతం, మధ్య కోస్తాలో కాకినాడ-మచిలీపట్నం అక్షం, దక్షిణ కోస్తాలో రామాయపట్నం-కృష్ణపట్నం-నెల్లూరు ప్రాంతం.. ఇలా పోర్టులను కేంద్రాలుగా చేసుకుని కొత్త పారిశ్రామిక, లాజిస్టిక్స్ బెల్టులు రూపుదిద్దుకునే అవకాశం ఉంది. పోర్టుల అభివృద్ధివల్ల కేవలం పెద్ద పరిశ్రమలకే కాదు.. ఆక్వా, వ్యవసాయం, ఆహార శుద్ధి, ఫార్మా, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, పెట్రోకెమికల్స్, ఖనిజాలు, ఇంజినీరింగ్ ఉత్పత్తులు వంటి అనేక రంగాలకు ఎగుమతి అవకాశాలు విస్తరిస్తాయి. ముఖ్యంగా రాయలసీమ వంటి అంతర్గత ప్రాంతాల్లో తయారయ్యే ఉత్పత్తులు వేగంగా పోర్టులకు చేరేలా రోడ్డు, రైలు, లాజిస్టిక్స్ వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా పోర్టు ఆధారిత అభివృద్ధి ప్రయోజనాలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించవచ్చు.దీనికితోడు షిప్‌బిల్డింగ్, షిప్ రిపేర్, సముద్ర పరికరాల తయారీ వంటి కొత్త రంగాల్లోనూ రాష్ట్రానికి అవకాశాలు కనిపిస్తున్నాయి. కేంద్రంతో కలిసి ఆంధ్రప్రదేశ్‌లో భారీ షిప్‌బిల్డింగ్ క్లస్టర్ ఏర్పాటుపై చర్చలు సాగుతున్నట్లు 2025లో రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఈ తరహా క్లస్టర్లు వస్తే వేలాది ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలకు దారి తీసే అవకాశముంది. అయితే అభివృద్ధి అంటే కేవలం పోర్టులు, క్రేన్లు, నౌకలు కాదు. మత్స్యకారుల జీవనోపాధి, తీర ప్రాంత పర్యావరణ పరిరక్షణ, సముద్ర జీవవైవిధ్యం, స్థానిక యువతకు నైపుణ్య శిక్షణ, చిన్న వ్యాపారాలకు అవకాశాలు కూడా అదే ప్రణాళికలో భాగం కావాలి. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రైవేటు రంగం కలిసి పనిచేస్తే ఆంధ్రప్రదేశ్ తీరరేఖ దేశ ఆర్థికాభివృద్ధికి ఒక శక్తిమంతమైన కారిడార్‌గా మారగలదన్నది రాష్ట్రం ఆలోచన. అందుకే -ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రంతో సమన్వయం సాధిస్తూనే.. స్థిరమైన విధానాలు, వేగవంతమైన అమలు, పారదర్శక పెట్టుబడి వాతావరణంపై దృష్టి కేంద్రీకరిస్తున్నారు. పోర్టులో దిగే ప్రతి కంటైనర్ వెనుక ఒక పరిశ్రమ ఉండాలి. ప్రతి పరిశ్రమ వెనుక ఉద్యోగం ఉండాలి. ప్రతి ఉద్యోగం వెనుక ఒక కుటుంబ భవిష్యత్తు మెరుగుపడాలి. అప్పుడు మాత్రమే సముద్రం రాష్ట్రానికి భౌగోళిక సరిహద్దు కాకుండా ఆర్థిక సరిహద్దులను విస్తరించే శక్తిగా మారుతుందన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన. పోర్టుల అభివృద్ధి అంటే తీరాన్ని మార్చడం కాదు, రాష్ట్ర ఆర్థిక ముఖచిత్రాన్నే మార్చడమని అనేక సందర్భాల్లో ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యల వెనుక అంతరార్థమదే. విద్యామంత్రి లోకేష్ పదేపదే చెబుతున్నట్టు -ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ సర్కారు ఉన్న తరుణంలో.. పోర్టులే ఆంధ్రప్రదేశ్ ప్రగతికి నిజమైన ముఖ ద్వారాలవుతాయన్న నమ్మకాలు బలపడుతున్నాయి.



లోకేష్ లక్ష్యంలో లోతైన గొంతు

# తరం మారుతోంది..
# మన స్వరం మారాలి!

విజయనగరం దాసన్నపేట జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల క్లస్టర్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి హాజరైన సందర్భంలో.. అక్కడినుంచే రాష్ట్రవ్యాప్త టీచర్లతో వీడియో కాన్ఫరెన్స్ మాట్లాడారు మంత్రి లోకేష్. "విద్యావ్యవస్థలో ప్రజా ప్రభుత్వం తెచ్చిన సంస్కరణలు పూర్తయ్యాయి. ఇక పూర్తిగా అభ్యసన ఫలితాలపైనే దృష్టి పెట్టాలి" అంటూ –గత ఐదేళ్ల వైసీపీ పాలనలో సుషుప్తావస్థకు చేరిన టీచర్ల వ్యవస్థను తట్టిలేపారు. రాష్ట్రంలో పటిష్టమైన విద్యా వ్యవస్థను ప్రతిష్టించేందుకు ప్రభుత్వపరంగా తాను నిర్వర్తించాల్సిన బాధ్యతను నిర్వర్తిస్తున్నానని, నిర్వర్తిస్తానని చెబుతూనే.. –అందుకు టీచర్లనుంచి ఏమి ఆశిస్తున్నారో మంత్రి లోకేష్ చెప్పకనే చెప్పడం గొప్ప విషయం!

చదువంటే –పాఠాలు చెప్పడమే కాదు, ఒక తరం ఆలోచనా విధానాన్ని తీర్చిదిద్దడం. మార్కులు, ర్యాంకులు, పరీక్షా ఫలితాలకు మించిన బాధ్యత అది. విద్యార్థిని మంచి ఉద్యోగిగానే కాదు, మంచి మనిషిగా, బాధ్యతాయుతమైన పౌరుడిగా, సమాజంపట్ల సున్నితమైన వ్యక్తిగా తయారు చేయడమే అసలైన విద్య. ఈ విస్తృత దృక్పథమే ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థలో వేళ్లూనుకోవాలని, ఏపీలో విద్యను దేశంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దాలన్న తన లక్ష్యంలోని మూలాంశం అదేనని మంత్రి లోకేష్ తన ప్రసంగంలో సూత్రప్రాయంగా ప్రస్తావించారు. మంత్రి లోకేష్ చేసిన ప్రసంగంలో అంతర్ముఖంగా ఈ అంశమే పదేపదే స్పష్టమైంది. సంస్కరణలు ఒక దశ మాత్రమే.. ఇక అసలు పరీక్ష అభ్యసనా ఫలితాలు. గత రెండేళ్లుగా విద్యారంగంలో పలు మార్పులు తీసుకొచ్చామని, ఉపాధ్యాయులపై ఉన్న బోధనేతర భారాన్ని తగ్గించామని, ఇక ఉపాధ్యాయుల శక్తి, సమయం పూర్తిగా పిల్లల అభ్యసనపై కేంద్రీకృతం కావాలంటూ ఇచ్చిన పిలుపు విద్యా సంస్కరణల్లో సహజమైన తదుపరి అడుగు. అయితే లోకేష్ ప్రసంగానికి ప్రత్యేకతనిచ్చింది కేవలం 'నూరుశాతం ఫలితాలు' అనే లక్ష్యం కాదు. పిల్లలను అర్థం చేసుకోవాలన్న ఆయన ఆలోచన. మారుతున్న తరం మనస్తత్వాన్ని, వారి ఆలోచనా విధానాన్ని, వారి సున్నితత్వాన్ని ఉపాధ్యాయులు గుర్తించాల్సిన అవసరాన్ని లోతుగా ప్రస్తావించారు. ఇది నేటి విద్యావ్యవస్థకు అత్యంత కీలకమైన అంశం.

### మారుతున్న తరం..
### మారాల్సిన బోధనా విధానం

ప్రస్తుతం పిల్లలు పెరుగుతున్న సామాజిక, సాంకేతిక వాతావరణం గత తరాలతో పోలిస్తే పూర్తిగా భిన్నం. ఇంటర్నెట్, సోషల్ మీడియా, కృత్రిమ మేధ, వేగంగా మారుతున్న జీవనశైలి.. ఇవన్నీ పిల్లల ఆలోచనా ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్నాయి. సమాచారాన్ని పొందడంలో వారు ముందున్నారు. కానీ ఆ సమాచారాన్ని సరైన రీతిలో అర్థం చేసుకోవడం, భావోద్వేగాలను నియంత్రించుకోవడం, ఎదుటివారిని గౌరవించడం, వైఫల్యాన్ని స్వీకరించడం వంటి జీవిత నైపుణ్యాల విషయంలో మార్గదర్శకత్వం మరింత అవసరం. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయుడు కేవలం 'సబ్జెక్ట్ టీచర్'గా కాకుండా ఒక మెంటార్‌గా మారాల్సిన అవసరాన్ని లోకేష్ లోతుగా ప్రస్తావించారు. పిల్లల ప్రవర్తనలో వస్తున్న మార్పులను చూసి వారిని తప్పుపట్టడం సులభం. కానీ ఆ మార్పుల వెనుక ఉన్న కారణాలను అర్థం చేసుకుని, సరైన దిశలో నడిపించడం అసలైన విద్యా నాయకత్వం. ఇదే కోణంలో మంత్రి ప్రస్తావించిన నైతిక విలువల విద్య ప్రాధాన్యం సంతరించుకుంటుంది.

### మార్కులకంటే ముందుగా..
### మనిషిని తయారు చేద్దాం

ప్రముఖ ఆధ్యాత్మికవేత్త చాగంటి కోటేశ్వరరావు సారథ్యంలో విలువలతో కూడిన విద్యపై ప్రత్యేక పాఠ్యాంశాలు రూపొందించామని లోకేష్ వెల్లడించడం విద్యను కేవలం పరీక్షా కేంద్రిత విధానం నుంచి జీవన నైపుణ్యాలవైపు తీసుకెళ్లే ప్రయత్నమే. తల్లిదండ్రులను, మహిళలను గౌరవించడం, ఇతరుల భావాలను అర్థం చేసుకోవడం, సహృదయత, క్రమశిక్షణ, మానవత్వం, సమాజంపట్ల బాధ్యత వంటి విలువలు చిన్నతనం నుంచే అలవడితే.. అవి పిల్లల వ్యక్తిత్వానికి పునాదులవుతాయి. ఇది జరిగితే రేపటి విద్యార్థి కేవలం మంచి మార్కులు సాధించే పిల్లాడు కాదు, మంచి నిర్ణయాలు తీసుకునే వ్యక్తి అవుతాడు. అధికారంలో ఉన్నా, ఉద్యోగంలో ఉన్నా, వ్యాపారంలో ఉన్నా, కుటుంబంలో ఉన్నా తన బాధ్యతను గుర్తించే పౌరుడిగా ఎదుగుతాడు. అదే నిజమైన విద్యా విజయం.

### ఒత్తిడి లేని విద్య.. సృజనాత్మకతకు తొలి మెట్టు

విద్యార్థులపై ఒత్తిడిని తగ్గించే పద్ధతులపై ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని మంత్రి చెప్పడం కాలానుగుణమైన సూచన. పరీక్షలు, ర్యాంకులు, పోటీలు మాత్రమే విద్యకు ప్రమాణాలుగా మారినప్పుడు పిల్లల్లో భయం పెరుగుతుంది. భయం ఉన్న చోట సృజనాత్మకత తగ్గుతుంది. దీనికి భిన్నంగా ఆటల ద్వారా నేర్పడం, ప్రాజెక్టుల ద్వారా సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడం, ప్రశ్నించే స్వేచ్ఛ కల్పించడం, సాంకేతికతను సృజనాత్మకంగా వినియోగించడం వంటి విధానాలు పిల్లల్లో ఆసక్తిని పెంచుతాయి. మంత్రి ప్రస్తావించిన 'ఇన్నొవేటివ్' కార్యక్రమాల అసలు లక్ష్యం ఇదే కావాలి.

### ఇతర రాష్ట్రాల అనుభవాల నుంచి..
### ఆంధ్రప్రదేశ్‌కు సొంత నమూనా

భారత్‌లో విద్యారంగంలో ఒక్కో రాష్ట్రం ఒక్కో విధానాన్ని అనుసరిస్తోంది. ఢిల్లీవంటి ప్రాంతాల్లో పాఠశాల మౌలిక వసతులు, ఉపాధ్యాయ శిక్షణకు ప్రాధాన్యం ఇచ్చిన నమూనాలు కనిపించాయి. కేరళ విద్యలో ప్రాథమిక అక్షరాస్యత, సామాజిక అభివృద్ధి, డిజిటల్ వనరుల వినియోగానికి ప్రాధాన్యం ఇచ్చింది. తమిళనాడు పాఠశాల విద్యలో విద్యార్థి సంక్షేమం, పోషకాహారం, పాఠశాలల్లో నిలుపుదల వంటి అంశాలను బలోపేతం చేసింది. కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్ తదితర రాష్ట్రాలు కూడా డిజిటల్ లెర్నింగ్, నైపుణ్యాభివృద్ధి, అభ్యసన ప్రమాణాల మెరుగుదలపై వివిధ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి. అయితే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకావకాశం ఉంది. ఇతర రాష్ట్రాల విజయవంతమైన అనుభవాలను కాపీ చేయడం కాదు.. మూలాలనుంచి రూపొందించిన అభ్యసనా ఫలితాలు.. సాంకేతికత.. విలువల విద్య.. ఉపాధ్యాయ స్వేచ్ఛ.. నిరంతర మూల్యాంకనం అనే ఐదు అంశాలను సమన్వయం చేసి సొంత విద్యా నమూనాను నిర్మించింది. ఇక్కడే లోకేష్ ఆలోచనలకు ప్రత్యేక ప్రాధాన్యత చేకూరింది. సంస్కరణలు తీసుకురావడం ఒక విషయం. వాటి ఫలితాలను క్రమం తప్పకుండా కొలవడం మరో విషయం. ఉపాధ్యాయులతో నేరుగా మాట్లాడటం, క్షేత్రస్థాయి సమస్యలను తెలుసుకోవడం, లీప్‌వంటి వ్యవస్థల ద్వారా లోపాలను గుర్తించి సరిదిద్దుకోవడం వంటి విధానాలు నిరంతర అభివృద్ధికి దోహదపడతాయి.

### నూరుశాతం ఫలితాలు అంటే
### కేవలం మార్కులు కాదు..

'నూరు శాతం ఫలితాలు' అనే లక్ష్యాన్ని కేవలం పరీక్షల్లో ఉత్తీర్ణతగా పరిమితం చేయకూడదు. ప్రతి విద్యార్థి తన వయసుకు తగిన చదవడం, రాయడం, గణిత అవగాహన, శాస్త్రీయ ఆలోచన, సమస్య పరిష్కారంవంటి ప్రాథమిక అభ్యసనా సామర్థ్యాలను సాధించడమే అసలైన అర్థం కావాలి. ఒక ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లవాడికి కూడా అత్యుత్తమ విద్య లభిస్తేనే విద్యలో సమానత్వం సాధ్యమవుతుంది. గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థి, పట్టణంలోని విద్యార్థితో సమానమైన అవకాశాలను పొందగలిగితేనే ప్రభుత్వం చెప్పే 'నంబర్ వన్' లక్ష్యానికి అర్థం ఉంటుంది. విద్యా సంస్కరణలన్నింటికీ కేంద్రబిందువు ఉపాధ్యాయుడే. మంచి పాఠ్యాంశమున్నా, మంచి సాంకేతికత ఉన్నా, మంచి భవనమున్నా.. తరగతి గదిలో పిల్లలతో అనుసంధానం కల్పించగల ఉపాధ్యాయుడు లేకపోతే ఫలితాలు ఆశించలేం. అందుకే ఉపాధ్యాయుల సమస్యలను వినడం, వారి బోధనేతర భారాన్ని తగ్గించడం, నిరంతర శిక్షణ ఇవ్వడం, ఉత్తమ పద్ధతులను పరస్పరం పంచుకునే వేదికలు కల్పించడం కీలకం. నెలకోసారి క్లస్టర్ సమావేశాల్లో పాల్గొని క్షేత్రస్థాయి సమస్యలను తెలుసుకుంటానన్న లోకేష్ హామీ ఈ దిశలో అనూహ్యమైన అడుగు. అయితే దీనికి మరో అంశం కూడా జత కావాలి. ఉపాధ్యాయుడికి బాధ్యతతో పాటు నిర్ణయ స్వేచ్ఛనివ్వాలి. ప్రతి తరగతి, ప్రతి ప్రాంతం, ప్రతి పిల్లవాడి అవసరం ఒకేలా ఉండదు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా బోధనా పద్ధతుల్లో ప్రయోగాలు చేసే స్వేచ్ఛ ఉంటేనే 'ఇన్నొవేషన్' నిజమైన ఫలితాలను ఇస్తుంది.

కాస్త లోతుగా ఆలోచిస్తే.. మంత్రి లోకేష్ ఆలోచనల్లో విద్యా లక్ష్యాలే కాదు, రాష్ట్ర భవిష్యత్తు కోసం పెట్టుబడి కనిపిస్తుంది. సంస్కరణల దశ పూర్తయిందని, ఇక ఫలితాలపై దృష్టి పెట్టాలని ఆయన చెప్పడం ఒక ముఖ్యమైన సందేశమే. అదే సమయంలో 'పిల్లలను అర్థం చేసుకోవాలి' అని చెప్పడం ఆ ఫలితాల అసలు అర్థాన్ని విస్తరించడంగా చూడాలి. పరీక్షల్లో నూరు మార్కులు సాధించే విద్యార్థితో పాటు.. జీవితంలో సరైన నిర్ణయం తీసుకునే విద్యార్థి కావాలి. ఉద్యోగం పొందే యువతతో పాటు.. సమాజానికి ఉపయోగపడే యువత కావాలి. సాంకేతిక పరిజ్ఞానమున్న తరంతో పాటు.. మానవత్వమున్న తరాన్నీ తయారు చేసుకోవాలి. అదే ఆంధ్రప్రదేశ్ విద్యా ప్రయాణానికి అసలైన గమ్యం. నంబర్ వన్ విద్యావ్యవస్థ అంటే కేవలం దేశంలో అత్యధిక మార్కులు సాధించే రాష్ట్రం కాదు. దేశం మొత్తం ఆదర్శంగా తీసుకునేలా – జ్ఞానం, నైపుణ్యం, సృజనాత్మకత, విలువలు, మానవత్వం కలిగిన తరాన్ని తయారు చేసే విధానం. ఆ లక్ష్యాన్ని సాధించాలన్న ఆలోచన, తపనతో లోకేష్ చేస్తున్న ప్రయత్నాలకు ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు సమష్టిగా బలం చేకూర్చగలిగితే.. వచ్చే ఐదేళ్లలో –దేశం ఆంధ్రప్రదేశ్‌వైపు చూడక తప్పదు. ఈ ఆకాంక్ష రాజకీయ నినాదంగా కాకుండా విద్యారంగంలో ఆచరణాత్మక విజయగాథగానూ మారక తప్పదు.

- మహాదేవ



పిల్లల ఆలోచనలే వేగంగా మారుతున్నప్పుడు.. విద్యా విధానంలో మరింత వేగంగా మార్పులు రావాలన్న తపన ఏపీ విద్యా మంత్రి నారా లోకేష్‌లో ప్రస్ఫుటమైంది. పాఠశాల విద్య మార్కుల దగ్గరే ఆగిపోకూడదని..మానవత్వం వరకూ పిల్లల జ్ఞానం విస్తరించాలన్న లోకేష్ విద్యా దార్శనికతను అభినందించక తప్పదు. విద్యలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామి కావాలంటే.. ముందు పిల్లలను ప్రేమించి వాళ్లను అర్థం చేసుకోవడంపై ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలన్న ఆచరణాత్మక సూచన ప్రశంసించదగ్గది, ఫలితాలివ్వదగ్గది! తరగతి గది మారడంతోనే తరం మారుతోందని, మారుతున్న తరానికి అవసరమైన జ్ఞానం..నైపుణ్యం..విలువల విద్యను అందించాల్సిన బాధ్యత మనపైనే ఉందంటూ విద్యా శాఖామంత్రిగా టీచర్లకు లోకేష్ చేసిన సూచనను – ప్రాధాన్యతాంశంగా.. ప్రామాణికత కలిగిన పాఠ్యాంశంగా తీసుకోక తప్పదు!

చైతన్యరథం

# కరవు ప్రాంతానికి జీవనాడి!



## కరవు నేలకు కృష్ణమ్మ పరుగులు

- మూడు దశాబ్దాల నిరీక్షణకు తెర
- వెలిగొండ జలకళకు శ్రీకారం
- సాగు, తాగునీటికి శాశ్వత భరోసా
- ఆగస్టు 31న వెలిగొండ తొలిదశ ప్రారంభం
- 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు
- 15.25 లక్షలమందికి తాగునీరు

కౌంట్ డౌన్ 8

నేటినుంచి ఆంధ్రప్రదేశ్ జలచరిత్రలో చిరస్మరణీయ ఘట్టానికి కౌంట్‌డౌన్ మొదలైంది. వెలిగొండ ప్రాజెక్టు ఫస్ట్ ఫేజ్ ప్రారంభోత్సవం.. ప్రాజెక్టులోని ప్రతి కీలక పరిణామం, ప్రాజెక్టు వెనుక దాగిన చరిత్ర, ఇంజినీరింగ్ అద్భుతాలు, నిర్వాసితుల త్యాగాలు, భవిష్యత్ ప్రయోజనాల వరుస కథనాలే -ఈ కౌంట్‌డౌన్! ఇందులో భాగంగా తొలి కథనంలో.. వెలిగొండ ఎందుకింత ప్రాధాన్యత సంతరించుకుంది? అసలు ఈ కల ఎలా మొదలైందో క్లుప్తంగా చూద్దాం.

వెలిగొండ కేవలం సాగునీటి ప్రాజెక్టు కాదు. దశాబ్దాలుగా కరవుతో అల్లాడుతున్న ప్రాంతాలకు జీవనాడి. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా, వ్యవసాయానికి కొత్త ఊపిరిగా భావిస్తున్న బృహత్తర నిర్మాణ పథకం. అందుకే దీని నిర్మాణ ప్రయాణం ఎంత సుదీర్ఘమో.. ప్రజల నిరీక్షణా అంతే సుదీర్ఘం. ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని ఎగువ ప్రాంతాలు తక్కువ వర్షపాతం, అనిశ్చిత వర్షాలతో తీవ్ర కరవు ఎదుర్కొంటున్నాయి. గత ఐదు దశాబ్దాలుగా ఈ ప్రాంతాల్లో కరవు తరచూ పునరావృతమవుతున్నట్టు కాగ్ నివేదిక సైతం స్పష్టం చేసింది, చేస్తూనే ఉంది. ఈ పరిస్థితికి శాశ్వత పరిష్కారంగా సాగునీరు, తాగునీరు అందించాలనే ఉద్దేశంతోనే వెలిగొండ ప్రాజెక్టు ఆలోచన రూపుదిద్దుకుంది.

> **మూడు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఒక కల. ఇక కొద్ది రోజుల్లో సాకారం కానుంది. ప్రకాశం పశ్చిమ ప్రాంతంతో పాటు మార్కాపురం, నెల్లూరు, వైఎస్సార్ కడప జిల్లాల్లోని కరవు, ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలకు కృష్ణా జలాలను అందించాలన్న మహత్తర లక్ష్యంతో చేపట్టిన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు తొలిదశను ఆగస్టు 31న ప్రారంభించి నీటిని విడుదల చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడం చారిత్రక ఘట్టం. ఆగస్టు 22న వెలిగొండ నిర్వాసితులకు మూడో విడతగా రూ.250 కోట్ల పరిహారాన్ని అందిస్తూ.. మీ త్యాగాల కల సాకారమయ్యే తరుణం ఆసన్నమైందని కీలక ప్రకటన చేశారు.**

### కల మొదలైన వేళ

1991లోనే ప్రాజెక్టు సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేపట్టాలని నాటి ప్రభుత్వం నిర్ణయించింది. ఆ తర్వాత 1994లో తొలి సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధమైంది. అయితే ఆలోచన నుంచి కార్యరూపానికి రావడానికి మరికొన్ని సంవత్సరాలు పట్టింది. 1996 మార్చి 5న అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు వెలిగొండ ప్రాజెక్టుకు స్వయంగా శంకుస్థాపన చేశారు. శ్రీశైలం జలాశయం ఫోర్‌షోర్ ప్రాంతం నుంచి కృష్ణా వరద జలాలను మళ్లించి, కరవు ప్రాంతాలకు తరలించాలన్న లక్ష్యంతో ఈ మహత్తర ప్రాజెక్టుకు తొలి అడుగు పడింది. నాటి రోజుల్లో ఇది కేవలం ఒక ప్రతిపాదనగానే మిగిలిపోయినా, భవిష్యత్తులో ఈ ప్రాంత ప్రజల జీవితాలను మార్చే మహా నిర్మాణంగా మారుతుందని అప్పటికే స్పష్టమైంది. అయితే శంకుస్థాపన జరిగిన వెంటనే పనులు వేగం అందుకోలేదు. కేంద్ర అనుమతులు, అటవీ ప్రాంతంలో నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక, పర్యావరణ అంశాలు ప్రాజెక్టు ముందడుగుకు అడ్డంకిగా నిలిచాయి. ప్రాజెక్టు ప్రస్తుత రూపంలో 2005లో అధికారికంగా చేపట్టబడింది. ఈ ఆలస్యాలు, జాప్యాలకు గల కారణాలను, వివిధ ప్రభుత్వాల పాత్రను వరుస కథనాల్లో సవివరంగా చూద్దాం॰

### నల్లమల కొండల మధ్య సవాలు

వెలిగొండ నిర్మాణంలో అసలు సవాలు నల్లమల కొండల మధ్య సొరంగాల తవ్వకం. శ్రీశైలం జలాశయం నుంచి వచ్చే కృష్ణా జలాలను సొరంగాల ద్వారా నల్లమలసాగర్‌కు తరలించాల్సి ఉంది. రెండు సొరంగాలు సుమారు 18.8 కిలోమీటర్ల పొడవుతో నిర్మించాల్సి రావడం, ఈ ప్రాజెక్టును దేశంలోని అత్యంత క్లిష్టమైన నీటిపారుదల పనుల్లో ఒకటిగా నిలిపింది. నాగార్జునసాగర్- శ్రీశైలం టైగర్ రిజర్వు ప్రాంతంలో వన్యప్రాణుల జీవనానికి ఎలాంటి అంతరాయం కలగకుండా ఈ సొరంగాల నిర్మాణం సాగడం విశేషం. ఈ ఇంజినీరింగ్ అద్భుతం గురించి, అమెరికా-జర్మనీ నుంచి తెప్పించిన అత్యాధునిక సొరంగం తవ్వే యంత్రాల (టీబీఎం) గురించి తదుపరి కథనాలలో సవివరంగా చూద్దాం.

### తొలి దశతో నాలుగు లక్షలమందికి తాగునీరు

వెలిగొండ ప్రాజెక్టును రెండు దశల్లో అమలు చేస్తున్నారు. మొదటి దశలో ప్రధానంగా మార్కాపురం ప్రాంతానికి సాగునీరు, తాగునీరు అందించడమే లక్ష్యం. తొలి దశ పూర్తయితే సుమారు 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, దాదాపు 4 లక్షలమందికి తాగునీరు అందనుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తే సుమారు 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు, 15.25 లక్షల మందికి తాగునీరు అందించాలన్నది ప్రధాన లక్ష్యం. దాదాపు 30 మండలాల్లోని కరవు, ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలకు ఇది ప్రయోజనం చేకూర్చనుంది. రెండో దశలో సుమారు 3.28 లక్షల ఎకరాలకు సాగునీరు, 11.25 లక్షల మందికి తాగునీరు అందేలా ప్రణాళిక ఉంది.

### శంకుస్థాపన చేసిన చేతులతోనే ప్రారంభం

1996లో శంకుస్థాపన చేసిన చంద్రబాబు నాయుడు, ఇప్పుడు మూడు దశాబ్దాల తరువాత తొలి దశను స్వయంగా ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నానని భావోద్వేగ స్వరంతో ఆయన చేసిన ప్రకటన -చరిత్రలో ఆయన ఖ్యాతిని శాశ్వతంగా నిలిపేదే. అయితే వెలిగొండ ప్రయాణం ఒక్క ప్రభుత్వానికి లేదా ఒక్క నాయకుడికి మాత్రమే పరిమితం కాదు. మూడు దశాబ్దాలుగా అనేక ప్రభుత్వాలు, ఇంజినీర్లు, కార్మికులు, ప్రజాప్రతినిధులు ఈ ప్రాజెక్టు నిర్మాణంలో భాగమయ్యారు. మధ్యలో వచ్చిన ఆటంకాలు, ఆలస్యాలు, రాజకీయ మార్పులు, సాంకేతిక సవాళ్లు అన్నింటినీ దాటి ప్రాజెక్టు ఈ దశకు చేరుకుంది.

అందుకే ఆగస్టు 31 కేవలం ఒక ప్రాజెక్టు ప్రారంభోత్సవ తేదీ కాదు. కరవు ప్రాంతాల ప్రజల దీర్ఘకాల నిరీక్షణకు ముగింపు పలికే రోజు. నల్లమల కొండలను దాటి కృష్ణమ్మ తొలిసారి ఈ కరవు నేలలను పలకరించే సందర్భం. మూడు దశాబ్దాల క్రితం పడిన విత్తనం.. నేడు జలధారగా మారబోతోంది.

**(రేపటి కథనంలో: వెలిగొండ ఎందుకింత ఆలస్యమైంది? మూడు దశాబ్దాల జాప్యాల వెనుక కథ ఏమిటి? వివిధ ప్రభుత్వాల నిధుల కేటాయింపు,నిర్మాణ పురోగతిపై సమగ్ర విశ్లేషణ.)**



చైతన్యరథం

# మూలపేట నుంచి భోగాపురం వరకు అభివృద్ధి పరుగులు

- నాలుగు వరుసల రహదారితో వాణిజ్య, పారిశ్రామిక కార్యకలాపాలకు ఊపు
- రూ.2,200 కోట్ల కోరమండల్ పరిశ్రమతో స్థానిక యువతకు ఉపాధి
- రూ.650 కోట్లతో మంచినీటి ప్రాజెక్టు
- మత్స్యకారుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత
- రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



సంతబొమ్మాళి (చైతన్యరథం): అన్ని ప్రాంతాల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం మరువాడ పంచాయతీ సూరాడవాని పేటలో ఆదివారం మంత్రి పర్యటించారు. తొలుత దివంగత నేత మాజీ వైస్ ఎంపీపీ సూరాడ భీమారావు తొలి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మూడు దశాబ్దాల క్రితం సరైనరహదారులు,రవాణాసౌకర్యాలు లేక ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తుచేసుకుంటే.. నేడు సాధించిన ప్రగతి ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుందన్నారు. 1982 నుంచి దివంగత నేత కింజరాపు ఎర్రన్నాయుడు నాయకత్వంలో, ప్రజల నిరంతర ఆదరణతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి బాటలో నడిపించగలిగామని పేర్కొన్నారు. నేటి యువత నాటి పరిస్థితులను, నేటి ప్రగతిని గుర్తించి అభివృద్ధి ప్రయాణానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

టెక్కలి నియోజకవర్గంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా రూ.650 కోట్లతో మంచినీటి ప్రాజెక్టును ప్రారంభిస్తున్నామని తెలిపారు. వంశధార జలాలను ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా అందించే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపడుతోంద న్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త పింఛన్లు మంజూరు చేయడంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో సిమెంట్ రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. మూలపేట పోర్టు, దాని పరిసరాల్లో ఏర్పాటవుతున్న పరిశ్రమలతో స్థానికంగా పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు అందు బాటులోకి వస్తాయని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

కోరమండల్ పరిశ్రమ ఏర్పాటు కానుందని పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లా పారిశ్రామిక ప్రగతికి ఒక చారిత్రాత్మక ముందడుగు అన్నారు. రూ.2,250 కోట్ల పెట్టుబడులతో వచ్చే ఈ ప్రాజెక్టు ద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. స్థానిక యువతకు ముందుగానే ఉచిత శిక్షణ అందించి.. ఉద్యోగాల్లో వారికి తొలి ప్రాధాన్యం కల్పించేలా చర్యలు చేపడతామని వెల్లడించారు.

### మూలపేట-భోగాపురం నాలుగు వరుసల రహదారి

మూలపేట పోర్టు నుంచి భోగాపురం విమానాశ్రయం వరకు సముద్ర తీరాన్ని ఆనుకుని నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఈ రహదారి పూర్తయితే ప్రాంతంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతోపాటు వాణిజ్య, పారిశ్రామిక కార్యకలాపాలు మరింత ఊపందుకుంటాయన్నారు.

### మత్స్యకారులకు మరింత భరోసా

మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు. వేట నిషేధ కాలంలో భృతి కింద వైసీపీ ప్రభుత్వం రూ.10 వేల ఇచ్చిందని, కూటమి ప్రభుత్వం దానిని రూ.20 వేలకు పెంచి లక్షలాది మత్స్యకార కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించామని తెలిపారు. సామాజిక భద్రత పింఛన్‌ను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచామని పేర్కొన్నారు. డీజిల్ సబ్సిడీ, పింఛన్ పెంపుతో మత్స్యకారుల ఆర్థిక భద్రతను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో మత్స్యకారులకు అవసరమైన వలలు, బోట్లు వంటి సదుపాయాల పంపిణీ జరగలేదని విమర్శించారు. మత్స్యకారుల జీవనోపాధిని బలోపేతం చేయడం తమ ప్రభుత్వ బాధ్యతగా భావిస్తోందన్నారు.

### మేఘవరంలో విద్యుత్ సబ్‌స్టేషన్

మత్స్యకార గ్రామాల్లో విద్యుత్ సరఫరా సమస్యలు, లో-వోల్టేజీ ఇబ్బందులకు పరిష్కారం చూపేందుకు మేఘవరంలో కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. ప్రతి గ్రామంలో రహదారులు, తాగునీరు, విద్యుత్, ఇతర మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు.ప్రజా సంక్షేమం, ప్రాంతీయ అభివృద్ధి లక్ష్యంగా ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటామని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# గ్రామీణ ప్రాంతాల్లోనూ మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత

- రాష్ట్రంలో రూ.10 వేల కోట్లతో తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, చెరువులు, పార్కులు అభివృద్ధి
- రూ.2,123 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా 1,392 రహదారులు నిర్మాణం
- వినుకొండకు రూ.240 కోట్లతో సమగ్ర మంచినీటి పథకం
- ప్రజలకు మంచి చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయం
- వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల నిర్లక్ష్యం, అభివృద్ధి పనులపై 25 శాతం అదనపు భారం
- పల్నాడు జిల్లా ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్



వినుకొండ (చైతన్యరథం) : ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని ఇంధన శాఖ మంత్రి, పల్నాడు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పల్నాడు జిల్లాలో ఆదివారం పర్యటించిన ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. నియోజకర్గ కేంద్రం వినుకొండ పట్టణంలో సుమారు రూ.240 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సమగ్ర మంచినీటి సరఫరా అభివృద్ధి పథకానికి శంకుస్థాపన చేశారు. ఈ పథకం పూర్తయితే వినుకొండ పట్టణ పరిధిలో ఉన్న 50 వేలకు పైగా ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత రిష్కారం లభిస్తుందని మంత్రి పేర్కొన్నారు. మంచినీటి పథకాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, రెండేళ్లలోగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గుత్తేదారులకు మంత్రి సూచించారు. పనుల్లో ఎక్కడా నాణ్యత విషయంలో రాజీపడొద్దని, ప్రజలకు ఉపయోగపడేలా శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

### గ్రామాలకూ సమ ప్రాధాన్యత....

ప్రభుత్వ పథకాలు పట్టణాలకే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాల్లోనూ మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా రూ.2,123 కోట్లతో దాదాపు 1,392 రహదారుల నిర్మాణ, అభివృద్ధి పనులు చేపట్టామని ఆయన చెప్పారు. పల్నాడు జిల్లాలోనే రూ.71 కోట్లతో 35 రహదారుల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు. వినుకొండ నియోజకవర్గంలోని విఠంరాజుపల్లె నుంచి చినకంచెర్ల వరకు రూ.3.40 కోట్లతో నిర్మించనున్న తారు రోడ్డుకు మంత్రి భూమిపూజ చేశారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా, గ్రామాలను ప్రధాన రహదారులతో అనుసంధానం చేసేలా రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలో రహదారుల నిర్మాణం, అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేక దృష్టి సారించారని పేర్కొన్నారు.

### ప్రజల ప్రాథమిక అవసరాలు తీర్చడమే ప్రధాన లక్ష్యం...

రాష్ట్రవ్యాప్తంగా పట్టణాలతో పాటు గ్రామాల్లో మంచినీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, చెరువులు, పార్కుల అభివృద్ధి కోసం రూ.10 వేల కోట్లతో పనులు చేపట్టనున్నట్లు మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. ప్రజల ప్రాథమిక అవసరాలను తీర్చడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పనులు ఐదేళ్లపాటు నిలిచిపోవడంతో వాటి వ్యయం గణనీయంగా పెరిగిందని మంత్రి విమర్శించారు. పనులు సకాలంలో పూర్తికాకపోవడంతో 25 శాతానికిపైగా అదనపు భారం పడిందన్నారు. రహదారుల నిర్వహణను గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో గత వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. పర్యటన సందర్భంగా పలువురు ప్రజలు పెన్షన్ల విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకురాగా, ఆ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. దీనిపై సీఎం సానుకూలంగా స్పందించారని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, వెసులుబాటును పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో నిలిచిపోయిన టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి త్వరలోనే అర్హులైన లబ్ధిదారులకు అందజేస్తామని మంత్రి తెలిపారు. వైసీపీ నేతల రాజకీయాలతో రాష్ట్ర ప్రజలు ఐదేళ్లపాటు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, ఇకపై అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన అజెండాగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, పలువురు అధికారులు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వైసీపీది విధ్వంసక రాజకీయం...

# ప్రభుత్వానిది అభివృద్ధి, సంక్షేమ మంత్రం

- మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టీకరణ
- తిల్లపూడిలో శ్మశాన వాటిక అభివృద్ధి పనులకు శ్రీకారం
- గ్రామస్థులతో కలిసి శ్రమదానం చేసిన మంత్రి



పాలకొల్లు (చైతన్యరథం): రాష్ట్రంలో రాజకీయ ప్రత్యర్థులు విధ్వంసకర రాజకీయాల గురించి మాట్లాడుతుంటే, కూటమి ప్రభుత్వం మాత్రం అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజల కోసం పని చేస్తోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ పాలకొల్లు నియోజక వర్గంలో అభివృద్ధి పనులను మాత్రం ఎలాంటి లోటుపాట్లు లేకుండా కొనసాగిస్తున్నామన్నారు. వివిధ ఏజెన్సీలు, సంస్థల సహకారంతో సీఎస్ఆర్ నిధులను సమీకరించి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఇందులో భాగంగా విద్యార్థులకు ఉచిత సైకిళ్లు, శ్మశాన వాటికల అభివృద్ధి, సామాజిక భవనాల నిర్మాణం వంటి కార్యక్రమాలను చేపడుతున్నట్లు చెప్పారు.

పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు మండలం తిల్లపూడి గ్రామంలో శ్మశాన వాటిక అభివృద్ధి పనులకు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదివారం శ్రీకారం చుట్టారు. మెగా సీఎస్ఆర్ నిధులు రూ.50 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను గ్రామస్థులతో కలిసి శ్రమదానం చేస్తూ ప్రారంభించారు. అందరితో కలిసి మంత్రి నిమ్మల పలుగు, పార పట్టుకొని శ్మశాన వాటికలోని చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు, చెట్లను తొలగించారు. రంపంతో చెట్లను తొలగించడంతో పాటు చెత్తను తరలించే ట్రాక్టర్‌ను స్వయంగా నడిపారు. మంత్రి పిలుపుతో పెద్ద సంఖ్యలో మహిళలు సైతం శ్రమదానంలో పాల్గొన్నారు.

### శ్మశాన వాటికలను పార్కులుగా తీర్చిదిద్దుతాం

ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ, పాలకొల్లు నియోజకవర్గంలోని అన్ని శ్మశాన వాటికలను సుందరవనాలుగా, ఆహ్లాదకరమైన పార్కులుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని తెలిపారు. ప్రతి మనిషి జీవితంలో చివరి మజిలీ ముగిసే శ్మశాన వాటికలను పవిత్రమైన ప్రదేశాలుగా భావించి, వాటిని పరిశుభ్రంగా, పచ్చదనంతో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

### రూ.55 లక్షలతో సురక్షిత తాగునీటి పథకం

తిల్లపూడి గ్రామంలో రూ.55 లక్షలతో చేపట్టిన సురక్షిత తాగునీటి పథకం పనులను కూడా మంత్రి నిమ్మల ప్రారంభించారు. మైక్రో ఫిల్టర్ బెడ్, మెయిన్ పంపింగ్ లైన్ పనులకు శ్రీకారం చుట్టారు. పెద్ద సంఖ్యలో బిందెలతో వచ్చిన మహిళలు కుళాయి నీటిని పట్టుకొని మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజలకు శుద్ధమైన, సురక్షితమైన తాగునీటిని అందించి ప్రతి కుటుంబం ఆరోగ్యంగా, సంతోషంగా ఉండేలా చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.

### మంత్రికి ఘన స్వాగతం

తమ గ్రామానికి ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సీసీ రహదారి కలను మంత్రి నిమ్మల రామానాయుడు సాకారం చేశారని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. రాజకీయాలకు అతీతంగా పెద్ద సంఖ్యలో మహిళలు, విద్యార్థులు ప్లకార్డులు పట్టుకొని మంత్రికి ఘన స్వాగతం పలికారు. పూల వర్షం కురిపించి తమ కృతజ్ఞతలు తెలిపారు. శివదేవుని చిక్కాల గ్రామం నుంచి తిల్లపూడి వరకు సుమారు 6 కిలోమీటర్ల మేర రూ.6 కోట్లతో నిర్మించిన సిమెంట్ రహదారి తమ గ్రామానికి ఎంతో ప్రయోజనం చేకూర్చిందని గ్రామస్థులు తెలిపారు. ఒక చిన్నారి తనకు ఉచిత సైకిల్ అందించినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపింది.

### వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు

పాలకొల్లు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, మంత్రి నిమ్మల రామానాయుడు పనితీరుకు ఆకర్షితులై తిల్లపూడి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు నడపన సుబ్బారావు, కూనపరెడ్డి నాగేశ్వరరావు, తదితరులు టీడీపీలో చేరారు. వారికి మంత్రి నిమ్మల రామానాయుడు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, గ్రామ నాయకులు కామిశెట్టి రంగారావు, కామిశెట్టి అయ్యప్ప నాయుడు, ఇంటి శ్రీరాములు, నడపన జగపతిరావు, ఇవన సతీష్, నీలం తాతాజీ, బోడపాటి కాశి, ఎంపీటీసీ నడపన నరసింహస్వామి, బల్ల వాసు, గురుజు రాజబాబు, నడపన బాబ్జి, ఇంటి వెంగళరావు, టీడీపీ పాలకొల్లు మండల అధ్యక్షులు పాముల రజిని, కార్యదర్శి తల్లిదండ్రి రామచంద్రరాజు, పాలకొల్లు తహసీల్దార్ యడ్ల దుర్గా కిషోర్, ఎంపీడీవో మహేశ్వరరావు, గ్రామ ప్రత్యేక అధికారి గుమ్మళ్ళ వీరాస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మహోన్నత వేడుకలా మహాగణపతి మట్టి సేకరణ



- మచిలీపట్నంలో మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో ఊరేగింపు
- దేశంలోని అన్ని పుణ్యక్షేత్రాలు, ప్రఖ్యాత స్థలాల నుండి మట్టి సేకరించిన కమిటీ
- మట్టి వినాయకుని పూజించడమంటేనే ప్రకృతిని ప్రేమించడమన్న మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం (చైతన్యరథం): మంగినపూడి సముద్రతీరంలో ఏర్పాటు చేస్తున్న సాగరతీర మహాగణపతి విగ్రహ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములవ్వడం ఆనందంగా ఉందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నంలోని ఇళ్ల నుండి, వ్యవసాయ క్షేత్రాల నుండి సేకరించిన మట్టిని భారీ ఊరేగింపుగా ఆదివారం మంగినపూడి బీచ్ వద్దకు తరలించారు. మూడు స్తంబాల సెంటర్లోని విజయగణపతి ఆలయం వద్ద, జెడ్పీ సెంటర్లోని గణపతి ఆలయం వద్ద సహా.. దారి పొడవునా ప్రజల నుండి మట్టి సేకరించారు.

మన సంప్రదాయానికి, మన సంస్కృతికి, మరీ ముఖ్యంగా మన ప్రకృతికి దగ్గరగా ఉండే లక్ష్యంతో మట్టి సేకరణ ప్రారంభించామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. 63 అడుగుల భారీ గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుని.. అత్యంత శోభాయమానంగా నవరాత్రులు నిర్వహించాలని నిర్ణయించాం. ఈ మహత్కార్యంలో ప్రతి ఒక్కరినీ భాగస్వామిని చేయడం లక్ష్యంగా.. ప్రతి ఇంటి నుండి, ప్రతి వ్యవసాయ క్షేత్రం నుండి మట్టిని సేకరించాలని పిలుపునిచ్చాం. ఇప్పటికే దేశంలోని అనేక ప్రాంతాల నుండి మట్టి పంపించారు.

మనం ఇచ్చిన పిలుపునకు స్పందించి మంత్రి నారా లోకేశ్ కూడా వారి ఇంటి ఆవరణలోని మట్టిని పంపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్ కల్యాణ్ కూడా త్వరలోనే అందించనున్నారు. 11 రోజుల పాటు నిర్వహించే వినాయక చవితి వేడుకల్లో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. ఇక్కడకు విచ్చేసే భక్తులకు మరపు రాని అనుభూతిని అందించే లక్ష్యంతో తిరుమల, సింహాచలం, కనకదుర్గమ్మ, అయోధ్య రామాలయం నమూనాలను కూడా ఏర్పాటుచేస్తున్నాం.

గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని.. ట్రాఫిక్ నియంత్రణను అత్యంత పకడ్బందీగా అమలు చేస్తున్నాం. ఎక్కడికక్కడ బారికేడ్లు ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటాం. వినాయక చవితి అంటేనే ప్రకృతిని ఆరాధించడం. ఈ విషయంలో అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ఈ కార్యక్రమంతో ఈ ప్రాంతంతో పాటుగా.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా అద్భుతమైన అభివృద్ధి సాధిస్తుందని నమ్ముతున్నాం. ఆ విఘ్నాధిపతి కృపతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# ఆధ్యాత్మిక ప్రగతి దారులు

- 100కు పైగా ప్రధాన దేవాలయాలకు గ్రామీణ రోడ్ల అనుసంధానం
- రూ.120 కోట్లతో 205 కిలోమీటర్ల మేర రహదారులు
- నిర్మాణం పూర్తి చేసుకున్న 40 శాతం రోడ్లు
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంకల్పంతో భక్తులకు సౌకర్యం



అమరావతి (చైతన్యరథం)ం రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లోని పలు దేవాలయాలకు సరైన రహదారి సౌకర్యం కల్పించే సంకల్పంతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారు. పలు దేవాలయాలకు సరైన రహదారి సౌకర్యం లేని పరిస్థితులు ఉన్నాయి. వాడపల్లి లాంటి పుణ్యక్షేత్రాలకు రోజు రోజుకీ భక్తుల సంఖ్య అయితే పెరుగుతుంది గానీ, వారికి సరిపడ రోడ్డు సౌకర్యం మెరుగుపడడం లేదన్న అంశం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి వచ్చింది. క్షేత్ర స్థాయి పర్యటనల్లో అలాంటి ఎన్నో ఆలయాలు ఆయన కంట పడ్డాయి. కొన్ని ఆలయాల దుస్థితిని ప్రజలు వినతపత్రాల రూపంలో పవన్ కళ్యాణ్‌కి అందజేశారు. దేవుని దర్శనానికి వెళ్లే దారి లేక భక్తులు పడుతున్న ఇబ్బందులను పంచాయతీరాజ్ శాఖ పరిధిలో తొలగించాలని పవన్ కళ్యాణ్ సంకల్పించారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా దాదాపు 100కు పైగా ప్రధాన క్షేత్రాలను 205 కిలోమీటర్ల పొడుగున రోడ్లతో అనుసంధానించే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, వీబీ జీ రాం జీ, సాస్కీ, తదితర నిధులతో బడి, గుడి, ఆసుపత్రి, పంట పొలాలకు వెళ్లే మార్గాల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తూ ముందుకు తీసుకువెళ్తున్నారు. శ్రీ సత్యసాయి బాబాశత జయంతి ఉత్సవాల సందర్భంగా ఆ జిల్లాలో పుట్టపర్తి అనుసంధాన రోడ్ల నిర్మాణానికి రూ. 30 కోట్లు కేటాయించారు. ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో చేపట్టిన గుడి బాట పనులు అత్యంత వేగంగా పూర్తి చేసే విధంగా పవన్ కళ్యాణ్ ఎప్పటికప్పుడు సూచనలు చేస్తున్నారు.

ఇప్పటి వరకు రూ.120 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఈ రహదారుల్లో 26 నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. మరో 40 శాతం రహదారులకి సంబంధించిన పనులు 50 శాతం మేర పూర్తయ్యాయి. అందులో ప్రఖ్యాత అంతర్వేది శ్రీలక్ష్మి నరసింహ క్షేత్రం, అహోబిలం, మదనపల్లి నియోజకవర్గంలోని శ్రీ గట్టు వెంకటరమణ స్వామి ఆలయం, మారుమూలన ఉన్న ఆలయాలు దేవరాయ నల్లగంగమ్మ ఆలయం, మత్రిపూడి వద్ద ఉన్న పుడియగిరి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి క్షేత్రం ఘాట్ రోడ్డు, సత్యవేడు నియోజకవర్గం పరిధిలోని సింగిరికోన, సోమేశ్వరం తలుపులమ్మలోవ మార్గం, ఐ.ఎస్ జగన్నాథపురం ఘాట్ రోడ్లు నిర్మాణం పూర్తయ్యాయి. పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ఈ రోడ్లను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సాస్కీ నిధులతో చేపట్టిన కోనసీమ తిరుమల వాడపల్లి కర కట్ట మార్గం, రూ.3కోట్లతో అర్ధగిరి శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం రోడ్డు, తెనాలి, రాయచోటి తదితర నియోజకవర్గాల్లో చేపట్టిన రోడ్లు, నిడదవోలులో ఆంజనేయస్వామి రోడ్డు, పూతలపట్టు నియోజకవర్గం తోటవారిపల్లి మల్లేశ్వరస్వామి ఆలయం, తదితర రహదారుల పనులు వివిధ స్థాయిల్లో పురోగతిలో ఉన్నాయి. శ్రీ సత్యసాయి జిల్లాకు కేటాయించిన దాదాపు 72 కిలోమీటర్ల రోడ్లు సైతం వివిధ దశల్లో సనులు కొనసాగుతున్నాయి. పుణ్య క్షేత్రాలకు వెళ్ళే రోడ్ల నాణ్యతా ప్రమాణాల విషయంలో శ్రద్ధ వహించాలని అధికారులకు పవన్ కళ్యాణ్ నిర్దేశం చేశారు. పంచాయతీరాజ్ శాఖ నిర్మించే రోడ్లు భక్తులకు సుదీర్ఘ కాలం ఉపయోగపడాలని సూచనలు చేశారు. క్షేత్ర స్థాయి పర్యటనల్లో నిర్మాణం పూర్తి చేసుకున్న ఆలయాల రోడ్ల నాణ్యతను స్వయంగా పరిశీలించి, భక్తులకు అందుబాటులోకి తీసుకువస్తామని అధికారులకి తెలియజేశారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో మరిన్ని ఆలయాలకు రోడ్డు సౌకర్యం కల్పించేందుకు పవన్ కళ్యాణ్ నాయకత్వలో ప్రణాళికలు రూపొందిస్తున్నారు.





# మైనారిటీ ఉద్యోగార్థులకు తీపి కబురు

- పోటీ పరీక్షలకు హాజరయ్యే వారికి ఉచిత శిక్షణ
- సీఈడీఎం ఆధ్వర్యంలో ఆన్ లైన్, ఆఫ్ లైన్ విధానంలో శిక్షణ
- మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ వెల్లడి

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ -2026 ను కూటమి ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో మైనారిటీ మంత్రిత్వ శాఖ కూడా ఉద్యోగాలకు సిద్ధమయ్యే మైనారిటీ అభ్యర్థులకు మరో తీపి కబురు ప్రకటించింది. జాబ్ క్యాలెండర్‌లో భర్తీ చేయనున్న 10,060 పోస్టుల భర్తీకి నిర్వహించే పోటీ పరీక్షలకు హాజరయ్యే మైనారిటీ అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు నిర్ణయించినట్లు మైనారిటీ,న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రకటించారు. పోటీ పరీక్షలకు హాజరయ్యే వారికి సీఈడీఎం (సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ ఆఫ్ మైనారిటీస్) ఆధ్వర్యంలో ఆన్ లైన్, ఆఫ్ లైన్ విధానంలో ఉచిత శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆదివారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి ఫరూక్ వెల్లడించారు. నాలుగు విడతల్లో పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ల జారీ షెడ్యూల్‌ను కూటమి ప్రభుత్వం విడుదల చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు.

ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని తూచా తప్ప కుండా అమలు చేయడమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతున్నదన్నారు. గత ఏడాది ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా డీఎస్సీ నిర్వహించి 16 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిందన్నారు. అందులో 1650 మంది మైనారిటీ అభ్యర్థులు విజయ ఢంకా మోగించి ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందినట్లు మంత్రి తెలిపారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ఇచ్చిన హామీకి అనుగుణంగా జాబ్ క్యాలెండర్ -2026 ను



కూటమి ప్రభుత్వం ప్రకటించడం పట్ల నిరుద్యోగ యువతలో ప్రభుత్వ ఉద్యోగాలను సాధించాలన్న తపన, కసి పెరిగాయన్నారు. అభ్యర్థులందరూ పోటీ పరీక్షలను ప్రతిష్టాత్మకంగా భావించి పోటీ పడనున్న నేపథ్యంలో మైనారిటీ విద్యార్థులకు మేలు చేకూర్చేలా సీఈడీఎం ఆధ్వర్యంలో ఉచితంగా శిక్షణ ఇవ్వాలని మైనారిటీ మంత్రిత్వ శాఖ నిర్ణయించిందని పేర్కొన్నారు. మైనారిటీ అభ్యర్థుల్లో అత్యధిక శాతం పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారు ఉన్నారని, కొలువులు సాధించేందుకు మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ప్రయోజనకరంగా ఉంటుందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

గ్రూప్-1, గ్రూప్ -2, వివిధ శాఖల్లో ఇంజనీరింగ్ పోస్టులు, ఉపాధ్యాయ, పోలీసు, సంక్షేమ శాఖలోని ఖాళీలు, తదితర పోస్టుల భర్తీకి నిర్వహించే పరీక్షలకు మైనారిటీ అభ్యర్థులు సంసిద్ధం కావాలని మంత్రి సూచించారు. సీఈడీఎం ఆధ్వర్యంలో ఉద్యోగార్థులకు నిర్వహించబోయే ఉచిత శిక్షణకు సంబంధించిన కార్యాచరణ షెడ్యూల్‌ను నోటిఫికేషన్ల జారీ అనంతరం వెల్లడిస్తామని తెలిపారు. ఆన్ లైన్ విధానం తో పాటు ఆఫ్ లైన్ కూడా ఉచిత శిక్షణ ఇచ్చే ఏర్పాట్లను మైనారిటీ మంత్రిత్వ శాఖ పకడ్బందీగా నిర్వహిస్తుందని, మైనారిటీ ఉద్యోగార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మైనారిటీ ఫరూక్ పిలుపునిచ్చారు.

చైతన్యరథం

# ఆయుష్‌కు కేంద్రం భారీ ఊతం

- రూ.185.75 కోట్లతో వార్షిక ప్రణాళికకు కేంద్రం ఆమోదం
- ఏపీ ఆయుష్ చరిత్రలోనే తొలిసారి
- తాజా కేటాయింపుల్లో ఐటీడీఏ ప్రాంతాల్లో 19 మొబైల్ మెడికల్ యూనిట్లు
- డిస్పెన్సరీల ఆధునికీకరణ, ఆల్కహాల్ డీ-అడిక్షన్ కేంద్రాలు, యోగా వెల్నెస్ కేంద్రాలు, ఇతర వాటికి నిధుల ఆమోదం
- సీఎం చంద్రబాబు విజన్‌తో వైద్య రంగంలో అనూహ్య అభివృద్ధి
- కేంద్రానికి కూటమి ప్రభుత్వం తరపున మంత్రి సత్యకుమార్ కృతజ్ఞతలు



అమరావతి (చైతన్యరథం): కేంద్ర, రాష్ట్రాల్లోని కూటమి ప్రభుత్వాల మధ్య సమన్వయం రాష్ట్ర ప్రయోజనాలకు ఏ స్థాయిలో దోహదపడుతుందో మరోసారి స్పష్టమైంది. రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి, బీజేపీ జాతీయ నాయకుడు సత్యకుమార్ కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ ఆయుష్ రంగానికి నిధులు సాధించేందుకు చేసిన ప్రయత్నాలు ఒక్కొక్కటిగా ఫలిస్తున్నాయి. ఇటీవలే... గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలంలో రూ.100 కోట్ల తో సెంట్రల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఫర్ యోగ అండ్ నేచురోపతి 100 పడకల రీసెర్చ్ హాస్పిటల్ ఏర్పాటు చేస్తామని కేంద్రం ప్రకటించింది. ఈ క్రమంలోనే కూటమి ప్రభుత్వం సమర్పించిన 2026-27 రాష్ట్ర వార్షిక కార్యాచరణ ప్రణాళికకు కేంద్ర ఆయుష్ మిషన్ డైరెక్టరేట్ రూ.185.75 కోట్లకు ఆమోదం తెలిపింది. 2014లో జాతీయ ఆయుష్ మిషన్ ప్రారంభమైన తర్వాత రాష్ట్రానికి లభించిన అత్యధిక వార్షిక కేటాయింపులు ఇవే కావడం విశేషం. గిరిజన, మారుమూల ప్రాంతాల ప్రజలకు ఆయుష్ వైద్య సేవలను మరింత చేరువ చేసేందుకు 9 ఐటీడీఏల పరిధిలో 19 మొబైల్ మెడికల్ యూనిట్లను సేవల్లోకి తీసుకురావడం ఈ ప్రణాళికలో హైలెట్.

## గత వైకాపా పాలనలో మూడేళ్లు నిల్..

గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో 2021-22, 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరాల్లో వరుసగా మూడు సంవత్సరాలు జాతీయ ఆయుష్ మిషన్ కింద రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపులు, నిధుల విడుదల జరగలేదు. దీంతో ఆయుష్ రంగం అభివృద్ధికి ఆటంకం ఏర్పడింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి మారింది.

## 4 రెట్లకు పైగానే అధికం

నేషనల్ ఆయుష్ మిషన్ (ఎన్ఏఎం) కింద నిధుల కేటాయింపులో గణనీయమైన పెరుగుదల నమోదైంది. 2014 నుండి 2024 వరకు పదేళ్ల కాలంలో మొత్తం రూ.120.17 కోట్లు మంజూరు చేయగా, 2024 నుండి 2027 వరకు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన కేవలం మూడేళ్ల కాలానికే రూ. 434.64 కోట్ల నిధుల కేటాయింపులకు కేంద్ర ఆమోదం తెలిపింది. ఇది పాత కేటాయింపులతో పోలిస్తే నాలుగు రెట్లకు పైగా పెరగడం ఆయుష్ వైద్య విధానాల పట్ల పెరుగుతున్న ప్రాధాన్యతను తెలియజేస్తోంది. 2024-25లో రూ.83.23 కోట్లు, 2025-26లో రూ.165.66 కోట్లు ఆమోదం పొందగా ప్రస్తుత 2026-27లో ఏకంగా రూ.185.75 కోట్ల ఆమోదం లభించింది.

## వార్షిక ప్రణాళిక-ముఖ్యాంశాలు:

### డిజిటల్ ఆయుష్

ఆయుష్ సేవలను డిజిటల్ విధానంలోకి తీసుకెళ్లేందుకు నిధులు కేటాయించారు. 601 ఆయుష్ డిస్పెన్సరీల్లో డిజిటలైజేషన్, ఇంటర్నెట్ కనెక్షన్ల కోసం రూ.50 లక్షలు, 157 మంది ఆయుష్ వైద్యాధికారులకు ల్యాప్‌టాప్‌ల కోసం రూ.62.80 లక్షలు ఆమోదించారు. 126 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలకు బీఎస్ఎన్ఎల్ ల్యాండ్‌లైన్, ఇంటర్నెట్ కనెక్టివిటీ కోసం కూడా నిధులు కేటాయించారు.

### క్రీడాకారులకు సంప్రదాయ చికిత్సలతో..

కడపలో నూతనంగా ఏర్పాటు చేయనున్న ఆయుష్ స్పోర్ట్స్ మెడిసిన్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ క్రీడాకారులకు సంప్రదాయ చికిత్సల ద్వారా గాయాల నుండి వేగంగా కోలుకోవడానికి, రసాయనాలు లేని పద్ధతుల్లో వారి శారీరక సామర్థ్యాన్ని పెంపొందించడానికి దోహదపడుతుంది.

### ఆల్కహాల్ డీ-అడిక్షన్ కేంద్రాలు

రాష్ట్రంలోని 4 ఆయుష్ బోధనాస్పత్రుల్లో మద్యం వ్యసనపరులకు మానసిక ప్రశాంతతను అందిస్తూ వారిని వ్యసనాల నుండి విముక్తులను చేసి, కుటుంబాల్లో వెలుగులు నింపుతాయి. ఆయుష్ బోధనాస్పత్రుల్లో పంచకర్మ, యోగా సదుపాయాల కల్పన ద్వారా పక్షవాతం, కీళ్ల నొప్పులు వంటి దీర్ఘకాలిక సమస్యలకు శరీరాన్ని శుద్ధి చేసే ఉచిత సంప్రదాయ చికిత్సలు అందుబాటులోకి వస్తాయి.

### హెర్బల్ థెరపీ సేవలు

విజయవాడలోని డాక్టర్ ఏఎల్ ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రిలో కంటి ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేకంగా అక్షి తర్పణ యూనిట్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఆయుర్వేదంలో ఎంతో ప్రాముఖ్యత ఉన్న ఈ నేత్ర చికిత్స ద్వారా స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్ల మితిమీరిన వినియోగం వల్ల కలిగే కంటి అలసట, మంటలు, పొడిబారడం, ప్రారంభ దృష్టి లోపాలకు సహజ సిద్ధమైన పరిష్కారం లభిస్తుంది. దీనితో పాటు, ఆసుపత్రిలోని బయట రోగులకు (ఓపీ), ఇన్‌పేషెంట్లకు నేరుగా తాజా మూలికా కషాయాలను అందించేందుకు హెర్బల్ క్వాథ థెరపీ యూనిట్‌ను ప్రారంభిస్తున్నారు. ఇది రోగులలో వ్యాధి నిరోధక శక్తిని త్వరితగతిన పెంచడమే కాకుండా దీర్ఘకాలిక శ్వాసకోశ, జీర్ణకోశ సమస్యల నుండి తక్షణ ఉపశమనం కలిగిస్తుంది.

### యోగా వెల్నెస్ కేంద్రాలు

నిరంతరం తీవ్ర పని ఒత్తిడిని ఎదుర్కొనే ప్రభుత్వ ఉద్యోగులు, అధికారుల శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణ కోసం రాష్ట్ర సచివాలయంలో ప్రత్యేక యోగా వెల్నెస్ కేంద్రాన్ని నెలకొల్పుతున్నారు. ఈ కేంద్రం ద్వారా ఉద్యోగుల్లో ఒత్తిడిని తగ్గించి, బీపీ, షుగర్, వెన్నునొప్పి వంటి జీవనశైలి ఆధారిత సమస్యలను నివారించి వారి పనితీరును మెరుగుపరచవచ్చు.

నాలుగు ప్రధాన జైళ్లలో కూడా ఇదే విధంగా ఏర్పాటు చేసి ఖైదీలలో మానసిక ఆరోగ్యం, జీవనశైలి మెరుగుపడేలా ఉపయోగపడుతుంది.

### హైకోర్టులో ఆయుష్ క్లినిక్

హైకోర్టు ప్రాంగణంలో నూతనంగా ఆయుష్ క్లినిక్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఇది అక్కడ అందుబాటులో ఉండే న్యాయమూర్తులు, న్యాయవాదులు, హైకోర్టు సిబ్బందికి తక్షణ వైద్య సలహాలు, ప్రాథమిక ఆయుర్వేద చికిత్సలు అందించడానికి ఎంతో దోహదపడుతుంది.

### డిస్పెన్సరీల ఆధునీకీకరణ

64 ప్రభుత్వ, పంచాయతీ, ప్రభుత్వ సహాయ ఆయుష్ డిస్పెన్సరీల అభివృద్ధికి రూ.12.80 కోట్లు ఆమోదించారు. ఒక్కో డిస్పెన్సరీకి రూ.20 లక్షల చొప్పున భవనాల మరమ్మతులు, ఫర్నిచర్, పరికరాలు, ఐటీ సదుపాయాలు, ఆయుష్ హెచ్ఎంఐఎస్ అమలు చేయనున్నారు. గత ఎస్ఏఏపీలో ఆమోదించిన 150 డిస్పెన్సరీలకు సంబంధించిన కమిటెడ్ లయబిలిటీల కోసం కూడా ఈ ఏడాది నిధులు కేటాయించారు.

### ఉచిత మందులు

రాష్ట్రంలోని 712 ఆయుష్ డిస్పెన్సరీలకు ఉచిత మందుల సరఫరా కోసం రూ.22.16 కోట్లు ఆమోదించారు. ఇందులో 334 ఆయుర్వేద, 192 హోమియోపతి, 75 యునానీ, 111 ఎన్ఆర్‌హెచ్ఎం డిస్పెన్సరీలు ఉన్నాయి. అదనంగా నాలుగు స్టాండలోన్ ఆయుష్ ఆస్పత్రులు, నాలుగు ఆయుష్ బోధనాస్పత్రులకు కూడా మందులు సరఫరా చేయనున్నారు.

### గిరిజన ప్రాంతాలకు సేవలు

గిరిజన, మారుమూల ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలను వారి వద్దకే తీసుకెళ్లేందుకు 9 ఐటీడీఏల పరిధిలో 19 మొబైల్ మెడికల్ యూనిట్ల నిర్వహణకు రూ.1.26 కోట్లు కేటాయించారు. రంపచోడవరం, చింతూరు, పార్వతీపురం, పాడేరు, తదితర ప్రాంతాల్లో ఆయుష్ వైద్యాధికారులు, మల్టీపర్పస్ హెల్త్ వర్కర్లతో కూడిన బృందాలు సేవలు అందించనున్నాయి. ఉచిత వైద్య పరీక్షలు, ఆయుష్ మందుల పంపిణీతో పాటు వ్యాధుల నివారణ, పౌష్టికాహారం, ఆరోగ్యంపై అవగాహన కల్పించనున్నారు.

### ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు

126 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలకు రూ.5.75 కోట్లు కేటాయించారు. యోగా ఇన్‌స్ట్రక్టర్ల సేవలు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల ప్రోత్సాహకాలు, ల్యాబ్ సేవలు, శిక్షణ, తదితరాలకు ఈ నిధులను వినియోగించనున్నారు.

### ప్రజారోగ్య ప్రాధాన్యాలు

పాఠశాల విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించే ఆయుర్విద్య కార్యక్రమానికి రూ.6.50 కోట్లు, కండరాల-ఎముకల సంబంధిత వ్యాధుల నివారణ, నిర్వహణ కార్యక్రమానికి రూ.2.05 కోట్లు, వయోమిత్ర కార్యక్రమానికి రూ.0.62 కోట్లు, సుప్రజ మాతా-శిశు ఆరోగ్య కార్యక్రమానికి రూ.0.085 కోట్లు కేటాయించారు.

### విద్యా సంస్థల బలోపేతం

ఆయుష్ విద్యాసంస్థల బలోపేతానికి రూ.38.84 కోట్లు ఆమోదించారు. విశాఖపట్నంలోని వీఐఎంఎస్‌లో 100 పడకల ఆస్పత్రితో ప్రభుత్వ నేచురోపతి, యోగా కళాశాల ఏర్పాటుకు నిధులు కేటాయించారు. కాకినాడ, ధర్మవరం, ప్రొద్దుటూరు, తదితర ప్రాంతాల్లోని ప్రభుత్వ ఆయుష్ కళాశాలల అభివృద్ధికి కూడా నిధులు మంజూరయ్యాయి.

### వెల్నెస్ కేంద్రాలు

58 స్పెషాలిటీ వెల్నెస్ కేంద్రాలకు రూ.5.28 కోట్లు మంజూరయ్యాయి. ఇందులో 55 ఆయుర్వేద పంచకర్మ, మూడు యునానీ కేంద్రాలు ఉన్నాయి. అలాగే ఆరు 50 పడకల సమీకృత ఆయుష్ ఆస్పత్రుల ఏర్పాటుకు గత ఏడాదే మంజూరు లభించింది. శ్రీకాకుళం (టెక్కలి), అల్లూరి సీతారామరాజు (రంపచోడవరం), ఎన్టీఆర్ (నందిగామ), గుంటూరు (తెనాలి), ప్రకాశం (గిద్దలూరు), తిరుపతి జిల్లాల్లో ఏర్పాటు చేస్తున్న ఈ ఆస్పత్రులకు ప్రస్తుత ఎస్ఏఏపీలో కొనసాగింపు బడ్జెట్‌ను కేటాయించారు. గ్రామీణ ప్రజలకు మందులు లేని ప్రకృతి వైద్యాన్ని దగ్గర చేసేందుకు ఎన్ఆర్‌హెచ్ఎం డిస్పెన్సరీల్లో నేచురోపతి యూనిట్లను అభివృద్ధి చేస్తున్నారు. డిజిటల్ విధానంలో, టెలీమెడిసిన్ సేవలతో ఆయుష్ వైద్యాన్ని ప్రతి ఒక్కరికీ సులభంగా చేరవేసేందుకు చర్యలు చేపట్టారు.

### విస్తరణకు అధిక ప్రాధాన్యం: మంత్రి సత్యకుమార్

సీఎం చంద్రబాబు సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన రూ.185.75 కోట్ల వార్షిక ప్రణాళికకు ఆమోదం తెలిపినందుకు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఆయుష్ శాఖ ఉన్నతాధికారులను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఆయుష్ వైద్య సేవల విస్తరణకు అధిక ప్రాధాన్య ఇస్తున్నట్లు తెలిపారు.

# ఎన్టీఆర్ భవన్‌లో ఘనంగా ప్రకాశం పంతులు జయంతి వేడుకలు



అమరావతి (చైతన్యరథం): ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి, ప్రముఖ స్వతంత్ర సమరయోధులు టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకుడు, శ్రీశైలం దేవస్థానం బోర్డు మెంబర్ ఏవి రమణ మాట్లాడుతూ... ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా టంగుటూరి సేవలు వెలకట్టలేనివని గుర్తు చేశారు.

1928 సంవత్సరంలో సైమన్ కమిషన్ మద్రాసు వచ్చినప్పుడు వారిని వ్యతిరేకించి తన ఛాతీని చూపిస్తూ బ్రిటిష్ సైన్యానికి ఎదురీదిన ధైర్యశాలి టంగుటూరి అని కొనియాడారు. ఈ సందర్భంగానే ఆయనకు ఆంధ్ర కేసరి బిరుదు వచ్చిందని తెలియజేశారు. అలాంటి మహోన్నతమైన వ్యక్తి మన రాష్ట్రంలోని ప్రకాశం జిల్లాలో జన్మించడం ఆంధ్ర రాష్ట్ర ప్రజలు చేసుకున్న పుణ్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ దారపునేని నరేంద్ర బాబుతో పాటు పార్టీ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చెప్పిన మాట ప్రకారం..

# 31న వెలిగొండ ద్వారా నల్లమల సాగర్‌కి కృష్ణా జలాలు

- 30 ఏళ్ల క్రితం సీఎం చంద్రబాబు శంకుస్థాపన.. నేడు ఆయన చేతుల మీదుగానే ప్రారంభం
- నిర్వాసితులకు ఇప్పటివరకు రూ.768 కోట్ల పరిహారం
- మిగిలిన వారికి పరిహారం త్వరలోనే ఇస్తాం
- అపర భగీరథుడిలా నదుల అనుసంధానానికి సీఎం చంద్రబాబు కృషి
- మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి



ఒంగోలు (చైతన్యరథం): వెలుగొండ ప్రాజెక్టు నిర్వాసితులందరికీ పరిహారం అందిస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి స్పష్టం చేశారు. ఆదివారం ప్రకాశం జిల్లా కేంద్రం ఒంగోలులోని ప్రకాశం భవనంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 31వ తేదీన 10 టీఎంసీల నీళ్లు వెలుగొండకు ఇస్తామన్నారు. ఆగస్టు నెలాఖరులోగా నీళ్లు ఇస్తామని చెప్పిన మాట ప్రకారం తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో నిర్వాసితులందరికీ పరిహారం అందిస్తామని, ఎవరూ ఆందోళన చెందవద్దని, అసత్యాలను నమ్మవద్దని మంత్రి చెప్పారు. 1996 మార్చి 5వ తేదీన నాటి ముఖ్యమంత్రి హోదాలో నారా చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసినట్లు మంత్రి గుర్తు చేశారు. సరిగ్గా 30 ఏళ్ల తర్వాత మళ్లీ చంద్రబాబు నాయుడే ఈ ప్రాజెక్టు పనులు పూర్తిచేసి నీళ్లు విడుదల చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. ఇది గొప్ప అదృష్టమని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులకు మరమ్మతులు చేసామన్నారు. మరోవైపు నిర్వాసితులకు రూ. 900 కోట్లకుగాను ముఖ్యమంత్రి చేతుల మీదగా ఇప్పటివరకు రూ. 768 కోట్లను మూడు విడతలుగా అందించామన్నారు. మిగతా వారికి కూడా పరిహారం ఇస్తామని మంత్రి స్వామి స్పష్టం చేశారు. అపర భగీరథునిలాగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న నదుల అనుసంధానం వంటి అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు అర్హులందరికీ అందాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజలందరూ సహకరించాలని ఈ సందర్భంగా మంత్రి కోరారు.

## ప్రకాశం పంతులు బాట అనుసరణీయం

- ఆయన ధైర్యం, త్యాగం నేటి యువతకు ఆదర్శం
- మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి



ఒంగోలు (చైతన్యరథం): ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు ఆశయ స్ఫూర్తితో జిల్లాను, రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి చెప్పారు. ప్రకాశం పంతులు 155వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం ప్రకాశం జిల్లా కేంద్రం ఒంగోలులోని ప్రకాశం భవనంలోని ఆయన విగ్రహానికి మంత్రితో పాటు కలెక్టర్ పి.రాజాబాబు, ఒంగోలు, సంతనూతలపాడు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన రావు, బి.ఎన్. విజయ్ కుమార్, రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ పి.విజయ్ కుమార్, పీడీసీసీ బ్యాంకు చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, ఇతర ప్రముఖులు కలిసి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. 'ఆంధ్ర కేసరి' జీవిత చరిత్రను తెలిపేలా ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను వారు తిలకించారు. అనంతరం ప్రకాశం పంతులు ముని మనవడు టంగుటూరి సంతోష్ కుమార్ ను శాలువాతో సన్మానించి గౌరవించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉన్నత విద్యావంతునిగా, స్వాతంత్ర్య పోరాట యోధునిగా, ధైర్యశాలిగా, గొప్ప పరిపాలనాదక్షుడిగా ప్రకాశం పంతులు చూపిన మార్గం అనుసరణీయమన్నారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని మంత్రి పిలుపునిచ్చారు.

# మట్టిలో మాణిక్యాల గుర్తింపే లక్ష్యం

- అమరావతి ఛాంపియన్ షిప్‌పై శాప్ చైర్మన్ రవినాయుడు
- 26 జిల్లాల జెర్సీలు ఆవిష్కరించిన శాప్ చైర్మన్
- నేటి నుంచి తిరుపతిలో రాష్ట్రస్థాయి పోటీలు
- ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా మంత్రులు అనిత, అనగాని, మండిపల్లి
- 29వ తేదీన మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా విజేతలకు రూ.92 లక్షల నగదు బహుమతులు




తిరుపతి (చైతన్యరథం): క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు అన్నారు. అమరావతి ఛాంపియన్‌షిప్ – 2026 రాష్ట్రస్థాయి పోటీలకు సంబంధించి 26 జిల్లాలకు చెందిన జెర్సీలను ఆదివారం తిరుపతిలోని ఎస్వీ యూనివర్సిటీ తారకరామా గ్రౌండ్స్‌లో రవినాయుడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ గోవిందరావు, పద్మావతి మహిళా యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ ఉమా, ఎస్‌వి యూనివర్సిటీ రిజిస్ట్రర్ భూపతి నాయుడు పాల్గొన్నారు.

అనంతరం శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ చరిత్రలోనే ఇంత భారీ స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించడం ఇదే తొలిసారి అని తెలిపారు. మట్టిలో మాణిక్యాల గుర్తింపే ఈ క్రీడా పోటీల లక్ష్య మన్నారు. రెండు నెలపాటు రాష్ట్రంలోని 175నియోజకవర్గాల్లో నిర్వహించిన అమరావతి ఛాంపియన్‌షిప్ లో నియోజకవర్గ స్థాయిలో 2,07, 498వేల మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారని చెప్పారు. జిల్లా స్థాయిలో 83,650 మంది క్రీడాకారులు పోటీపడ్డారని తెలిపారు. జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారుల్లో 9, 911 మంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని, వారు 12 క్రీడాంశాల్లో పోటీపడనున్నారని వివరించారు.

ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా రూ. 92లక్షలకు పైగా నగదు ప్రోత్సాహకాలను అందించనున్నట్లు తెలిపారు. హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించే జాతీయ క్రీడా దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు, రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సహకారంతో అమరావతి ఛాంపియన్ షిప్‌కు శ్రీకారం చుట్టామని రవి నాయుడు తెలిపారు. గత ఏడాది నిర్వహించిన పోటీల్లో సుమారు 28 వేల మంది క్రీడాకారులు పాల్గొన్నారని, ఈ ఏడాది మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు ప్రతి పాఠశాల, కళాశాలలో పోటీలను నిర్వహించేలా కార్యక్రమాన్ని మరింత విస్తరించామని చెప్పారు.

అండర్–17 విభాగంలో బాలబాలికలకు, అండర్ –23 విభాగంలో విశ్వవిద్యాలయ స్థాయి విద్యార్థులకు పోటీలు నిర్వహించామని తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ క్రీడాభివృద్ధిపై ప్రభుత్వం చూపుతున్న ప్రత్యేక శ్రద్ధతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని చెప్పారు.

అమరావతి ఛాంపియన్‌షిప్ విజయవంతం కావడానికి విద్యాశాఖ, యువజన సర్వీసుల శాఖ, జిల్లా కలెక్టర్లు, జేసీలు, డీఈవోలు, ఎంఈవోలు, విశ్వ విద్యాలయాల వైస్ ఛాన్సలర్లు, రిజిస్ట్రార్లు, తదితరులు అందించిన సహకారం ఎంతోకీలకమని రవినాయుడు అన్నారు. తిరుపతిజిల్లా యంత్రాంగం, ఎస్పీ, కలెక్టర్, జేసీ, మున్సిపల్ యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధతో ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు.

అమరావతి ఛాంపియన్‌షిప్‌కు వేదికగా తిరుపతిని ఎంపిక చేయడానికి ఇక్కడ ఉన్న మౌలిక వసతులే ప్రధాన కారణమని రవినాయుడు తెలిపారు. విశాఖపట్నం, కాకినాడ, రాజమహేంద్రవరం, విజయవాడ,తదితర ప్రాంతాలను పరిశీలించినప్పటికీ, ఏడు విశ్వవిద్యాలయాలతోపాటు అనేక క్రీడా మైదానాలు, కోచ్‌లు, రిఫరీలు, గ్రౌండ్ మేనేజర్లు, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉన్న తిరుపతి ఈ భారీ కార్యక్రమానికి అత్యంత అనుకూలమైన ప్రాంతంగా గుర్తించామని చెప్పారు.

అమరావతి ఛాంపియన్‌షిప్‌లో భాగంగా సుమారు 14 వేల మంది క్రీడాకారులు, కోచ్‌లు, సిబ్బంది తిరుపతికి రానున్నారని, వారికి వసతి, భోజనం, తదితర ఏర్పాట్లు చేయడం పెద్ద సవాల్ అయినప్పటికీ జిల్లా యంత్రాంగం, టీటీడీ పూర్తి సహకారం అందిస్తున్నాయని తెలిపారు. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, టీటీడీ అధికారులు అందిస్తున్న సహకారానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఆగస్టు 24న ఉదయం 9 గంటలకు జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమములో హోంమంత్రి వంగలపూడి అనిత, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రవాణా మరియు క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ప్రభుత్వ విప్ లు, ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, కలెక్టర్, ఎస్పీ, జేసీ, విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లు, రిజిస్ట్రార్లు, మున్సిపల్ కమిషనర్, తదితరులు పాల్గొననున్నారని తెలిపారు. మంత్రులు క్రీడాకారులతో కలిసి కబడ్డీ, వాలీబాల్, ఖోఖో తదితర క్రీడల్లో పాల్గొననున్నారని వెల్లడించారు.

అమరావతి ఛాంపియన్‌షిప్ కేవలం ఒక క్రీడా కార్యక్రమం కాదని, రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దే దిశగా చేపట్టిన ఒక మహత్తర కార్యక్రమమని రవి నాయుడు పేర్కొన్నారు. రాష్ట్రాన్ని క్రీడల్లో దేశంలోనే అగ్రస్థానంలో నిలపాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యానికి అనుగుణంగా శాప్ పనిచేస్తోందన్నారు.

గతంలో ఆగస్టు నెల అంటే స్వాతంత్ర్య దినోత్సవం గుర్తుకు వచ్చేదని, భవిష్యత్తులో ఆగస్టు నెలను స్వాతంత్ర్య వేడుకలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా క్రీడల మాసంగా నిర్వహించాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు. ఆగస్టు 29 జాతీయ క్రీడా దినోత్సవం అనే విషయం ప్రతి పాఠశాల, కళాశాల విద్యార్థికి తెలిసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులో పాఠశాల స్థాయి నుంచి క్రీడలను పండుగలా నిర్వహించేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు.

గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.16 కోట్ల క్రీడా ప్రోత్సాహక బకాయిలను ప్రభుత్వం ఇప్పటికే క్లియర్ చేసిందని, అదనంగా సుమారు రూ.8 కోట్లు అందించామని రవి నాయుడు తెలిపారు. ఈ ఏడాది ఆగస్టు 29న మరో రూ.9 కోట్ల మేర క్రీడా ప్రోత్సాహకాలను అర్హులైన క్రీడాకారుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు చెప్పారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తూ, వారికి అండగా నిలిచే విధంగా ప్రభుత్వం నిరంతరం కార్యక్రమాలు చేపడుతోందన్నారు.

అమరావతి ఛాంపియన్‌షిప్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని రవి నాయుడు అన్నారు. 26 జిల్లాల నుంచి వేలాది మంది క్రీడాకారులు తిరుపతికి వస్తున్న నేపథ్యంలో మీడియా సంస్థలు, జర్నలిస్టులు, కెమెరామెన్లు, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. అమరావతి ఛాంపియన్‌షిప్ విజయాన్ని రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా చాటిచెప్పేలా విస్తృత ప్రచారం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

చైతన్యరథం

# ఉయ్యూరులో అదుపులోనే డయేరియా

- 19 మంది బాధితులు, 15 మందికి ఆసుపత్రిలో చికిత్స, 6 గురు డిశ్చార్జ్
- రాష్ట్ర మంత్రి సత్యకుమార్‌కు చేరిన ప్రాథమిక నివేదిక
- ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ

అమరావతి (చైతన్యరథం): కృష్ణా జిల్లా ఉయ్యూరు మున్సిపాలిటీ పరిధిలో నమోదైన డయేరియా కేసుల పరిస్థితి ప్రస్తుతం అదుపులోనే ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఆగస్టు 19 నుంచి 23 వరకు 5, 7, 9వ వార్డుల్లో మొత్తం 19 మంది తీవ్ర విరేచ నాల లక్షణాలతో బాధపడినట్లు గుర్తించారు. వీరిలో 15 మందిని ఉయ్యూరు సీహెచ్‌సీలో చేర్చారు. ఆరుగురు చికిత్స అనంతరం ఇళ్లకు వెళ్లారు. 9 మంది ఆసుపత్రిలో ఉన్నారు. మిగిలిన నలుగురికి ఓపీ, ఇంటి వద్దే చికిత్స అందించారు. బాధితుల ఆరోగ్యం నిలకడగా ఉందని అధికారులు తెలిపారు.

### అధికారుల బృందం క్షేత్రస్థాయి పరిశీలన

ఉయ్యూరులో డయేరియా కేసులపై రాష్ట్ర వైద్యా రోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ఆదివారం రాష్ట్ర వైద్య బృందం ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి క్షేత్రస్థాయి పరిశీలన చేసింది.

పర్యటించిన బృందంలో డాక్టర్ కె.అర్జునరావు (జాయింట్ డైరెక్టర్, సీడీపీ,రాష్ట్ర సర్వైలెన్స్ యూనిట్), డాక్టర్ పి.ఎల్.దయాకర్ (జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి), డాక్టర్ ఏ.వి.శేషుకుమార్ (డీసీహెచ్‌ఎస్) ఉన్నారు. వీరితో పాటు సిద్ధార్థ మెడికల్ కాలేజ్, విజయవాడకు చెందిన పీడియాట్రిక్స్, మైక్రోబయాలజీ, సోషల్ అండ్ ప్రివెంటివ్ మెడిసిన్ విభాగాల నిపుణులతో కూడిన ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ కూడా ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించింది. బృందంలో సిద్ధార్థ మెడికల్ కాలేజ్ పీడియాట్రిక్స్ డా.. అశ్విని, ఇతర వైద్యులు ఉన్నారు. ప్రాథమిక నివేదికను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌కు వైద్య బృందం పంపిం చింది. మొత్తం 19కేసులు నమోదయాయని, అందరి ఆరోగ్యం నిలకడగా ఉందని మరణాలు సంభవించ లేదని నివేదికలో పేర్కొంది. దీనిని పరిశీలించిన రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ చక్రధర్ బాబు పరిస్థితులు పూర్తి స్థాయిలో అదుపులోకి వచ్చేంత వరకు ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగుతూనే ఉండాలని సదరు అధికారులకు స్పష్టం చేశారు

### తాగునీటిపై ప్రత్యేక దృష్టి

ప్రభావిత వార్డుల్లో తాగునీటికి వాసన, రుచి మారినట్లు ఫిర్యాదులు రావడంతో నీటి వనరులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. 7వ వార్డు నుంచి 25 నీటి నమూనాలు, 5, 9వ వార్డుల నుంచి మరో నాలుగు నమూనాలు సేకరించి పరీక్షలకు పంపించారు.

బాధితుల నుంచి సేకరించిన మల నమూనాలను కూడా ప్రయోగశాలకు పంపించారు. నీటి నమూనాలను బ్యాక్టీరియాలజీ పరీక్షలకు, మల నమూనాలను కల్చర్, సెన్సిటివిటీ, మైక్రోస్కోపీ పరీక్షలకు పంపినట్లు అధికారులు తెలిపారు. ప్రయోగశాల పరీక్షల ఫలితాలు వచ్చిన తర్వాతే



డయేరియాకు కచ్చితమైన కారణాన్ని నిర్ధారించనున్నారు. క్షేత్రస్థాయి విచారణలో ప్రభావిత ప్రాంతాల్లోని పలువురు బాధితులు వ్యాధి లక్షణాలు కనిపించే ముందు స్థానికంగా బయట నుంచి ఆహారం తీసుకున్నట్లు గుర్తించారు. అదే సమయంలో ప్రభావిత వార్డుల్లోని అనేక కుటుంబాలు తాగునీటి నాణ్యత మారినట్లు అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో కమ్యూనిటీ తాగునీటి వనరు కలుషితం కావడం ప్రధాన కారణమై ఉండొచ్చని, బయట ఆహారం తీసుకోవడం కూడా వ్యాధి వ్యాప్తికి దోహదపడి ఉండవచ్చని వైద్య బృందం ప్రాథమికంగా అంచనా వేసింది. ల్యాబ్ ఫలితాల అనంతరం తుది కారణం స్పష్టమవుతుందని అధికారులు తెలిపారు.

### ప్రత్యామ్నాయ తాగునీటి సరఫరా

ఉయ్యూరు మున్సిపాలిటీతో సమన్వయం చేసుకుని ప్రభావిత ప్రాంతాల్లో తాగునీటి వనరులకు క్లోరినేషన్ చేపట్టారు. ప్రజల అవసరాల కోసం ట్యాంకర్ల ద్వారా ప్రత్యామ్నాయ తాగునీటి సరఫరా ఏర్పాటు చేశారు. ప్రభావిత వార్డుల్లో ఓఆర్‌ఎస్, జింక్ మాత్రలను పంపిణీ చేస్తున్నారు. ఉయ్యూరు సీహెచ్‌సీలో అవసరమైన ఐవీ ద్రావాలు, ఓఆర్‌ఎస్, అత్యవసర మందులను అందుబాటులో ఉంచారు.

### ఇంటింటా సర్వే.. అవగాహన

రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ చక్రధర్ బాబు ఆదేశాల అనుసరించి సీనియర్ వైద్యుల పర్యవేక్షణలో ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలతో ఇంటింటా సర్వే కొనసాగుతోంది. అనుమానిత కేసులను గుర్తించి అవసరమైన వారికి తక్షణ వైద్య సేవలు అందిస్తున్నారు. సేవల్లో లోపం రాకుండా చూడాలని వైద్యులకు కమిషనర్ చక్రవాకం స్పష్టం చేశారు.

### నిరంతరం పర్యవేక్షణ

క్షేత్రస్థాయి పరిశీలనలో కేసులు పరిమిత ప్రాంతంలోనే ఉన్నట్లు అధికారులు గుర్తించారు. 5, 7, 9వ వార్డుల్లో కేసులు కేంద్రీకృతమైనప్పటికీ పక్క గ్రామాలకు వ్యాప్తి చెందినట్లు ఆధారాలు లేవని నివేదికలో పేర్కొన్నారు.

## ప్రజా సంక్షేమం, అభివృద్ధే కూటమి ప్రధాన లక్ష్యాలు



- 'ఇంటింటికీ తెలుగుదేశం'లో మంత్రి వాసంశెట్టి సుభాష్
- రామచంద్రపురంలో మంత్రి విస్తృత ప్రచారం
- రెండేళ్ల కూటమి పాలనలో విజయాలను ప్రజలకు వివరించిన మంత్రి

రామచంద్రపురం (చైతన్యరథం): రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి అనే రెండు లక్ష్యాల తో ముందుకు సాగుతోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఇంటింటికీ తెలుగుదేశం ప్రచార కార్య క్రమంలో భాగంగా మంత్రి సుభాష్ ఆది వారం డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా రామచంద్రపురం పట్టణంలోని 27వ వార్డులో విస్తృతంగా పర్యటించి ప్రజలను కలుసుకున్నారు. ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యులతో ఆత్మీయంగామాట్లాడిన మంత్రి, కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో సాధించిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం... పేదలు, రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, వృద్ధుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను గాడిలో పెట్టడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు.

రామచంద్రపురం నియోజకవర్గంలో కూడా రహదారులు, తాగునీటి సదుపాయాలు, డ్రైనేజీలు, విద్య, వైద్య రంగాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు మంత్రి వివరించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

ప్రజల సమస్యలను నేరుగా తెలుసు కుని వాటిపరిష్కారానికి చర్యలు తీసుకోవ డమే ఇంటింటికీ తెలుగుదేశంకార్యక్రమం ప్రధాన ఉద్దేశమని మంత్రి పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదాలు, సహకారంతో రాష్ట్రాన్ని, నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని చెప్పారు.

ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాని కి ప్రజల నుంచి విశేష స్పందన లభిం చింది. మంత్రిని స్థానికులు ఆత్మీయంగా స్వాగతించి తమ సమస్యలు, అభిప్రాయా లను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు ఉండవెల్లి శివ, కూటమి పార్టీ నాయకులు, 27వ వార్డు నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మద్యం రవాణా దందా.. మాజీమంత్రి కారుమూరి అరెస్ట్

- హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకున్న ఈడీ



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ మద్యం రవాణా స్కామ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు వైసీపీ నేత, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావును అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో ఉన్న ఆయన నివాసంలో ఆదివారం ఉదయం నుంచి సోదాలు నిర్వహించిన అనంతరం అధికారుల బృందం ఆయన్ను అదుపులోకి తీసుకుంది. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి, తదుపరి విచారణ నిమిత్తం బషీర్‌బాగ్‌లోని ఈడీ ప్రాంతీయ కార్యాలయానికి తరలించారు ఇదే కేసుకు సంబంధించి ముగ్గురు నిందితులను ఇప్పటికే ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో కారుమూరి నాగేశ్వరరావు కుమారుడు సునీల్ కుమార్, ఏపీ బేవరేజెస్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డి, రాజ్ కసిరెడ్డి ఉన్నారు.

నిందితులందరూ వైసీపీ హయాంలో ఏపీ లిక్కర్ రవాణాలో అక్రమాలకు పాల్పడినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. రవాణా కాంట్రాక్టుల ద్వారా రూ.28 కోట్ల వరకు ముడుపులు తీసుకున్నట్లు దర్యాప్తులో తేలింది. కుంభకోణం ద్వారా ప్రభుత్వ ఖజానాకు రూ.195.33 కోట్ల నష్టం వాటిల్లినట్లు అధికారులు తేల్చారు. సిగ్మా, సుదర్శన్ కన్‌స్ట్రక్షన్ కంపెనీలకు మద్యం రవాణా టెండర్ల కేటాయింపులో అక్రమాలకు పాల్పడి.. రూ.28 కోట్ల ముడుపులు తీసుకున్నట్లు అధికారులు ఆధారాలు సేకరించారు. రవాణా ద్వారా వచ్చిన ఆదాయంలో 96 శాతం సిండికేట్ ఖాతాలకు వెళ్లగా.. సిగ్మా సంస్థకు 4 శాతం ముడుపులు మళ్లించినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. సిగ్మా సప్లై చైన్ సొల్యూషన్స్, సుదర్శన్ కన్‌స్ట్రక్షన్ వంటి ముసుగు కంపెనీల ద్వారా సాగించిన ఈ దందాపై దృష్టి సారించిన ఈడీ ఒక్కొక్కరిని అరెస్ట్ చేస్తోంది. అధికార దుర్వినియోగం చేస్తూ అక్రమ రవాణాకు సహకరించడం వల్లే ఈ స్థాయిలో ముడుపులు అందాయన్నది ప్రధాన అభియోగం. ఈ అరెస్టుతో ఏపీ లిక్కర్ నెట్‌వర్క్, అక్రమ రవాణా దందా వెనుక ఉన్న కీలక సూత్రధారులపై అధికారులు మరింత పట్టు బిగించినట్లయింది.

ఈ కేసులో చట్టపరమైన ఊరట కోసం, అరెస్ట్ నుంచి రక్షణ పొందే దుకు కారుమూరి న్యాయస్థానాలను ఆశ్రయించినప్పటికీ ఫలితం దక్కలేదు. ముందస్తు ఉపశమనం కోసం సుప్రీం కోర్టు వరకు వెళ్లినప్పటికీ, అత్యున్నత న్యాయస్థానం జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది.మద్యం అక్రమ రవాణా వంటి తీవ్రమైన ఆర్థిక నేరాల ఆరోపణ లపై దర్యాప్తు కొనసాగుతున్నందున తాము ఎలాంటి మధ్యంతర రక్షణ ఇవ్వ లేమని సుప్రీంకోర్టు స్పష్టం చేయడంతో, ఆయనకు అన్ని న్యాయ పరమైన ద్వారాలు మూసుకుపోయినట్లయింది.

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అమలైన మద్యం విధానంలో తీవ్ర అక్రమాలు, నిధుల మళ్లింపు జరిగాయ న్న ప్రధాన ఆరోపణలపై మనీలాండ రింగ్ కోణంలో ఈడీ లోతైన దర్యాప్తు జరుపుతోంది. ఈ భారీ మొత్తాన్ని హవా లా మార్గాలు, డొల్ల కంపెనీల ద్వారా చేతులు మార్చినట్లు గుర్తించిన ఈడీ.. ఆ లావాదేవీల మూలాలను వెలికితీ సేందుకు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తోంది.

ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి ప్రభుత్వ మద్యం పేరుతో జే బ్రాండ్ కల్తీ అమ్మకాలు సాగించి వేల కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడటమే కాకుండా, మద్యం రవాణాలో కూడా వందల కోట్ల దందా నడిపిన జగన్ ముఠాకు ఇప్పుడు ఈడీ రంగంలోకి దిగుటంతో వణకు పుడుతోంది. హవాలా మార్గాలు, షెల్ కంపెనీల్లోకి నిధుల మళ్లింపు, రియల్ ఎస్టేట్ లావాదేవీలన్నీ ఇప్పుడు దర్యాప్తు సంస్థల రికార్డుల్లో నిక్షి ప్తమయ్యాయి. తాడేపల్లి పెద్దల ఆదేశాల మేరకుసాగిన ఈ బహుళ కోట్ల మద్యం కుంభకోణంలో సూత్రధారులు, పాత్ర ధారులకు జైలుకు వెళ్లటం ఖాయంగా కనిపిస్తోంది.

# విజయానికి నైపుణ్యం, పట్టుదల, నిబద్ధతలే సాధనాలు

## గీతం యూనివర్సిటీ 17వ స్నాతకోత్సవంలో కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్




విశాఖపట్నం (చైతన్యరథం): గీతం యూనివర్సిటీ 17వ స్నాతకోత్సవంలో ఆదివారం కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా పట్టాలు అందుకున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్ ప్రయాణంలో విద్యతో పాటు నైపుణ్యం, పట్టుదల, క్రమశిక్షణ, వ్యక్తిత్వం అత్యంత కీలకమని పేర్కొన్నారు."విద్య అనేది ఒక వ్యక్తి జీవితాన్నే కాదు.. ఒక సమాజ భవిష్యత్తును కూడా మార్చగల శక్తి. గీతం వ్యవస్థాపకులు డాక్టర్ ఎమ్వీవీఎస్ మూర్తి విద్య ద్వారా భావితరాలను తీర్చిదిద్దాలనే గొప్ప ఆశయంతో పనిచేశారన్నారు. ఆయన ఆలోచనలు నేటికీ విద్యార్థుల విజయాల్లో సజీవంగా ఉన్నాయి." అని డాక్టర్ పెమ్మసాని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రపంచం వేగంగా మారుతోందని, సాంకేతికతలు అనేక రంగాలను పూర్తిగా మార్చుతున్నాయని అన్నారు. కొన్ని ఉద్యోగాలు కనుమరుగయ్యే అవకాశం ఉన్నప్పటికీ, అదే సమయంలో కొత్త రకాల వృత్తులు, కొత్త అవకాశాలు కూడా ఏర్పడతాయని తెలిపారు. మార్పును చూసి భయపడకుండా దానికి అనుగుణంగా నేర్చుకునే వారు భవిష్యత్తులో మరింత ముందుకు వెళ్తారని చెప్పారు. విద్యార్థి సాధించిన అవకాశాల తలుపులు తెరుస్తుంది కానీ, ఆ తర్వాతి విజయాన్ని నిర్ణయించేది అతని నైపుణ్యం, అనుభవం, క్రమశిక్షణ, వ్యక్తిత్వమని తెలిపారు. వ్యక్తిగత లక్షణాలు మరింత ముఖ్యమని పేర్కొన్నారు. విజయం అంటే కేవలం పెద్ద జీతం, పదవి, ఇల్లు లేదా గుర్తింపు కాదని.. తనకు విలువైన రంగంలో నైపుణ్యం సాధించడం, తాను గర్వపడే జీవితాన్ని నిర్మించుకోవడం, ఇతరులకు విలువను సృష్టించడం నిజమైన విజయమని వివరించారు. అన్నింటినీ కొద్దికొద్దిగా తెలుసుకోవడం కంటే, ఒక రంగంలో లోతైన నైపుణ్యం సాధించి సమస్యలకు పరిష్కారాలు చూపగల స్థాయికి ఎదగాలని అన్నారు. ఉద్యోగం కోసం ఎదురుచూసే వారికి మాత్రమే కాకుండా.. దేశానికి ఉద్యోగాలు కల్పించేవారు అవసరం అని డాక్టర& పెమ్మసాని పేర్కొన్నారు. ఒక మంచి సమస్యకు అర్థవంతమైన పరిష్కారం చూపగలిగితే వేలాది మంది జీవితాలను ప్రభావితం చేయవచ్చని తెలిపారు. విద్యార్థులు సరైన అవకాశం లేదా సరైన సమయం కోసం ఎదురుచూస్తూ ఉండకూడదని.. పూర్తిగా సిద్ధంగా లేనప్పటికీ ప్రారంభించి, వైఫల్యాల నుంచి నేర్చుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. జీవితంలో ముఖ్యమైన విజయాలకు అడ్డదారులు ఉండవని, దీర్ఘకాలిక కృషి, సహనం, పట్టుదలతోనే గొప్ప లక్ష్యాలను సాధించగలమని అన్నారు. ఇతరులను అనుకరించడం కంటే స్వంతంగా విలువను సృష్టించేందుకు ప్రయత్నించాలని, తాత్కాలిక కిటుకులపై ఆధారపడకుండా బలమైన వ్యవస్థలు, పద్ధతులను అలవాటు చేసుకోవాలని చెప్పారు. ప్రతి ఉద్యోగంతో పాటు వ్యక్తి వ్యక్తిత్వం కూడా అతనితో ప్రయాణిస్తుందని అన్నారు. కష్టకాలంలో నిజాయితీగా ఉండటం, ఇతరులను గౌరవించడం, విజయానికి సహకరించిన వారికి క్రెడిట్ ఇవ్వడం, తప్పులకు బాధ్యత తీసుకోవడం వంటి లక్షణాలు జీవితంలో అత్యంత ముఖ్యమని తెలిపారు. కెరీర్‌తో పాటు ఆరోగ్యం, నిద్ర, వ్యాయామం, మంచి ఆహారం విషయాలకు విద్యార్థులు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఒక విద్యార్థి విజయం వెనుక తల్లిదండ్రులు, గురువులు, స్నేహితుల త్యాగం, సహకారం ఉంటుందని గుర్తుంచుకోవాలని డా. పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ఐవస్త్రతీవవపై పేరు ఒక్కరిదైనా.. ఆ విజయ కథను రాయడంలో ఎంతోమంది పాత్ర ఉంటుందని పేర్కొన్నారు. భారతదేశం ప్రపంచంలో అత్యంత ముఖ్యమైన ఆర్థిక, సాంకేతిక శక్తుల్లో ఒకటిగా ఎదుగుతున్న సమయంలో విద్యార్థులు పట్టభద్రులవుతున్నారని, ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని తమ నైపుణ్యాలతో దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని డా. పెమ్మసాని పిలుపునిచ్చారు. +xూావీ 17వ స్నాతకోత్సవంలో పట్టాలు అందుకున్న విద్యార్థులందరికీ డా. పెమ్మసాని చంద్రశేఖర్ శుభాకాంక్షలు తెలిపారు.



# ఎచ్చెర్లలో ఘనంగా "ఇంటింటికీ తెలుగుదేశం"

## కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

శ్రీకాకుళం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న "రెండేళ్ల నమ్మకం సంక్షేమం, అభివృద్ధి" కార్యక్రమంలో భాగంగా విజయనగరం పార్లమెంట్ సభ్యు కలిశెట్టి అప్పలనాయుడు ఆదివారం ఎచ్చెర్ల నియోజకవర్గం, లావేరు మండలం, బెజ్జిపురం గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా గ్రామ ప్రజలను కలిసి కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీ శక్తి, తల్లికి వందనం, పెన్షన్ల పెంపు, రైతు సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తూ పారదర్శక పాలన అందిస్తోందన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# చదువుకున్న మూర్ఖుడు మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్

## విరుచుకుపడిన విశాఖపట్టణం జిల్లా తెలుగుదేశం నేతలు




విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. సమావేశంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు చోడే పట్టాభి రామ్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్‌పై టీడీపీ విరుచుకుపడ్డారు. వాసుపల్లి ని ఊసరవెల్లి అని పిలవాలన్నారు. అసభ్య పదజాలంతో వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడడం చూస్తే అసలు చదువుకున్నాడా అనే అనుమానం కలుగుతోందన్నారు. టీడీపీలో వాసుపల్లి రాజకీయం నేర్చుకున్నారని గుర్తు చేశారు. టీడీపీ కాకుండా ఏ పార్టీ జెండాతో అయిన వాసుపల్లి ఎన్నికల్లో గెలిచారా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా ఓడిపోయిన తరువాత వాసుపల్లి కి మతిభ్రమించిందన్నారు. వాసుపల్లి ఒళ్ళు దగ్గరపెట్టుకొని మాట్లాడాలి..లేదంటే తెలుగు తమ్ముళ్లు తగిన బుద్ధి చెబుతారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎం అభివృద్ధి జరిగిందో వాసుపల్లి చెప్పాలన్నారు. రైల్వే జోనల్ కార్యాలయానికి భూమి కేటాయించలేని చరిత్ర హీనులు వైసీపీ నాయకులని ఎద్దేవా చేశారు. సొంత సామాజికవర్గాన్ని సైతం వాసుపల్లి మోసం చేశారన్నారు. తల్లి పాలు తాగి రొమ్ము గుద్దిన వ్యక్తి వాసుపల్లి అని దుయ్యబట్టారు. ఉన్నత వ్యక్తి మేయర్‌గా రావాలని సీఎం చంద్రబాబు ప్రత్యక్ష ఎన్నిక విధానం తీసుకువచ్చారన్నారు. విశాఖ సౌత్ ఇంచార్జ్ సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ వాసుపల్లి గణేష్ కుమార్‌కు రాజకీయ భిక్ష పెట్టింది టీడీపీ అన్నారు. వాసుపల్లి పగలే మద్యం సేవించి మాట్లాడుతున్నాడన్నారు. వాసుపల్లి చదువుకున్న మూర్ఖుడిగా నిస్తున్నాడన్నారు. వాసుపల్లి వైసీపీ లో ఉంది టీడీపీలోకి రావాలని ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. వాసుపల్లికి సొంత పార్టీ నాయకులతో పడదన్నారు. టిడ్కో ఇల్లు, మార్కెట్ లో షాప్ లు అమ్ముకున్నాడని ఆరోపించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులలో కమిషన్లు తీసుకున్నారన్నారు. చేసిన తప్పుడు పనులు వాసుపల్లి గణేష్ కుమార్ ప్రత్యేకత బయటపడాలన్నారు. సొంత సామాజికవర్గం వారే వాసుపల్లిని దగ్గరకు రానివ్వలేదన్నారు.టీడీపీ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి లోడగల కృష్ణ మాట్లాడుతూ మత్స్యకారుల పొట్టను కొట్టిన వ్యక్తి వాసుపల్లి గణేష్ కుమార్ అని అన్నారు. పేదవారికి ఇచ్చిన ఇల్లు అమ్ముకున్నారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి ని చూసి వైసీపీ నాయకులు ఓర్వలేకపోతున్నారు. వైసీపీ నాయకులు లేనిపోని అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో టీడీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు చోడే పట్టాభి రామ్, విశాఖ సౌత్ ఇంచార్జ్ ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ సీతంరాజు సుధాకర్,టీడీపీ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి లోడగల కృష్ణ, మీడియా కోఆర్డినేటర్ బైరెడ్డి పోతన రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఊరుకుటి నారాయణ, తెలుగు యువత అధ్యక్షుడు వలిశెట్టి తాతాజీ తదితరులు పాల్గొన్నారు,



## తిల్లపూడిలో స్మశాన వాటిక

# అభివృద్ధి పనులకు శ్రీకారం

### గ్రామస్తులతో కలిసి మంత్రి నిమ్మల శ్రమదానం




పాలకొల్లు (చైతన్యరథం): పాలకొల్లు మండలం తిల్లపూడి గ్రామంలో స్మశాన వాటిక అభివృద్ధి పనులకు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు శ్రీకారం చుట్టారు. మెగాసీఎస్సార్ నిధులు రూ.50 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను గ్రామస్తులతో కలిసి శ్రమదానం చేస్తూ ప్రారంభించారు. గ్రామస్తులతో కలిసి మంత్రి నిమ్మల పలుగు, పార పట్టుకొని స్మశాన వాటికలోని చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు, చెట్లను తొలగించారు. రంపంతో చెట్లను తొలగించడంతో పాటు చెత్తను తరలించే ట్రాక్టర్‌ను స్వయంగా నడిపారు. మంత్రి పిలుపుతో పెద్ద సంఖ్యలో మహిళలు సైతం శ్రమదానంలో పాల్గొన్నారు. నియోజకవర్గంలోని అన్ని స్మశాన వాటికలను పార్కులుగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ, పాలకొల్లు నియోజకవర్గంలోని అన్ని స్మశాన వాటికలను సుందరవనాలుగా, ఆహ్లాదకరమైన పార్కులుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని తెలిపారు. ప్రతి మనిషి జీవితంలో చివరి మజిలీ ముగిసే స్మశాన వాటికలను పవిత్రమైన ప్రదేశాలుగా భావించి, వాటిని పరిశుభ్రంగా, పచ్చదనంతో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ వివిధ ఏజెన్సీలు, సంస్థల సహకారంతో సిఎస్ఆర్ నిధులను సమీకరించి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఇందులో భాగంగా విద్యార్థులకు ఉచిత సైకిళ్లు, స్మశాన వాటికల అభివృద్ధి, సామాజిక భవనాల నిర్మాణం వంటి కార్యక్రమాలను చేపడుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో కొందరు రాజకీయ ప్రత్యర్థులు విధ్వంసకర రాజకీయాల గురించి మాట్లాడుతుంటే, కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజల కోసం పనిచేస్తోందని మంత్రి అన్నారు.

**తాగునీటి పథకం పనులు ప్రారంభం**

తిల్లపూడి గ్రామంలో రూ.55 లక్షలతో చేపట్టిన సురక్షిత తాగునీటి పథకం పనులను కూడా మంత్రి నిమ్మల ప్రారంభించారు. మైక్రో ఫిల్టర్ బెడ్, మెయిన్ పంపింగ్ లైన్ పనులకు శ్రీకారం చుట్టారు. పెద్ద సంఖ్యలో బిందెలతో వచ్చిన మహిళలు కుళాయి నీటిని పట్టుకొని మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజలకు శుద్ధమైన, సురక్షితమైన తాగునీటిని అందించి ప్రతి కుటుంబం ఆరోగ్యంగా, సంతోషంగా ఉండేలా చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.

**చిరకాల స్వప్నం సాకారం చేసిన మంత్రికి గ్రామస్తుల ఘన స్వాగతం**

తమ గ్రామానికి ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సీసీ రహదారి కలను మంత్రి నిమ్మల రామానాయుడు సాకారం చేశారని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. రాజకీయాలకు అతీతంగా పెద్ద సంఖ్యలో మహిళలు, విద్యార్థులు ప్లకార్డులు పట్టుకొని మంత్రికి ఘన స్వాగతం పలికారు. పూల వర్షం కురిపించి తమ కృతజ్ఞతలు తెలిపారు. శివదేవుని చిక్కాల గ్రామం నుంచి తిల్లపూడి వరకు సుమారు 6 కిలోమీటర్ల మేర రూ.6 కోట్లతో నిర్మించిన సిమెంట్ రహదారి తమ గ్రామానికి ఎంతో ప్రయోజనం చేకూర్చిందని గ్రామస్తులు తెలిపారు. ఒక చిన్నారి తనకు ఉచిత సైకిల్ అందించినందుకు కృతజ్ఞతలు తెలిపింది.

### వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు

పాలకొల్లు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, మంత్రి నిమ్మల రామానాయుడు పనితీరుకు ఆకర్షితులై తిల్లపూడి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు నడపన సుబ్బారావు, కూనపరెడ్డి నాగేశ్వరరావు తదితరులు టీడీపీలో చేరారు. వారికి మంత్రి నిమ్మల రామానాయుడు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, గ్రామ నాయకులు కామిశెట్టి రంగారావు, కామిశెట్టి అయ్యప్ప నాయుడు, ఇంటి శ్రీరాములు, నడపన జగపతిరావు, ఇవన సతీష్, నీలం తాతాజీ, బోడపాటి కాశి, ఎంపీటీసీ నడపన నరసింహస్వామి, బల్ల వాసు, గురుజు రాజబాబు, నడపన బాబ్జి, ఇంటి వెంగళరావు, టీడీపీ పాలకొల్లు మండల అధ్యక్షులు పాముల రజిని, కార్యదర్శి తల్లిదండ్రి రామచంద్రరాజు, పాలకొల్లు తహసీల్దార్ యడ్ల దుర్గా కిషోర్, ఎంపీడీవో మహేశ్వరరావు, గ్రామ ప్రత్యేక అధికారి గుమ్మళ్ళ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగువారి సాహసానికి ప్రతీక టంగుటూరి ప్రకాశం పంతులు

### సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు

విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రరాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి, భారత స్వాతంత్ర్య సమరయోధుడు, సుప్రసిద్ధ జాతీయ ప్రజానాయకుడు, ప్రకాశం బ్యారేజ్ నిర్మాణకర్త, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులుగారి 155వ జయంతి సందర్భంగా విజయవాడలోని ప్రకాశం బ్యారేజివద్ద వున్న టంగుటూరి ప్రకాశం విగ్రహానికి రాష్ట్ర జలవనరుల శాఖ ఎపెక్స్ కమిటీ మాజీ సభ్యులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, విజయవాడ జలవనరుల శాఖ ఎస్ ఈ జె. గుణకారరావు, జలవనరుల శాఖ కె.సి. డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రావెల్ల రవికిరణ్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇదే విషయమై ఈరోజు సాయంత్రం విజయవాడలోని సాగునీటి సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యాలయం నుండి ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన టంగుటూరి ప్రకాశం పంతులు ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి తెలుగువారిని వేరుచేసి ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావానికి ఆద్యుడయ్యారని, స్వాతంత్ర్యానికి ముందు సైమన్ కమిషన్ మద్రాసు వచ్చినప్పుడు తమిళులు గజగజ వణికిపోతుంటే లక్షలాదిమందికి ధైర్యం చెప్పి సైమన్ గోబ్యాక్ అని గర్జించారని, అప్పుడే పోలీసులు ప్రకాశం గుండెలపైకి తుపాకీ గురి పెట్టి కాల్చటానికి ప్రయత్నించగా... తూటాకు తన గుండెను చూపించిన ధీశాలిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి ఆంధ్రప్రదేశ్ విడిపోయినప్పుడు తొలి ముఖ్యమంత్రిగా 13 నెలలు అతితక్కువ సమయం పనిచేసి ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రి హోదాలో 1954 ఫిబ్రవరి 13న ప్రకాశం బ్యారేజి నిర్మాణానికి ప్రకాశం పంతులు శంఖుస్థాపన చేశారని, 14 నీటి పారుదల ప్రాజెక్టులు చేపట్టి రికార్డు స్థాపించారన్నారు. ప్రస్తుతం కృష్ణా డెల్టాలోని ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని 13 లక్షల ఎకరాల్లో ఏటా మాగాణి సాగు చేసేందుకు ప్రకాశం బ్యారేజ్ వరదాయినిగా మారిందన్నారు. ఆయన ఇచ్చిన స్ఫూర్తితో 2014-19 మధ్యలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకాశం బ్యారేజ్ నుంచి వృధాగా సముద్రంలోనికి పోతున్న జలాలను సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రకాశం బ్యారేజ్ కి ఎగువన వైకుంఠపురం దగ్గర ఒక బ్యారేజి, దిగువన చోడవరం దగ్గర 5 టి.ఎం.సి.లతో ఒక బ్యారేజ్ ప్రతిపాదన చేశారని, వై.సి.పి. ప్రభుత్వం వీటిని గాలికి వదిలేసిందని, మరలా ప్రస్తుత ఎన్.డి.ఎ. ప్రభుత్వంలో ఇవి పూర్తవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అట్లాగే ప్రకాశం పంతులుగారు ఇచ్చిన స్ఫూర్తితో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పట్టిసీమ ద్వారా 2015 లో కృష్ణా గోదావరి నదులను అనుసంధానం చేసి 2015-2019 మధ్యన కృష్ణా డెల్టాలోని 13 లక్షల ఎకరాలకు 358 టి.ఎం.సి.ల గోదావరి జలాలను ప్రకాశం బ్యారేజి ద్వారా రైతులకు అందిస్తే అప్పట్లో రైతులకు 45వేల కోట్ల రూపాయలు ఆదాయం రావటమే కాకుండా భారతదేశ జి.డి.పి.లో కృష్ణాజిల్లా 2వ స్థానంలో నిలిచిందన్నారు. ప్రస్తుత ఎల్నినో పరిస్థితి లో కృష్ణా డెల్టా కు పట్టిసీమ ద్వారా గోదావరి జలాలు రావటం వల్ల సాగునీరు త్రాగునీరు కు జీవం పోసిందని అన్నారు. ప్రకాశం పంతులుగారు ఇచ్చిన స్ఫూర్తితో రాష్ట్రంలోని జలవనరుల శాఖలో పనిచేసే యువ ఇంజనీర్లు అందరూ క్రమశిక్షణ, పట్టుదల, నీతి, నిజాయితీతో పనిచేసి ఆంధ్రప్రదేశ్ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కటారి కోటేశ్వరరావు, డి.ఇ.ఐ. అజయ్ బాబు, ఏ.ఈ.ఈ యూ. రాజేష్, జలవనరుల శాఖ సిబ్బంది సత్తార్, భాస్కర్ రావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.




# నీటి ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం

### ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరం (చైతన్యరథం): స్థానిక 21వ డివిజన్‌లో ఏళ్ల తరబడి ప్రజలను ఇబ్బంది పెడుతున్న నీట ముంపు సమస్యకు కూటమి ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపుతోందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. 21వ డివిజన్ యర్రాళ్ల వారి వీధిలో రూ.7.56 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యర్రాళ్ల వారి వీధి లోతట్టు ప్రాంతంలో ఉండటం వల్ల ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వర్షపు నీరంతా ఇక్కడే నిలిచిపోయి, డ్రైన్ల ద్వారా బయటకు వెళ్లడానికి ఎక్కువ సమయం పట్టేదన్నారు. దీంతో ప్రతి భారీ వర్షానికీ ఈ ప్రాంతం నీట మునిగే పరిస్థితి ఏర్పడుతుండేదని తెలిపారు. ఈ సమస్యకు పరిష్కారంగా నీట ముంపు ప్రాంతాన్ని సుమారు 1.5 అడుగుల మేర ఎత్తు పెంచే పనులకు రూ.8 లక్షలతో శ్రీకారం చుట్టామని తెలిపారు. దీంతో ఈ ప్రాంతంలో నీరు నిలిచిపోయే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. గతంలో 21వ, 22వ డివిజన్లలోని పలు లోతట్టు ప్రాంతాల నుంచి నీటిని గోదావరిలోకి వదిలే పరిస్థితి ఉండేదని ఎమ్మెల్యే గుర్తుచేశారు. అయితే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచనల మేరకు గోదావరి నది కలుషితం కాకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టామని తెలిపారు. సుమారు 70 సంవత్సరాల క్రితం బ్రిటిష్ పాలకులు నిర్మించిన మేజర్ డ్రైన్‌ను పునరుద్ధరించామని చెప్పారు. పూర్తిగా పూడుకుపోయి నిరుపయోగంగా ఉన్న ఈ డ్రైన్‌ను సుమారు రెండు నెలల పాటు శుభ్రం చేసి, రెండు వెంటుల ద్వారా సీతార ప్రాంతం వద్ద కలిపే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఇకపై వర్షపు నీరు మేజర్ డ్రైన్ ద్వారా సరైన డ్రైనేజీ వ్యవస్థలోకి వెళ్లేలా ఏర్పాట్లు చేశామని వివరించారు. మేజర్ డ్రైన్‌లోకి నీరు చేరేందుకు ఉన్న నాలుగు వెంటులు చిన్నగా ఉండటంతో, అవసరమైన వేగంతో నీరు వెళ్లడం లేదని తెలిపారు. ఈ సమస్యను గుర్తించిన అనుభవజ్ఞులైన తెలుగుదేశం పార్టీ నాయకత్వం సూచనల మేరకు ఆ నాలుగు వెంటులను విస్తరించేందుకు రూ.6 లక్షలతో పనులు చేపట్టనున్నామని చెప్పారు. ప్రస్తుతం టెండర్ దశలో ఉన్న ఈ పనులు మరో 15 రోజుల్లో ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ పనులన్నీ పూర్తయితే గంటల కొద్దీ నీరు నిలిచిపోయే పరిస్థితి నుంచి నిమిషాల్లోనే నీరు సక్రమంగా డ్రైనేజీ వ్యవస్థ ద్వారా బయటకు వెళ్లే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా మురుగు నీరు, పారిశుధ్య నీరు చుక్క కూడా గోదావరి నదిలో కలవకుండా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. 21వ డివిజన్‌తో పాటు నగరంలోని ప్రతి ప్రాంత అభివృద్ధి పట్ల కూటమి ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరిస్తోందని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపుతూ, తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు సమిష్టిగా నగర అభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న నీట ముంపు సమస్యకు కూటమి ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపించడం గర్వకారణమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రూ.239.06 కోట్లతో మహా జలధార

# వినుకొండ దాహార్తికి శాశ్వత పరిష్కారం

## మంత్రి గొట్టిపాటి, ఎంపీ లావు,చీఫ్ విప్ జీవీ శంకుస్థాపన



వినుకొండ (చైతన్యరథం): వినుకొండ పట్టణ ప్రజల దశాబ్దాల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా కూటమి ప్రభుత్వం కీలక అడుగు వేసింది. పట్టణ ప్రజలకు నిరంతరం సురక్షితమైన, నాణ్యమైన తాగునీరు అందించేందుకు రూ.239.06 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సమగ్ర తాగునీటి పథకానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆదివారం వినుకొండలోని ఎన్‌ఎస్‌పీ గ్రౌండ్‌లో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ, వినుకొండ ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రధాన హామీల్లో శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారం అత్యంత ముఖ్యమైనదని తెలిపారు. “మాట ఇచ్చాం... నిధులు సాధించాం... ఇప్పుడు ప్రజల కళ్ల ముందే కార్యరూపంలోకి తీసుకొస్తున్నాం” అని పేర్కొన్నారు. అమృత్, ఖ×ణఖీ నిధులతో ఈ భారీ ప్రాజెక్టును చేపడుతున్నామని చెప్పారు. ప్రాజెక్టు సాధనకు సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలకు వినుకొండ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్‌ఎస్‌పీ మెయిన్ కెనాల్ నుంచి దొండపాడు చెరువు మీదుగా అండర్‌గ్రౌండ్ పైప్‌లైన్ ద్వారా నీటిని వినుకొండకు తీసుకొచ్చేలా ప్రాజెక్టును రూపొందించినట్లు జీవీ వివరించారు. మూడు చెరువులను సమీకరించి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేలా ప్రణాళిక రూపొందించామన్నారు. ఒక్కసారి పూర్తిస్థాయిలో నీటిని నిల్వ చేస్తే సుమారు ఆరు నెలలపాటు పట్టణ అవసరాలకు సరిపడా నీరు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రతి వ్యక్తికి రోజు సురక్షితమైన తాగునీరు అందించడం, పట్టణంలోని చివరి కుటుంబం వరకు కుళాయి ద్వారా నీరు చేరేలా చేయడమే ఈ ప్రాజెక్టు లక్ష్యమని స్పష్టం చేశారు.

### రెండేళ్లలో ప్రాజెక్టు పూర్తి..

### ప్రతి ఇంటికీ జలభరోసా

గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పనులు నిర్లక్ష్యానికి గురయ్యాయని జీవీ విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో అవసరమైన నిధులు సమీకరించి అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామన్నారు. వినుకొండ తాగునీటి ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేసి ప్రతి ఇంటికీ నిరంతరంగా సురక్షితమైన తాగునీరు అందించాలని అధికారులు, కాంట్రాక్టు సంస్థకు సూచించారు. శంకుస్థాపనతో సరిపెట్టకుండా ప్రాజెక్టును పూర్తి చేసి ప్రజలకు నీరందించినప్పుడే తమ లక్ష్యం నెరవేరుతుందని పేర్కొన్నారు.

### శంకుస్థాపనతో ఆగొద్దు... త్వరగా ప్రజలకు నీరందించాలి: ఎంపీ లావు

నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ, వినుకొండ ప్రజల దీర్ఘకాలిక తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే ఈ ప్రాజెక్టు నియోజకవర్గ అభివృద్ధిలో కీలక మైలురాయిగా నిలుస్తుందన్నారు. ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా సురక్షితమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో జీవీ ఆంజనేయులు ఈ ప్రాజెక్టు కోసం నిరంతరం కృషి చేశారని ప్రశంసించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అవసరమైన నిధుల సమీకరణకు ప్రత్యేక చొరవ చూపారని తెలిపారు. శంకుస్థాపనతో బాధ్యత పూర్తయినట్లు భావించకుండా నిర్ణీత గడువు కంటే ముందే పనులు పూర్తి చేసి ప్రజలకు నీరందించాలని అధికారులు, కాంట్రాక్టు సంస్థను కోరారు. వినుకొండ నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల తాగునీటి అవసరాల పరిష్కారానికి కూడా తన పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు.

### తాగునీరు నుంచి విద్యుత్ వరకు... వినుకొండకు సమగ్ర అభివృద్ధి

పట్టణాభివృద్ధి అంటే కేవలం తాగునీటికే పరిమితం కాదని, డ్రైనేజీలు, రోడ్లు, పారిశుద్ధ్యం, పార్కులు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలన్నింటినీ సమగ్రంగా అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి గొట్టిపాటి తెలిపారు. వినుకొండ అభివృద్ధికి జీవీ ఆంజనేయులు నిరంతరం మంత్రులు, ఉన్నతాధికారులను కలిసి కొత్త ప్రాజెక్టులు, నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నారని అభినందించారు. విద్యుత్ శాఖకు సంబంధించి వినుకొండ ప్రాంతంలో మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. జీవీ ఆంజనేయులు ప్రతిపాదించిన 132/33 కేవీ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు అవసరమైన స్థలం అందుబాటులో ఉంది అని తెలిపారు .కాబట్టి శాఖ అధికారులతో పరిశీలన చేయించి, సాంకేతిక అవసరాన్ని బట్టి త్వరితగతిన మంజూరుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గతంలో పెండింగ్‌లో ఉన్న టిడ్కో గృహాలను పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఇళ్లపై సోలార్ విద్యుత్ సదుపాయం కల్పించే కార్యక్రమాన్ని ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని వివరించారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్, గృహాలు వంటి ప్రజల రోజువారీ అవసరాలతో ముడిపడిన మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో వినుకొండ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, జనసేన పార్టీ నాయకులు నాగ శ్రీను, నిశ్శంకర శ్రీను, బీజేపీ నాయకులు నల్లబోతు రమేష్, సుధాకర్, మేడం రమేష్, కూటమి పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### నాణ్యతపై రాజీ వద్దు... రోడ్లను కూడా పునరుద్ధరించాలి: మంత్రి గొట్టిపాటి

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ, సుమారు రూ.240 కోట్ల భారీ వ్యయంతో వినుకొండ ప్రజలకు శాశ్వత తాగునీటి భద్రత కల్పించే ప్రాజెక్టును చేపట్టడం సంతోషకరమన్నారు. తాగునీటి పథకాలను అత్యంత జాగ్రత్తగా, నాణ్యతా ప్రమాణాలతో అమలు చేయాలని సూచించారు.

పైప్‌లైన్ల ఏర్పాటు కోసం తవ్విన రోడ్లను పనులు పూర్తయిన వెంటనే పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని ఆదేశించారు. ఇంత భారీగా ప్రజాధనం ఖర్చు చేస్తున్నప్పుడు చివరి ఇంటి వరకు నాణ్యమైన తాగునీరు చేరి, ప్రతి రూపాయికి ప్రజలకు ప్రయోజనం కలగాలని స్పష్టం చేశారు.

# బీసీల అండ టీడీపీ : ఎంపీ చిన్ని



విజయవాడ (చైతన్యరథం): భవానీపురం 42వ డివిజన్) విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లోని 42వ డివిజన్లో టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే, నందమూరి తారక రామారావు విగ్రహాలను ఎంపీ కేశినేని చిన్ని చేతులమీదుగా ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆవిష్కరించిన అనంతరం పూలమాలలు వేసి ఇరువురు మహనీయులకు ఎంపీ చిన్ని ఘన నివాళి అర్పించారు. అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని చిన్ని మాట్లాడుతూ ముందుగా ఇంత గొప్ప నాయకుల విగ్రహాలు ఏర్పాటు చేసిన టిడిపి క్యాడర్ను ఎంపీ చిన్ని అభినందించారు మహాత్మ జ్యోతిరావు పూలే ఎన్టీఆర్ చేసిన సేవలు ఎప్పటికీ మర్చిపోలేము అని తెలిపారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందే ఇక్కడ ఉన్న టిడిపి నాయకులంతా నియోజకవర్గం మొత్తం ఇంటింటికి వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు గత ప్రభుత్వ హయాంలోనే అధికార పార్టీ నాయకులు ఎవరు పట్టించుకున్న పరిస్థితి లేదు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మళ్లీ ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం లాంటి ఒక గొప్ప వేదికను తీసుకువచ్చి ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల ప్రజల నుంచి హర్షాద్రేకాలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి బీసీలకు అండగా నిలిచే లక్ష్యంతో ముందుకు వెళుతుందని స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం బీసీలను గౌరవిస్తూ 34% రిజర్వేషన్ కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని అన్నారు గత వైసిపి నాయకులు అంతా బీసీలను అనగా దొరికారని బీసీలపై దాడులు చేయించిన ప్రభుత్వం వైసీపీ అని విమర్శించారు విజయవాడ పశ్చిమ నియోజకవర్గం కార్యకర్తలంతా ఏకతాటిపైకి వచ్చి నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని తెలియజేస్తూ ఎన్టీఆర్ మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకెళ్లాలని ఎంపీ చిన్ని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డుండి రాకేష్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైనార్టీ సెల్ మహమ్మద్ ఫతావుల్లా శాప్ డైరెక్టర్ సంతోష్ కుమార్ మాజీ కార్పొరేటర్ అబ్దుల్ ఖాదర్ 41,42 క్లస్టర్ ఇంచార్జ్ ఏదుపాటి రామయ్య సోలంకి రాజు జనసేన నాయకురాలు తిరుపతి అనూష గొల్లపూడి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాల మాధవ, పశ్చిమ నియోజకవర్గం ఐటీడీపీ అధ్యక్షుడు చైతన్య, మైనార్టీ నాయకులు రెహమాన్ సీనియర్ నాయకులు సతీష్ గారు అశోక్ జస్వంత్ గగన్ శివ ప్రకాష్ మరియు డివిజన్ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సీఎం చంద్రబాబు పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

యర్రగొండపాలెం (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్‌ను ప్రారంభించి, నీటిని విడుదల చేసి జాతికి అంకితం చేయనున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత, యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, మార్కాపురం డీఎస్పీ నాగరాజు, వెలిగొండ ప్రాజెక్ట్ అధికారులు, దోర్నాల మండల నాయకులతో కలిసి సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వెలిగొండ ప్రాజెక్ట్ పనులు, ఫీడర్ కెనాల్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు, భద్రతా చర్యలు ఇతర అంశాలపై అధికారులతో సమీక్షించారు.

వెలిగొండ జలాలతో యర్రగొండపాలెం నియోజకవర్గ రైతుల చిరకాల స్వప్నం సాకారం కానున్న ఈ చారిత్రాత్మక ఘట్టానికి నియోజకవర్గ ప్రజలు, రైతులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని గూడూరి ఎరిక్షన్ బాబు పిలుపునిచ్చారు.





# రోగుల పట్ల గౌరవంగా అందుబాటులో ఉండండి

## వైద్య సిబ్బందికి ఎమ్మెల్యే కోటంరెడ్డి పిలుపు

నెల్లూరు రూరల్ (చైతన్యరథం): నియోజకవర్గ పరిధిలోని జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో డీఎస్సార్ రఘురాం రెడ్డి, ఇస్కాన్ రామకృష్ణారెడ్డి సొంత నిధులు కోటి రూపాయలతో 2 ఏసీ రెస్ట్ హౌస్‌లు, ఆర్వో వాటర్ ప్లాంట్, టాయిలెట్స్ రెన్నోవేషన్‌ల అభివృద్ధి పనులకు పీహెచ్‌డీ స్కాలర్ నెల్లూరు విద్యార్థి మల్లెల శ్రీహరి చేత రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి శంకుస్థాపన చేయించారు. ఓటు వేసే ప్రతి ఒక్కరికీ ప్రశ్నించే హక్కు ఉంటుందని సమస్యల పట్ల ప్రశ్నించండని నెల్లూరు రూరల్‌లో తానే తొలి అడుగు వేశానని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాలను ఇంకా అభివృద్ధి చేయాలన్నారు. అభివృద్ధి చేయవలసిన బాధ్యత తనపై ఉందన్నారు. సమాజం పట్ల, సాటివారి గురించి ఆలోచించి నన్ను ప్రశ్నించిన పీహెచ్‌డీ స్కాలర్ నెల్లూరు విద్యార్థి మల్లెల శ్రీహరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తాను పెట్టిన ఒక్క మెసేజ్‌కే రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్పందించిన తీరు అద్భుతమని పీహెచ్‌డీ స్కాలర్ నెల్లూరు విద్యార్థి మల్లెల శ్రీహరి పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యాశాల కమిటీ సభ్యులు కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉయ్యూరు అభివృద్ధే లక్ష్యం

## పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్

ఉయ్యూరు (చైతన్యరథం): పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో కూటమి నాయకులతో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు, సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్నస్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను సంసిద్ధం చేయడం, పార్టీని మరింత బలోపేతం చేయడం, అత్యధిక స్థానాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించడమే లక్ష్యంగా ఈ సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. గత రెండున్నర సంవత్సరాలుగా ఉయ్యూరు మున్సిపాలిటీలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు,భవిష్యత్తులో చేపట్టబోయే పనుల గురించి కార్యకర్తలకు,ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా తోట్లవల్లూరు కృష్ణానది నుంచి నీటిని ఉయ్యూరు మున్సిపాలిటీకి తీసుకురావడానికి రూ. 98 కోట్లతో చేపడుతున్న ప్రతిష్టాత్మక ప్రాజెక్టు పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయన్నారు. పైపుల ప్రొక్యూర్‌మెంట్ ప్రక్రియ కూడా పూర్తయిందన్నారు. మంగళవారం ఉదయం 10:30 గంటలకు మన పార్లమెంటు సభ్యులు బాలశౌరి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఉయ్యూరు నగర ప్రజలకు కృష్ణా నది తాగునీరు అందుబాటులోకి వస్తుందన్నారు. ప్రజల చిరకాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ఈ ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందన్నారు. హ్యాండ్ పథకం కింద ఉయ్యూరు మున్సిపాలిటీకి రూ. 18 కోట్ల నిధులు కేటాయింపు జరిగిందన్నారు. మున్సిపాలిటీలోని రోడ్లు,డ్రైనేజీలు,ఇతర మౌలిక వసతులకు సంబంధించిన పనులను ఈ నిధులతో చేపడుతున్నామన్నారు. అలాగే టిడ్కో హౌసింగ్ లబ్ధిదారులకు ఇళ్లను అందించే కార్యక్రమం కూడా ముందుకు సాగుతోంది,దాదాపు ఇళ్ల నిర్మాణ పనులు పూర్తయ్యాయి,రోడ్లు,డ్రైనేజీ వంటి మౌలిక వసతుల పనులు పూర్తిచేసి లబ్ధిదారులకు ఇళ్లను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం,లబ్ధిదారులను అక్కడికి తీసుకెళ్లి టిడ్కోఇళ్లను చూపించి,వారికి భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. గత ఐదు సంవత్సరాల వైకాపా ప్రభుత్వ పాలనలో ఉయ్యూరులో టిడ్కోఇళ్లను పక్కన పెట్టడం, విద్యుత్ సమస్యలను పరిష్కరించకపోవడం వంటి అనేక సమస్యలు పేరుకుపోయాయన్నారు. ఉయ్యూరుకు నిరంతర విద్యుత్ సరఫరా కోసం అవసరమైన విద్యుత్ సబ్‌స్టేషన్‌కు నిధులు మంజూరైనా, గత ప్రభుత్వం పనులు పూర్తి చేయడంలో విఫలమైందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కో సమస్యను పరిష్కరిస్తూ అభివృద్ధి వైపు ఉయ్యూరును తీసుకువెళ్తున్నామని స్పష్టం చేశారు. అభివృద్ధి కార్యక్రమాలన్నింటినీ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో గ్రూపులు,వర్గ విభేదాలకు తావులేకుండా ఐక్యంగా పనిచేసి, తెలుగుదేశం పార్టీ, కూటమి అభ్యర్థులను అత్యధిక స్థానాల్లో గెలిపించేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.



టంగుటూరు ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్



# బసినేనిపల్లిలో ఘనంగా ఉచిత మెగా వైద్య శిబిరం

## ప్రారంభించిన ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్



సీతారామపురం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంకల్పంతో చేపట్టిన పి4 కార్యక్రమ స్ఫూర్తితో జనసేన నాయకులు డాక్టర్ బొగ్గవరపు శ్రీహర్ష ఆధ్వర్యంలో సీతారామపురం మండలం, బసినేనిపల్లి గ్రామంలోని హైస్కూల్ ప్రాంగణంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి వైద్య శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం శిబిరంలో ఏర్పాటు చేసిన వివిధ వైద్య విభాగాలను పరిశీలించి, వైద్య సేవలందిస్తున్న వైద్యులతో మాట్లాడి ప్రజలకు అందుతున్న సేవల వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు, వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన వైద్యం అందించడం ద్వారా అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చున్నారు. పి4 కార్యక్రమం లక్ష్యాలకు అనుగుణంగా సమాజంలోని ప్రతి వర్గానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ మెగా ఉచిత వైద్య శిబిరంలో స్త్రీల వైద్య విభాగం (గైనకాలజీ), దంత వైద్య విభాగం, నేత్ర వైద్య విభాగం (ఆప్తమాలజీ), జనరల్ మెడిసిన్, ఎముకలు, కీళ్ల వైద్య విభాగం (ఆర్థోపెడిక్స్), చిన్నపిల్లల వైద్య విభాగం (పీడియాట్రిక్స్) తదితర విభాగాల్లో ప్రత్యేక వైద్య సేవలు అందించారు. వైద్యులు డాశ్రీశ్రీక్రాంతి, డాక్టర్ హజరత్ కుమార్, డాక్టర్ నవీన్, డాక్టర్ కాసిఫా తదితరులు పాల్గొని గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు. అవసరమైన వారికి వ్యాధులపై



అవగాహన కల్పించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహారపు అలవాట్లు, ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన పలు సూచనలు అందించారు. అదేవిధంగా వైద్య శిబిరానికి హాజరైన ప్రజలకు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. వివిధ ఆరోగ్య సమస్యలకు సంబంధించి ప్రాథమిక పరీక్షలు నిర్వహించడంతో పాటు, అవసరమైన వారికి తదుపరి వైద్య చికిత్సపై కూడా తగిన సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# సమృద్ధిగా వర్షాల కోసం ప్రత్యేక హోమం

## పాల్గొన్న మంత్రి సవిత దంపతులు

పెనుకొండ (చైతన్యరథం): రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు తొలగి, సకాలంలో విస్తారంగా వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మ ప్రత్యేక హోమాన్ని నిర్వహించారు. పెనుకొండలోని తన నివాసంలో మంత్రి సవితమ్మ కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, హోమ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు, జలాశయాలు నిండాలని, పంటలకు అవసరమైన నీరు సమృద్ధిగా లభించాలని ఆమె ప్రార్థించారు. సకాలంలో విస్తారమైన వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, అన్నదాతలు సుఖసంతోషాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని మంత్రి సవితమ్మ ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజల సందర్భంగా ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కుటుంబ సభ్యులతో పాటు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# అన్నదాతలకు అండగా నిలవండి

## వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ సభ్యులకు వేమిరెడ్డి దంపతుల పిలుపు



కోవూరు (చైతన్యరథం): వ్యవసాయ మార్కెటింగ్ కమిటీలో పదవులు పొందడం గొప్ప విషయం కాదని, ఆ బాధ్యతలకు వంద శాతం న్యాయం చేసి రైతుల నోట, ప్రజల నోట మంచి పేరు తెచ్చుకోవడమే అసలైన గొప్ప విషయమని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం నార్తరాజుపాళెం మార్కెట్ యార్డు వద్ద నిర్వహించిన కోవూరు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ అభినందన సభలో ఎంపీ, ఎమ్మెల్యే పాల్గొని నూతన ఛైర్మన్, వైస్ ఛైర్మన్, సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కోవూరు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ బెజవాడ వంశీకృష్ణారెడ్డి గారితో పాటు వైస్ ఛైర్మన్, సభ్యులందరూ కలిసికట్టుగా పనిచేసి రైతాంగానికి సేవలు అందించాలని పిలుపునిచ్చారు. ప్రజలు ఆదరించారు కదా అని పదవిలో ఉండి పని చేయకుండా ఉండటం కుదరదని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ప్రజా ప్రతినిధులు, పదవుల్లో ఉన్నవారు నిత్యం ప్రజల్లోనే ఉండాలని, ప్రజల మధ్యకు వెళ్లినప్పుడే వారి అసలు సమస్యలు తెలుస్తాయని తెలిపారు. ఎంపీగా తాను పార్లమెంటు నియోజకవర్గంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలను పలుమార్లు సందర్శించానని, కొన్ని ప్రాంతాల్లో పదిసార్లు కూడా పర్యటించానని పేర్కొన్నారు. ప్రజలతో నిరంతరం మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే ప్రజా ప్రతినిధుల అసలైన బాధ్యత అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమకు ఎంపీగా, ఎమ్మెల్యేగా అవకాశం కల్పించారని, ఇప్పుడు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ పదవులు కూడా ఆయన ఆశీస్సులతోనే లభించాయని తెలిపారు. ఆ నమ్మకానికి తగినట్లుగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు. కోవూరు డెల్టా ప్రాంతం కావడంతో ఇక్కడ రైతులు అధిక సంఖ్యలో ఉన్నారని, అందువల్ల వ్యవసాయ మార్కెటింగ్ కమిటీపై మరింత బాధ్యత ఉందని ఎంపీ తెలిపారు. ఛైర్మన్, వైస్ ఛైర్మన్, సభ్యులంతా ఎలాంటి మనస్పర్ధలకు తావివ్వకుండా సమష్టిగా పనిచేయాలని సూచించారు. అదే సమయంలో రైతులు కూడా తమకు ఏ సమస్య వచ్చినా, ఏ అవసరం ఉన్నా వ్యవసాయ మార్కెటింగ్ కమిటీని ప్రశ్నించాలని, అడిగి తమకు అవసరమైన పనులు చేయించుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆశీస్సులతో బెజవాడ వంశీకృష్ణారెడ్డికి కోవూరు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్‌గా అవకాశం లభించిందని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. వైస్ ఛైర్మన్ పాటూరి రమేష్‌బాబుతో పాటు సభ్యులు ఉడత లక్ష్మి, దాసరి మురళి, బెజ్జం సునీత, చెరుకూరు హరిత, ఈదూరు చెన్నయ్య, పసుపులేటి నాగభూషణం, వేనుంబాక మాధవమ్మ, బెల్లంకొండ రాధ, షేక్ జిలాని బాషా, షేక్ మొబీన, సింగంశెట్టి లక్ష్మీరాజ్యం, పూసూరుపాటి ప్రసాద్, సింహాద్రి శోభిత అభినందనలు తెలిపారు. డెల్టా ప్రాంతమైన కోవూరులో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ పదవి రెండేళ్ల తర్వాత వచ్చిందని, ఎప్పుడు పదవి వచ్చినా రైతులకు సేవ చేయడమే తమ లక్ష్యమని అన్నారు. పదవులు లభించినందుకు పార్టీకి, నాయకులకు మంచి పేరు వచ్చేలా ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు. గతంలో కోవూరు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ పనితీరు ఎలా ఉండేదో అందరికీ తెలుసని, ఇకపై ఆ పరిస్థితి పునరావృతం కాకూడదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఎన్నికలకు ముందు చెప్పినట్లుగానే అవినీతి రహిత కోవూరును ప్రజలకు అందించడమే తమ బాధ్యత అని అన్నారు. వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ సభ్యులంతా నీతి, నిజాయితీతో పనిచేసి కోవూరు రైతులకు సేవ చేయాలని కోరారు.

వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ప్రమాణ స్వీకారం జరగకముందే పలువురు రైతులు తమకు డొంక రోడ్లు అవసరమని కోరారని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు తెలిపారు. గతంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్‌కు రైతుల కోసం డొంక రోడ్లు మంజూరు చేసే అధికారం ఉండేదని, గత ప్రభుత్వంలో నిబంధనల్లో మార్పులు జరిగాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, జిల్లా కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



అనంతపురము జిల్లా పార్టీ కార్యాలయంలో ఆదివారం పార్టీ జోనల్ ఇన్‌చార్జ్ రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డితో జిల్లా పార్టీ అధ్యక్షులు పూల నాగరాజు సమావేశమయ్యారు. సుపరిపాలనకు 2 ఏళ్ళు నమ్మకం అభివృద్ధిపై జిల్లాలో అన్ని నియోజకవర్గాలలో జరుగుతున్న తీరుపై సమీక్షించారు. అనంతరం పలు విషయాలపై చర్చించారు.

# పథకాలు ప్రతి పల్లెకూ చేరాలి

## ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేశ్ పిలుపు

సీతారామపురం (చైతన్యరథం): సీతారామపురం మండలం బసినేనిపల్లి గ్రామంలో నిర్వహించిన "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమంలో గౌరవ ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కాలనీలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరించి, వారి సమస్యలు, అవసరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అలాగే కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలిపారు. ముఖ్యంగా పేదలు, మహిళలు, రైతులు, వృద్ధులు, విద్యార్థులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల అమలుతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, "ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకోవడమే మా ప్రభుత్వ లక్ష్యం. సంక్షేమం ప్రతి అర్హుడికి అందాలి... అభివృద్ధి ప్రతి గ్రామానికి చేరాలి. ప్రతి కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం కావడానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు





### ఉత్తర అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో

# వాలీబాల్, త్రోబాల్ పోటీలు

**అమెరికా:** అమెరికాలోని చార్లెట్ వేదికగా తానా ఆధ్వర్యంలో జరిగిన వాలీబాల్, త్రోబాల్ టోర్నమెంట్ క్రీడా సంబరాలు అత్యంత ఉత్సాహంగా సాగాయి. ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా, స్థానిక నిర్వాహకుల సారథ్యంలో జరిగిన ఈ పోటీలకు ప్రవాస తెలుగు క్రీడాకారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు. హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్‌లలో క్రీడాకారులు అద్భుతమైన నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ తలపడిన తీరు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. విదేశాలలో స్థిరపడినప్పటికీ తెలుగు యువత, ప్రవాసులు ఇలాంటి క్రీడా వేడుకల ద్వారా శారీరక ఉత్సాహాన్ని పెంపొందించుకోవడంతో పాటు పరస్పరం కలుసుకునేందుకు చక్కటి వేదిక లభించిందని నిర్వాహకులు తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన జట్లకు నిర్వాహకులు ప్రత్యేక ట్రోఫీలు, జ్ఞాపికలను అందజేశారు.



# న్యూయార్క్‌లో పంజాబ్ యువకుడి దారుణహత్య

**❑ పిజ్జా డెలివరీ చేస్తుండగా ఘాతుకం ❑ విషాదంలో కుటుంబం**





**న్యూయార్క్:** అమెరికాలోని న్యూయార్క్ నగరంలో పిజ్జా డెలివరీ చేస్తూ పంజాబ్‌కు చెందిన 28 ఏళ్ల యువకుడు గురుదీప్ సింగ్ హత్యకు గురయ్యాడు. గుర్తుతెలియని వ్యక్తి జరిపిన కాల్పుల్లో అతడు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. ఈ విషాద ఘటనతో పంజాబ్‌లోని అతడి స్వగ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. కాల్పులకు అసలు కారణం ఏమిటన్న దాని గురించి న్యూయార్క్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పంజాబ్‌లోని కపుర్తలా జిల్లా జబ్బోవాల్ గ్రామానికి చెందిన గురుదీప్ సింగ్ సుమారు 13 ఏళ్ల క్రితం అప్పు చేసి అమెరికాకు వెళ్లాడు. కుటుంబాన్ని ఆదుకోవడంతో పాటు తల్లిదండ్రులకు మెరుగైన జీవితం అందించాలనే ఆశతో అమెరికాలో అడుగుపెట్టాడు. అమెరికాకు వెళ్లిన తర్వాత కూడా గురుదీప్ అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాడని కుటుంబ సభ్యులు చెప్పారు. కుటుంబ భవిష్యత్తు కోసం పగలు, రాత్రి కష్టపడి పనిచేసేవాడని అతడి తండ్రి తెలిపారు. గురుదీప్ న్యూయార్క్ నగరంలో పిజ్జా డెలివరీ చేస్తుండగా గుర్తుతెలియని వ్యక్తి అతడిపై కాల్పులు జరిపాడు. గురుదీప్ మరణవార్త విని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. గురుదీప్‌నకు తండ్రి ప్యారా లాల్, సోదరుడు ఉన్నారు. తమ కుమారుడి మృతదేహాన్ని వీలైనంత త్వరగా భారత్‌కు తీసుకురావడానికి ప్రభుత్వం సహాయం చేయాలని కుటుంబసభ్యులు కోరుతున్నారు. అలాగే గురుదీప్ హత్యకు కారణమైన వ్యక్తిని త్వరగా అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని అమెరికా అధికారులకు విజ్ఞప్తి చేశారు.




# సెప్టెంబర్ 13న 'అడాప్ట్ ఏ హైవే'

### తానా ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

**అమెరికా:** ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆధ్వర్యంలో అమెరికాలో వివిధ సామాజిక, సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా తానా మిడ్–అట్లాంటిక్ శాఖ అత్యంత ప్రతిష్టాత్మకంగా అడాప్ట్ ఎ హైవే కార్యక్రమాన్ని నిర్వహించనుంది. కేవలం పరిసరాలను శుభ్రపరచడమే కాకుండా, సమాజానికి తిరిగి ఎంతో కొంత సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సెప్టెంబర్ 13న ఆదివారం ఉదయం 9:00 గంటలకు ఈ క్లీనప్ డ్రైవ్ ప్రారంభం కానుంది. 6 వార్మ్ సండే వే, పెన్సిల్వేనియా రాష్ట్రం మెకానిక్స్‌బర్గ్, పీఏ 17050 ప్రాంతంలోని వుడ్స్ డ్రైవ్ వేదికగా కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలనుకునే వారు అధికారిక లింక్ Volunteer Registration Portal ద్వారా పేర్లు నమోదు చేసుకో వాలని నిర్వాహకులు కోరారు. సమాజ అభివృద్ధికి, అందమైన పరిసరాల నిర్వహణకు అందరూ కలిసికట్టుగా అడుగులేద్దాం అంటూ 'తానా మిడ్–అట్లాంటిక్' బృందం పిలుపునిచ్చింది.

# చైనాలో 10వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సు

**◆ అక్టోబర్ 24,25 తేదీల్లో షాంఘై వేదికగా నిర్వహణ**

**చైనా:** తెలుగు భాష, సాహిత్య వికాసమే ధ్యేయంగా వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా, షాంఘై తెలుగు సంఘం సంయుక్త ఆధ్వర్యంలో 10వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సు నిర్వహణకు సన్నాహాలు ముమ్మరంగా సాగుతున్నాయి. 'తెలుగు కమ్యూనిటీ ఈవెంట్' పేరిట 2026 అక్టోబర్ 24, 25 తేదీలలో (శనివారం, ఆదివారం) చైనాలోని షాంఘై నగరంలో ఉన్న నార్డ్ ఆంగ్లియా ఇంటర్నేషనల్ స్కూల్ వేదికగా ఈ సదస్సు అత్యంత వైభవంగా జరగనుంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన ప్రకటనను విడుదల చేశారు. ఈ ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సదస్సుకు మాజీ ఉపరాష్ట్రపతి, పద్మవిభూషణ్ ముప్పవరపు వెంకయ్యనాయుడు ముఖ్యఅతిథిగా విచ్చేయనున్నారు. అలాగే ఆహ్వానిత అతిథులుగా ప్రముఖ కవి, నటులు డాక్టర్ తనికెళ్ల భరణి, పద్మభూషణ్ డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ హాజరుకానున్నారు.

**తెలుగు వారి నుంచి విశేష స్పందన**


విశాఖపట్నానికి చెందిన లోక్ నాయక్ ఫౌండేషన్ సౌజన్యంతో జరుగుతున్న ఈ మహాసభకు హాంగ్ కాంగ్ తెలుగు సమాఖ్య, సింగపూర్‌కు చెందిన సాంస్కృతిక కళాసారథి, హైదరాబాద్‌కు చెందిన వంశీ ఆర్ట్స్ ఇంటర్నేషనల్, చైనాలోని పలు తెలుగు సంఘాలు తమ సంపూర్ణ సహకారాన్ని అందిస్తున్నాయి. చైనాలో నివసిస్తున్న తెలుగు రచయితలు, పండితులు, సాహితీవేత్తలు, భాషాభిమానులు ఒకే వేదికపై కలుసుకునేలా ఈ కార్యక్రమం రూపుదిద్దుకుంటోంది. చైనాలోని షాంఘై, బీజింగ్, షెన్‌జెన్, యివు, హాంగ్‌జౌ, గ్వాంగ్‌జౌ, సుజౌ నగరాల నుంచే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారి నుంచి విశేష స్పందన లభిస్తోంది. మలేషియా నుంచి డాక్టర్ అచ్చయ్య కుమార్ ఆధ్వర్యంలో 15 మంది ప్రతినిధుల బృందం, అమెరికా నుంచి 10 మందికి పైగా సాహితీవేత్తలు ఈ సదస్సులో పాల్గొనడం విశేషం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆసక్తిని దృష్టిలో ఉంచుకుని, ప్రత్యక్ష వేదికతో పాటు జూమ్ ద్వారా వర్చువల్ వేదికగానూ సదస్సును అనుసంధానించే అవకాశాన్ని పరిశీలిస్తున్నారు.

**విదేశీ ప్రతినిధులకు వీసా**

భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల నుంచి షాంఘై నగరానికి వచ్చే ప్రతినిధులు, వక్తలు తమ వీసా, విమాన ప్రయాణ ఏర్పాట్లను వ్యక్తిగతంగా స్థానిక ట్రావెల్ ఏజెంట్ల ద్వారానే చేసుకోవాల్సి ఉంటుంది. చైనా టూరిస్ట్ వీసా ప్రాసెసింగ్‌కు సుమారు 4 నుంచి 6 వారాల సమయం పట్టే అవకాశం ఉన్నందున 3 నెలల వ్యాలిడిటీతో వచ్చే ఈ వీసా కోసం ఆసక్తిగల ప్రతినిధులందరూ సెప్టెంబర్ మొదటి వారం లోపే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సహాయం కోసం హైదరాబాద్‌కు చెందిన ట్రావెల్ ఏజెంట్ ఖాజా +91 93932 70293ను సంప్రదించవచ్చని తెలిపారు.

**సదస్సు విజయవంతానికి కార్యనిర్వాహక వర్గం**

ఈ అంతర్జాతీయ సదస్సును విజయవంతం చేసేందుకు విస్తృత కార్యనిర్వాహక వర్గం ఏర్పాటైంది. గౌరవ సలహాదారుగా డాక్టర్ వంశీరామరాజు వ్యవహరిస్తున్నారు. వంగూరి చిట్టెన్‌రాజు (హ్యూస్టన్), మాధవరెడ్డి కొలన్ (షాంఘై), శాయి రాచకొండ (హ్యూస్టన్), భవాని వాసిరెడ్డి (షాంఘై), నాగ మల్లికార్జున్ (షాంఘై), వర్ణిక (షాంఘై), మౌనిక సుంకర (షాంఘై), జయరామ్ లావేటి (వుహాన్), బలదీప్ (బీజింగ్), మురళి (గ్వాంగ్‌జౌ–షెన్‌జెన్), రాధిక మంగిపూడి (ముంబై), రత్నకుమార్ (సింగపూర్), జయ పీసపాటి (హాంగ్‌కాంగ్), లలిత రాచకొండ (హ్యూస్టన్) తదితరులు నిర్వాహక కమిటీ సభ్యులుగా వ్యవహరిస్తున్నారు.



# క్రీడలు..డిజిటల్..గవర్నెన్స్‌కు ఊతం



న్యూఢిల్లీ: దేశీ డిజిటల్ మాధ్యమాలకు ఊపునిచ్చేలా 23 సూత్రాల కార్యక్రమాన్ని(రోడ్ మ్యాప్) ప్రధాని మోదీ సిద్ధం చేశారు. 2036లో భారత్‌లో జరిగే ఒలింపిక్స్ లక్ష్యంగా రాబోయే పదేళ్ల కాలానికి కార్య ప్రణాళికను ఆమోదించారు. వికసిత్ భారత్-2047 లక్ష్యసాధనలో యువత, పాఠశాలలు, వ్యవస్థలు.. చివరకు సీనియర్ సిటిజన్లను కూడా భాగం చేస్తూ, దానిని ఓ జన బాహుళ్య కార్యక్రమంగా మార్చాలని ప్రధాని ఆశిస్తున్నారు. 23 సూత్రాల కార్యక్రమంలో ఈ అంశాలను, లక్ష్యాలను పొందుపరిచారు. దీనిపై ఓ జాతీయ న్యూస్ చానల్ కథనం ప్రసారం చేసింది. దానిని అనుసరించి.. అన్ని విభాగాల కార్యదర్శులతో గత నెల ప్రధాని మోదీ సమావేశమయ్యారు. దీనికి కొనసాగింపుగా 23 సూత్రాల కార్యక్రమంపై కార్యదర్శులకు క్యాబినెట్ కార్యదర్శి లేఖ రాశారు.

**ఆటలకు అగ్ర తాంబూలం**

క్రీడలకు దేశంలో పెరిగిన ఆదరణను ప్రభుత్వం గుర్తించింది. విద్యార్థులను స్కూలు, కాలేజీ స్థాయిలో యువజనులను పట్టణాలు, గ్రామాల స్థాయిలో సమీకరించి ఆటలు ఆడించి వారిలోని విశేష ప్రతిభను బయటకు తీసుకురావాలని నిర్ణయించింది. 2036 ఒలింపిక్స్ లక్ష్యంగా దేశ యువతను కదిలించాలని సంకల్పించింది.

**డిజిటల్‌కు ఊతం**

దేశీ డిజిటల్ విధానాలను ప్రోత్సహించాలని మంత్రిత్వ శాఖలు, విభాగాలను కేంద్ర ప్రభుత్వం కోరింది. దీనికోసం జోహో, స్వామ్, అరట్టయి తదితర డాక్యుమెంట్ సంబంధిత ప్లాట్‌ఫ్లామ్‌ల ద్వారా మన ఏఐ, మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌లు తమ డేటా సెక్యూరిటీని మెరుగు పరుచుకోవాలని సూచించింది.

**◆ వికసిత్ భారత్ 2047 కోసం 23 సూత్రాల కార్యక్రమం రెడీ**

**గోడలు లేని పాలన**

కార్యదర్శులతో జరిపిన సమావేశంలో ప్రధాని మోదీ, వారికి రాసిన లేఖలో క్యాబినెట్ కార్యదర్శి ఒకే విషయం నొక్కి చెప్పారు. పనిచేస్తున్న విభాగాల ప్రయో జనాలను కాదు.. ప్రజల ప్రయోజనాలను ప్రధానంగా పట్టించుకోవాలంటూ ప్రభుత్వ యంత్రాంగ పరంగా సందేశం అందించారు. ఇంకా వ్యవసాయ విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.




## ఒడిశా సమీపంలో కార్గో నౌక మునక

ఒడిశా: పనామా జెండాతో ప్రయాణిస్తున్న కార్గో నౌక బంగాళాఖాతంలో మునిగిపోయింది. ఒడిశాలోని పారాదీప్ తీరానికి సుమారు 240 నాటికల్ మైళ్ల దూరంలో శనివారం ఈ ప్రమాదం జరిగింది. నౌకలో మొత్తం 24 మంది సిబ్బంది ఉన్నారు. ప్రమాదం సమాచారం అందిన వెంటనే భారత కోస్ట్ గార్డ్, నేవీ సంయుక్తంగా గాలింపు, సహాయక చర్యలు చేపట్టాయి. ఇప్పటి వరకు ఇద్దరిని సముద్రంలో నుంచి రక్షించినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన వారి కోసం గాలింపు కొనసాగుతోంది. ఎంవీ ఓషన్ విన్నర్ అనే ఈ నౌక ఆగస్టు 20న రాత్రి సుమారు 10.42 గంటలకు పారాదీప్ నుంచి బయలుదేరింది. ఒడిశా నుంచి సింగపూర్‌కు వెళుతున్న ఈ నౌకలో 72,100 మెట్రిక్ టన్నుల ఇనుప ఖనిజం ఉన్నట్లు అధికారులు తెలిపారు. నౌకలో ఉన్న 24 మంది సిబ్బందిలో 20 మంది చైనా, ముగ్గురు మయన్మార్, ఒకరు బంగ్లాదేశ్‌కు చెందిన వారు ఉన్నారు. ఆగస్టు 22న ఉదయం 11.48 గంటలకు ఎంవీ ఓషన్ విన్నర్‌తో సంబంధాలు తెగిపోయినట్లు శ్రీ విజయపురంలోని సముద్ర రక్షణ సమన్వయ కేంద్రానికి సమాచారం అందింది. నౌక మునిగినట్లు నిర్ధారణ కావడంతో భారత కోస్ట్ గార్డ్, నేవీ సంయుక్తంగా భారీ రక్షణ చర్యలు చేపట్టాయి. సముద్రంలో లైఫ్ రాఫ్టుల నుంచి ఇద్దరు సిబ్బందిని రక్షించారు. మిగిలిన సిబ్బంది కోసం గాలింపు కొనసాగుతోంది.

# ఒకరోజు ముందే తల్లి వీడియో

**◆ఐఫోన్ వివాదంతో కుటుంబంలో ముగ్గురి మృతి**






మహారాష్ట్ర: ఐఫోన్ ఈఎమ్ఐ వివాదం కారణంగా మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీ నగర్‌లో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ప్రాణాలు కోల్పోయిన ఘటనకు సంబంధించి పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. పోలీసుల దర్యాప్తులో పలు సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కునాల్ తల్లి సంగీత, తండ్రి మురళీధర్ ఆరు సంవత్సరాల క్రితం మనస్పర్థల కారణంగా విడిపోయారు. అప్పటి నుంచి వేరుగా జీవిస్తున్నారు. విషాదం చోటు చేసుకోవడా నికి ఒకరోజు ముందు కునాల్ తల్లి సంగీత బంధాలపై తన యూట్యూబ్ ఛానల్‌లో వీడియో పెట్టింది. గురువారం పోస్ట్ చేసిన ఆ వీడియోలో సంగీత ఏమందంటే.. 'మీ ప్రేమకు విలువ ఇవ్వని వ్యక్తి కోసం ఏదైనా చేస్తామనటంలో అర్థం లేదు. మీ ప్రేమను, మిమ్మల్ని గౌరవించే వ్యక్తి కోసం మీ జీవితాన్ని అంకితం చేయడానికి సిద్ధంగా ఉండండి. మీ ప్రేమను, మిమ్మల్ని, మీ త్యాగాలను గుర్తించని వ్యక్తి కోసం ఏమి చేసినా వృధానే. చపాతీని రెండు వైపులా కాల్చినపుడే తినడానికి రుచిగా ఉంటుంది. అలాగే, బంధం కూడా రెండు వైపుల నుంచి ఉండాలి. ఇద్దరూ బంధానికి విలువ ఇస్తే.. ఆ బంధంలో ఉండండి. ఒకరు విలువ ఇచ్చి.. మరొకరు విలువ ఇవ్వకపోతే అలాంటి బంధంలో కొనసాగటం వృధా. అలాంటి బంధం నుంచి దూరంగా రావటం ఉత్తమం' అని రాసుకొచ్చింది.



## జెన్‌జీ కోసం బీజేపీ ప్రత్యేక టీం

### బృందంలో నబిన్, స్మృతీ ఇరానీ, తావ్డే

న్యూఢిల్లీ: యువతను ఆకర్షించేందుకు తాము రూపొందిస్తున్న జెన్‌జీ ప్రచార కార్యక్రమానికి నాయకత్వం వహించడానికి ప్రత్యేక టీంను బీజేపీ నియమించింది. ప్రత్యక్షంగా, ఆన్‌లైన్‌లో యువతతో సంబంధాలను బలోపేతం చేసుకోవాలని ప్రధాని మోదీ ఇటీవల తన మంత్రివర్గానికి సూచించిన నేపథ్యంలో ఈ ప్రత్యేక బృందం ఏర్పాటైంది. ఈ బృందంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, జాతీయ ప్రధాన కార్యదర్శులు స్మృతీ ఇరానీ, వినోద్ తావ్డే, గుజరాత్ మంత్రి హర్ష్ సంఘ్వీ, ఛత్తీసగఢ్ మంత్రి ఓపీ చౌధరితో పాటు పలువురు నేతలు ఉన్నారు. ఇటీవల కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆందోళనల తర్వాత యువతరంపై బీజేపీ అగ్రనాయకత్వం దృష్టి పెట్టింది. వారితో మరింత మమేకం అయ్యే ప్రయత్నాల్లో భాగంగా జెన్‌జీ కోసం కాషాయ పార్టీ ప్రత్యేక కార్యక్రమాలు త్వరలో ప్రారంభించనుంది. యువ ఓటర్లను ఆకర్షించేందుకు రాహుల్ గాంధీ నేతృత్వంలో ఛత్రోం కి గూంజ్ (విద్యార్థుల ప్రతిధ్వని) పేరుతో ప్రతిపక్షాలు పలు రాష్ట్రాల్లో కార్యక్రమాలు మొదలుపెట్టాయి. దీంతో బీజేపీ కూడా యువతను ఆకర్షించే కార్యక్రమాలకు శ్రీకారం చుడుతోంది. ఈ కార్యక్రమాల ద్వారా జెన్‌జీ ఆకాంక్షలను తెలుసుకోనుంది. అలాగే బీజేపీ నేతలతో యువత నేరుగా మాట్లాడేందుకు ప్రత్యేక వేదికలను ఏర్పాటు చేయనుంది.



## డ్రగ్స్ కేసులో ప్రముఖ బాలీవుడ్ నటుడు అరెస్ట్

ముంబై: డ్రగ్స్ కేసులో బాలీవుడ్ నటుడు రోహుల్లా మెహదీ అరెస్ట్ అయ్యారు. ఆయన వద్ద నుంచి సుమారు రూ.5.60 లక్షల విలువైన 28 గ్రాముల ఎండీ డ్రగ్స్‌ను ముంబై పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు స్నాప్‌చాట్, వాట్సాప్ ద్వారా ముంబైలో ఓ పెద్ద డ్రగ్స్ నెట్‌వర్క్ నడుస్తోందన్న సమాచారంతో పక్కా ప్లాన్ వేశారు. ఓ పోలీసు అధికారి కస్టమర్‌లా మారి డ్రగ్స్ డీలర్లను సంప్రదించాడు. కాసిఫ్ అనే వ్యక్తి దహిసర్ చెక్ నాకా సమీపంలోని ఠాకూర్ మాల్ వద్దకు 28 గ్రాముల ఎండీ డ్రగ్స్ డెలివరీ చేయడానికి రాగా పోలీసులు అతడిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ డ్రగ్స్ వ్యవహారంలో నటుడు రోహుల్లా మెహదీ ప్రమేయం ఉందని చెప్పాడు. కాసిఫ్ ఇచ్చిన సమాచారంతో క్రైమ్ బ్రాంచ్ పోలీసులు ముంబై మలద్‌లోని షూటింగ్‌లో ఉన్న రోహుల్లా మెహదీని అరెస్ట్ చేశారు. మెహదీని కోర్టులో హాజరు పరచగా.. న్యాయస్థానం అతడికి 5 రోజుల పోలీస్ కస్టడీ విధించింది.

# మహిళను చంపి శరీర భాగాలతో బిర్యానీ!

**◆ కేసును ఛేదించిన చెన్నై పోలీసులు**



చెన్నై: చెన్నైలో ఓ దారుణ ఘటన చోటు చేసుకుంది. ఓ మహిళను చంపి శరీర భాగాలతో బిర్యానీ వండారు. ఈనెల 5న తమిళనాడు ఎక్స్‌ప్రెస్ రైలులో ఓ సూట్‌కేసులో మానవ శరీర భాగాలు లభించిన కేసును చెన్నై పోలీసులు ఛేదించే క్రమంలో ఈ ఘోరం వెలుగులోకి వచ్చింది. ఆగస్టు 5న చెన్నై నుంచి ఢిల్లీ బయలుదేరిన తమిళనాడు ఎక్స్‌ప్రెస్ రైలు ఆగ్రాకు చేరుకుంది. ఓ జనరల్ కంపార్ట్‌మెంట్‌లో తీవ్ర దుర్వాసన వస్తుండటంతో ప్రయాణికులు అక్కడి రైల్వే పోలీసులకు సమాచారమిచ్చారు. వారు బోగీలో తనిఖీలు నిర్వహించి ఓ ఎరుపు రంగు సూట్‌కేస్ నుంచి దుర్వాసన రావడాన్ని గుర్తించారు. ఆ సూట్‌కేస్‌ను తెరచి చూడగా అందులో మానవ శరీర భాగాలు కనిపించాయి. కేసు నమోదు చేసిన పోలీసులు.. ఆ సూట్‌కేస్ చెన్నై నుంచి వచ్చినట్లు తేల్చారు. వెంటనే యూపీ పోలీసులు.. తమిళనాడు రైల్వే పోలీసులకు సమాచారమిచ్చారు. వారు చెన్నై పోలీసుల సహకారంతో రైల్వే స్టేషన్‌తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లోని 350కి పైగా సీసీటీవీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించారు. రెడ్ కలర్ సూట్‌కేస్‌తో వచ్చిన ఓ పురుషుడు, మహిళ తమిళనాడు ఎక్స్‌ప్రెస్ రైలులో దాన్ని బోగీలో ఉంచి వెళ్లినట్టు పోలీసులు గుర్తించారు. ఆ తర్వాత నిందితులిద్దరూ లోకల్ ట్రైన్‌లో గూడువాంజేరి చేరుకున్నారు. వారు నివాస ముండే ఇంటిని గుర్తించిన పోలీసులు.. అక్కడికి చేరుకున్నారు. అక్కడ ఒడిశాకు చెందిన మాణిక్ ఉత్తిన్ లస్కర్.. అతని భార్య భాగమతి మాజిక్‌తో ఉంటున్నాడని, వారితో పాటు హయాత్ నిషా అనే మహిళా ఉంటుందని స్థానికులు తెలిపారు. దీంతో హత్యకు గురైంది నిషాగా పోలీసులు గుర్తించారు.

పోలీసులు లస్కర్ ఇంటి తలుపులు పగులగొట్టి లోపలికి వెళ్లి పరిశీలించారు. అక్కడ ఓ బిర్యానీ పాత్రలో రైస్‌తో పాటు మానవ శరీరం ముక్కలు కనిపించడంతో పోలీసులు కంగుతిన్నారు. అంతేకాక ఇల్లంతా రక్తపు మరకలను గుర్తించారు. బిర్యానీ పాత్రను స్వాధీనం చేసుకుని చెంగల్పట్టు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మరోవైపు హత్యకు గురైన మహిళ తల కోసం పోలీసులు గాలిస్తున్నారు. లస్కర్ దంపతులు తనకు తమ్ముడు, మరదలు అవుతారని నిషా తమకు స్థానికులు చెప్పినట్లు పోలీసులు తెలిపారు. మహిళను హత్య చేయడానికి గల కారణాలను తెలుసుకు నేందుకు పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ కేసును ఛేదించేందుకు పోలీసులు రెండు బృందాలుగా ఏర్పడి నిందితుల కోసం తీవ్రంగా గాలిస్తున్నారు.



# పాక్‌కు తుర్కియే డ్రోన్స్ సరఫరా?



**❑ మిలటరీ విమానాలపై సందేహాలు**

తుర్కియే: గత కొన్ని రోజులుగా తుర్కియే దేశ మిలిటరీ విమానాలు పాక్‌కు రాకపోకలు సాగిస్తుండటం పలు సందేహాలు లేవనెత్తుతోంది. తుర్కియే పాక్‌కు డ్రోన్స్‌ను సరఫరా చేస్తోందా? అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గత 60 గంటల్లో పలు తుర్కియే మిలిటరీ విమానాలు రావల్పిండికి సమీపంలోని నూర్ ఖాన్ ఎయిర్‌బేస్‌కు, కరాచీలోని మస్రూర్ ఖాన్ ఎయిర్‌బేస్‌కు వచ్చి వెళ్లాయి. ముఖ్యంగా రవాణాకు ఉపయోగించే సీ-130 హర్క్యులీస్ విమానాలు ఈ రాకపోకలు సాగించాయి. అయితే, ఇవి సాధారణమైన రాకపోకలు కావని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. డ్రోన్స్, ఇతర గగనతల రక్షణ వ్యవస్థలను తుర్కియే పాక్‌కు పంపించి ఉండొచ్చని సమాచారం. పాక్ తన వైమానిక దళాన్ని ఆధునికీకరించేందుకు ప్రయత్నిస్తోంది. అధిక సంఖ్యలో డ్రోన్స్, ఇతర ఆయుధాలను సమకూర్చుకుంటోంది. ఇప్పటివరకూ తుర్కియే పాక్‌కు బైరక్తార్ టీబీ2 డ్రోన్స్‌ను సరఫరా చేస్తూ వచ్చింది. మధ్యశ్రేణి ఎత్తున ప్రయాణించే ఈ డ్రోన్స్ టాక్టికల్ దాడులకు వినియోగిస్తారు. ఈ డ్రోన్స్‌తో ఉక్రెయిన్ రష్యాను టార్గెట్ చేసింది. రష్యా ఆర్టిలరీ, నౌక దళాలను ధ్వంసం చేసింది. డ్రోన్స్‌తో పాటు హెచ్‌క్యూ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను పాక్‌కు సరఫరా చేసి ఉండవచ్చన్న అనుమానం వ్యక్తం అవుతోంది. ఇదే నిజమైతే పాక్ డ్రోన్ దాడుల సామర్థ్యాలు భారీగా పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు. దేశం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా కూడా పాక్ తన డ్రోన్‌లను సమకూర్చుకునేందుకు తొలి ప్రాధాన్యం ఇస్తోంది. తుర్కియే, సౌదీ అరేబియాలతో కుదిరిన రక్షణ రంగ సహకార ఒప్పందంలో భాగంగా పాక్ ఈ అత్యాధునిక ఆయుధాలను సమకూర్చుకుంటోంది.

# అమెరికాలో భారత వ్యాపారి హత్య

**- నిందితుడి చిత్రాలు విడుదల**

**-పోలీసుల ముమ్మర గాలింపు**

అమెరికా: భారతీయ వ్యాపారి సురేశ్ పటేల్‌ను హత్య చేసిన దోపిడీ దొంగ కోసం అమెరికా పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సిటీ ఆఫ్ జాక్సన్ పోలీసులు నిందితుడి చిత్రాలను సోషల్ మీడియాలో విడుదల చేశారు. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను పంచుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గుజరాత్‌లోని మెహసానా జిల్లా ఆఖాజ్ గ్రామానికి చెందిన సురేశ్ పర్సోత్తమ్‌దాస్ పటేల్ (56) ఆగస్టు 20వ తేదీ రాత్రి జరిగిన దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయారు. సురేశ్ దాదాపు 30 ఏళ్లుగా అమెరికాలోని చికాగోలో నివసిస్తున్నారు. ఈ దారుణం జరగడానికి ఒక వారం ముందే ఆయన జాక్సన్ నగరంలో 'రిడ్జ్‌క్రెస్ట్ సెల్లార్స్' పేరుతో కొత్త వైన్ షాపును ప్రారంభించారు. 20వ తేదీ రాత్రి 9 గంటల సమయంలో మాస్క్



ధరించిన వ్యక్తి దుకాణంలోకి చొరబడ్డాడు. ఆయుధాన్ని చూపిస్తూ డబ్బులు ఇవ్వాలని క్యాషియర్‌ను బెదిరించాడు. క్యాషియర్ నుంచి డబ్బులు తీసుకున్న తర్వాత, సురేశ్ పటేల్‌పై పలుమార్లు కాల్పులు జరిపి పారిపోయాడు. కాల్పులు జరిగిన సమయంలో సురేశ్ పటేల్ పక్కన ఆయన కుమార్తె నిలబడి ఉంది. ఆమె కళ్ల ముందే సురేశ్ ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనలో ఆమెకు ఎలాంటి గాయాలు కాలేదు. కాల్పుల సమయంలో చోటు చేసుకున్న గందరగోళం కారణంగా అక్కడ పనిచేస్తున్న 70 ఏళ్ల మహిళా ఉద్యోగి కిందపడిపోవడంతో ఆమె మణికట్టు విరిగింది. సీసీటీవీలో ఇందుకు సంబంధించిన దృశ్యాలు రికార్డు అయ్యాయి. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సీసీటీవీలో రికార్డైన నిందితుడి దృశ్యాలను సోషల్ మీడియాలో షేర్ చేశారు.

## ఇప్పుడు ఎన్నికలు నిర్వహిస్తే

# మా దేశం ముక్కలే: జెలెన్‌స్కీ




ఉక్రెయిన్: ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్నికలు నిర్వహిస్తే తమ దేశం ముక్కలైపోతుందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ హెచ్చరించారు. ఎన్నికలు నిర్వహించాలన్న మాజీ రక్షణ శాఖ మంత్రి సూచనను తోసిపుచ్చారు. 'ఈ యుద్ధ సమయంలో ఎన్నికలు నిర్వహించడం చాలా రిస్క్‌తో కూడుకున్న విషయం. ఈ పరిస్థితుల్లో ఎన్నికలంటే సునామీనే.. దేశం ముక్కలైపోతుంది. దేశాన్ని నాశనం చేయాలనుకుంటే ఎన్నికలకు వెళ్లొచ్చు' అని జెలెన్‌స్కీ హెచ్చరించారు. రష్యాతో యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుతం ఉక్రెయిన్‌లో మార్షల్ లా అమలవుతోంది. ఇందులో భాగంగా ఎన్నికల నిర్వహణను సస్పెండ్ చేశారు. ఈ నిర్ణయానికి ప్రజలు కూడా మద్దతు ఇస్తున్నారు.

ఇటీవల రక్షణ మంత్రి మిఖైలో ఫెడరోవ్‌ను జెలెన్‌స్కీ తొలగించడం ఉక్రెయిన్‌లో కలకలానికి దారి తీసింది. వందల మంది సామాన్య ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసన తెలిపారు. ఈ క్రమంలో మాజీ మంత్రి ఫెడరోవ్ ఎవ్వరూ ఊహించని విధంగా ఎన్నికల అంశాన్ని తెరపైకి తెచ్చారు. అయితే, ఇందుకు కావాల్సిన ప్రణాళికను మాత్రం ఆయన వెల్లడించలేదు. ఈ వ్యాఖ్యలు ఆయన మద్దతుదారులకు కూడా రుచించలేదన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో ఆదివారం జరిగిన పత్రికా సమావేశంలో జెలెన్‌స్కీ ఫెడరోవ్‌పై విమర్శలు గుప్పించారు. 'ఆయన తప్పుడు మార్గంలో వెళుతున్నట్టు ఉంది. లేదా ఎవరైనా ఆయనను తప్పుదారి పట్టిస్తున్నారేమో' అని జెలెన్‌స్కీ అన్నారు. యుద్ధం విషయంలో మిలిటరీ అనుసరిస్తున్న వైఖరిని మాజీ మంత్రి ఫెడరోవ్ తప్పుబట్టడం తాజా వివాదానికి నాంది పలికింది. మొదట్లో సామాన్య ప్రజలు అనేక మంది ఫెడరోవ్‌కు మద్దతుగా నిలిచారు. జెలెన్‌స్కీ మాత్రం ఆర్మీని అవమానించవద్దని అన్నారు. అయితే ప్రజలకు నిరసన తెలిపే హక్కు ఎప్పటికీ ఉంటుందని అన్నారు. 'సామాన్య ప్రజానీకానికి, సాయుధ దళాలకు మధ్య ఎడం పెరగకూడదని నేను నమ్ముతాను' అని కూడా జెలెన్‌స్కీ అన్నారు. ఉక్రెయిన్ మిలిటరీ, నాయకత్వ తీరుతెన్నులను ఆధునికీకరించాలని ఫెడరోవ్ పట్టుబట్టారు. కానీ మిలిటరీ నాయకత్వం ఈ సూచనను తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ వివాదంతో చివరకు ఫెడరోవ్ తన పదవిని పోగొట్టుకోవాల్సి వచ్చింది.

## అమెరికా కొత్త భూభాగం: మ్యాప్ షేర్ చేసిన ట్రంప్

అమెరికా: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి హర్మూజ్ జలసంధిపై సంచలన పోస్ట్ చేశారు. ఇరాన్‌తో యుద్ధం కొనసాగుతున్న వేళ.. కీలక హోర్ముజ్ జలసంధికి సంబంధించిన ఓ మ్యాప్‌ను షేర్ చేశారు. హోర్ముజ్ జలసంధిని 'కొత్త అమెరికా భూభాగం'గా పేర్కొంటూ రూపొందించిన మ్యాప్‌ను ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో మళ్లీ పోస్ట్ చేశారు. ఆగస్టు 18న ఇదే మ్యాప్‌ను తొలిసారి పంచుకున్న ట్రంప్.. తాజాగా మరోసారి దానిని పోస్ట్ చేయడం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది.




**ఆపరేషన్ సిందూర్‌లో ధ్వంసమైన**

# ఉగ్రవాద కేంద్రం మళ్లీ పునరుద్ధరణ





పాకిస్తాన్: భారత్ దాడుల్లో ధ్వంసమైన బహావల్‌పూర్ కేంద్రాన్ని ఉగ్ర సంస్థ జైష్ ఏ మహ్మద్ పూర్తిస్థాయిలో పునరుద్ధరించింది. గతేడాది మే నెలలో ఈ కేంద్రాన్ని భారత్ ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా ధ్వంసం చేసింది. పంజాబ్ ప్రావిన్స్‌లో ఈ కేంద్రం ఉంది. కొత్త మార్బుల్స్, పెయింట్, ప్లాస్టర్ వంటి వాటితో కేంద్రాన్ని పూర్తిస్థాయిలో జైష్ ఏ మహ్మద్ పునరుద్ధరించింది. భారత్ దాడుల్లో ఈ కేంద్రం పైకప్పులో పెద్ద రంధ్రం పడిన విషయం తెలిసిందే. ఈ కేంద్ర ప్రాంగణంలోని ఇతర కట్టడాలు కూడా దెబ్బతిన్నాయి. నాటి దాడి తాలూకు అనవాళ్లు ఏవీ కనిపించకుండా కేంద్రాన్ని పునరుద్ధరించారు. ఇందుకోసం పాక్ ప్రభుత్వ వర్గాలే సుమారు రూ.25 కోట్ల (పాక్ కరెన్సీ)ను సమకూర్చాయని నిఘా వర్గాలు చెప్పాయి. ఇందులో సెంట్రల్ హాల్ పునరుద్ధరణకే రూ.11 కోట్లు ఖర్చయినట్టు తెలుస్తోంది. గతేడాది జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం దాడిలో 26 మందిని ఉగ్రవాదులు బలితీసుకున్నారు. ఇందుకు ప్రతీకారంగా పాక్‌లోని ఉగ్రవాదుల ఆటకట్టించేందుకు భారత్ ఆపరేషన్ సిందూర్ ప్రయోగించింది. అంతర్జాతీయ సరిహద్దుకు 100 కిలోమీటర్ల దూరంలో ఈ కేంద్రం ఉంది. ఉగ్రవాదంలోకి కొత్త వారిని చేర్చుకోవడం, వారికి శిక్ష వంటి కార్యక్రమాలు ఇక్కడ జరుగుతుంటాయి. ఈ కేంద్రంలో అనేక భారత వ్యతిరేక కార్యక్రమాలకు ప్రణాళికలు రూపుదిద్దుకుంటూ ఉంటాయి. 2001 నాటి పార్లమెంటు దాడి, 2016లో పఠాన్‌కోట్ ఎయిర్‌బేస్‌పై దాడి, 2019 పుల్వామా ఆత్మాహుతి దాడికి మూలాలు బహావల్‌పూర్ కేంద్రంలో ఉన్నాయి. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా ఈ క్యాంపుపై జరిగిన దాడిలో జైషే వ్యవస్థాపకుడు మసూద్ అజర్ బంధుగణంలో సుమారు 10 మంది వరకూ మరణించారు. జైష్‌పై పాక్ 2002లోనే నిషేధం విధించినా ఉగ్రవాదులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందుతూనే ఉన్నాయి.





# పడిక్కల్ సూపర్ సెంచరీ

## శ్రీలంకతో రెండో టెస్టులో తొలిరోజు భారత్ 300/5

కొలంబో వేదికగా జరుగుతున్న శ్రీలంక-భారత్ మధ్య రెండో టెస్టు తొలి రోజు ఆట ముగిసింది. ఆట ముగిసే సమయానికి భారత్ 5 వికెట్లు కోల్పోయి 300 పరుగులు చేసింది. దేవదత్ పడిక్కల్(117) సూపర్ సెంచరీ బాదాడు. వరుసగా రెండు టెస్టుల్లో సెంచరీ చేసి రికార్డు సృష్టించాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(50) హాఫ్ సెంచరీ చేశాడు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి క్రీజులో ధ్రువ్ జురెల్(7), సారాంశ్ జైన్(4) ఉన్నారు. ఓపెనర్లు యశస్వి జైస్వాల్ (45), కేఎల్ రాహుల్(18) పరుగులు చేశారు. దేవదత్ పడిక్కల్, గిల్ కలిసి మూడో వికెట్‌కు 120 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. వికెట్ కీపర్, బ్యాటర్ రిషభ్ పంత్(3) పరుగులు చేసి గాయం కారణంగా మైదానాన్ని వీడాడు. తిరిగి మళ్లీ బరిలోకి దిగుతాడా? లేదా? అనే విషయంపై స్పష్టత లేదు. రవీంద్ర జడేజా(43) కూడా క్రీజులో ఉన్నంత సేపు క్రాంప్స్ కారణంగా తీవ్ర ఇబ్బందులు పడ్డాడు. పోరాడుతూనే



ఆడి ఆఖరికి ఫెర్నాండో బౌలింగ్‌లో ఔటయ్యాడు. మరోవైపు శ్రీలంక బౌలర్లలో అసిత ఫెర్నాండో 3, లాహిరు కుమార, కేషారా నువాంత తలొక వికెట్ పడగొట్టారు.

# బంగ్లాపై ఆసీస్ ఘన విజయం

ఆస్ట్రేలియాతో రెండో టెస్టులో ఇన్నింగ్స్ 51 పరుగుల తేడాతో ఘోర ఓటమి ఎదురైనా.. బంగ్లాదేశ్‌కు మాత్రం అరుదైన గౌరవం దక్కింది. తాజాగా విడుదలైన ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో బంగ్లాదేశ్ మూడు స్థానాలు ఎగబాకి ఆరో స్థానానికి చేరుకుంది. టెస్ట్ ర్యాంకింగ్స్ చరిత్రలో బంగ్లా జట్టు 9వ స్థానం కంటే పైకి రావడం ఇదే తొలిసారి. బంగ్లాదేశ్ ఖాతాలో ప్రస్తుతం 78 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. వెస్టిండీస్, పాకిస్థాన్, శ్రీలంకను వెనక్కి నెట్టి ఆరో స్థానానికి చేరుకోవడం విశేషం. ఐసీసీ ర్యాంకింగ్స్‌లో 126 పాయింట్లతో ఆస్ట్రేలియా అగ్రస్థానంలోనే కొనసాగుతోంది. సౌతాఫ్రికా(119), న్యూజిలాండ్ (106), భారత్(104), ఇంగ్లండ్(99) ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.



**ఆసీస్‌లో మరిన్ని టెస్టులు ఆడాలి..**

ఈ ఘనతపై బంగ్లాదేశ్ టెస్ట్ కెప్టెన్ నజ్ముల్ హొస్సేన్ శాంటో స్పందించాడు. 'టెస్ట్ ర్యాంకింగ్స్‌లో ఆరో స్థానానికి చేరుకోవడం భారీ విజయమే. అయితే ఆస్ట్రేలియాతో రెండో టెస్టులో మేం మరింత మెరుగ్గా ఆడి ఉంటే ఇంకా బాగుండేది' అని శాంటో పేర్కొన్నాడు. ఆస్ట్రేలియాతో ఇటీవల ముగిసిన రెండు టెస్టుల సిరీస్‌ను బంగ్లాదేశ్ 1-1తో సమం చేసింది. అయితే ఆస్ట్రేలియా గడ్డపై బంగ్లాదేశ్ టెస్ట్ సిరీస్ ఆడటం 23 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి. '23 ఏళ్ల తర్వాత మేం ఇక్కడికి వచ్చాం. ఇలాంటి పరిస్థితుల్లో, ఇలాంటి నాణ్యమైన జట్టుపై ఆడటం అంత సులభం కాదు. మేం తరచూ ఇక్కడికి వస్తే ఆటగాళ్లకు ఇక్కడి పరిస్థితులపై అవగాహన వస్తుంది. అనుభవం పెరుగుతుంది. 23 లేదా 25 ఏళ్ల తర్వాత కాకుండా ఇలాంటి పరిస్థితుల్లో తరచూ ఆడాలని కోరుకుంటున్నాం' అని శాంటో చెప్పాడు. టెస్టులతో పాటు వన్డేలు, టీ20ల కోసం కూడా బంగ్లాదేశ్‌కు ఆస్ట్రేలియా పర్యటనలు చాలా అరుదు. బంగ్లాదేశ్ చివరిసారిగా 2008లో ఆస్ట్రేలియాలో వన్డే సిరీస్ ఆడింది. ఇప్పటివరకు ఆస్ట్రేలియాలో టీ20 అంతర్జాతీయ సిరీస్ కూడా ఆడలేదు.



## జ్యోతికి కాంస్యం

భువనేశ్వర్: వరల్డ్ అథ్లెటిక్స్ కాంటినెంటల్ టూర్ సిల్వర్ లెవెల్ మీట్‌లో తెలుగమ్మాయి జ్యోతి యర్రాజీ పతకం సాధించింది. మహిళల 100 మీటర్ల హర్డిల్స్‌లో జ్యోతి 13.24 సెకన్ల టైమింగ్‌తో మూడో స్థానంలో నిలిచి కాంస్యం అందుకుంది. చరిష్మా టేలర్ (బహమాస్ -12.96 సెకన్లు) స్వర్ణం, యుమి తనాక (జపాన్-13.04 సె.) రజతం నెగ్గారు. జావెలిన్ త్రోలో భారత స్టార్ రోహిత్, లాంగ్‌జంప్‌లో మురళీ శ్రీశంకర్ టైటిళ్లు గెలిచారు.

## ఆసియాడ్‌కు 492 మంది

న్యూఢిల్లీ: వచ్చేనెల 19 నుంచి జపాన్‌లో జరిగే ఆసియా క్రీడల్లో పాల్గొనేందుకు భారత్ నుంచి 492 మంది అథ్లెట్లకు కేంద్ర క్రీడాశాఖ ఆమోదం తెలిపింది. ఇందులో 265 మంది పురుష, 227 మంది మహిళా అథ్లెట్లు ఉన్నారు. అత్యధికంగా ట్రాక్ అండ్ ఫీల్డ్ అథ్లెటిక్స్ నుంచి 73 మంది, బ్యాడ్మింటన్ నుంచి 20 మంది భారత బృందంలో ఉన్నారు. వీరిలో తెలుగు తేజాలు సింధు, సాత్విక్, గాయత్రి, ఇషా సింగ్, జ్యోతి సురేఖ, దీరజ్, చికిత, క్రికెటర్లు తిలక్, నితీష్, యర్రాజీ జ్యోతి, నిత్య గంధె, వెంకట్రామ్‌రెడ్డి ఉన్నారు.

# సుదీప్, షాబాజ్ సెంచరీలు..వైభవ్ విఫలం

దులీప్ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లు ప్రారంభమయ్యాయి. ఆదివారం ఈస్ట్ జోన్, నార్త్ ఈస్ట్ జోన్ జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్ తొలిరోజు ఆట ముగిసింది. ఆట ముగిసే సమయానికి ఈస్ట్ జోన్ జట్టు 6 వికెట్లు కోల్పోయి 355 పరుగులు చేసింది. సుదీప్ కుమార్(146), షాబాజ్ అహ్మద్(100లి) సెంచరీలతో చెలరేగారు. కుమార్ కుషాగ్రా(55) హాఫ్ సెంచరీతో రాణించాడు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి షాబాజ్, అనుకుల్ రాయ్(22) క్రీజులో ఉన్నారు. భారత యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ(8) నిరాశపరిచాడు. ఓపెనర్ అభిమన్యు ఈశ్వరన్(15), విరాట్ సింగ్(2), ఇషాన్ కిషన్(4) విఫలమయ్యారు. నార్త్ ఈస్ట్ జోన్ బౌలర్లలో జోటిన్ 3, ఆకాశ్ చౌదరి 2, బిష్వోర్జిత్ ఒక వికెట్ పడగొట్టారు.

**చెలరేగిన బౌలర్లు..**

వెస్ట్ జోన్, నార్త్ జోన్ మధ్య జరుగుతున్న రెండో క్వార్టర్ ఫైనల్‌లో తొలి రోజు బౌలర్లు చెలరేగారు. తొలుత బ్యాటింగ్ చేసిన నార్త్ జోన్ 251 పరుగులకు ఆలౌటైంది. అంశుల్ కాంబోజ్(60), ఆయుశ్ బదాని(51) హాఫ్ సెంచరీలతో రాణించారు. వెస్ట్ జోన్ బౌలర్లలో తనుష్ కొటియన్ 4, తుషార్ దేశ్‌పాండే 4, ముకేశ్ చౌదరి, శార్దూల్ ఠాకూరల్ తలొక వికెట్ పడగొట్టారు.



తర్వాత బ్యాటింగ్‌కు దిగిన వెస్ట్ జోన్ ఆట ముగిసే సమయానికి 2 వికెట్లు నష్టపోయి 31 పరుగులు చేసింది. ఓపెనర్లు పృథ్వీ షా(22), హర్విక్ దేశాయ్(3) పెవిలియన్ చేరారు. అర్ష్‌దీప్ సింగ్, అబిద్ ముస్తాక్ తలొక వికెట్ పడగొట్టారు.



### డబ్ల్యూటీసీ టేబుల్

## అగ్రస్థానంలో ఆసీస్


బంగ్లాదేశ్‌పై భారీ విజయం సాధించిన ఆస్ట్రేలియా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలోనూ అదరగొట్టింది. బంగ్లాపై రెండు రోజుల్లోనే ఇన్నింగ్స్, 51 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి.. రెండు టెస్టుల సిరీస్‌ను 1-1తో సమం చేసింది. ఈ విజయంతో డబ్ల్యూటీసీ పట్టికలో అగ్రస్థానాన్ని సుస్థిరం చేసుకుంటూ పర్సంటేజీని పెంచుకుంది. ఈ మ్యాచ్‌కు ముందు వరకూ ఆసీస్ ఖాతాలో 84 పాయింట్లు, 77.78 శాతం ఉండేది. బంగ్లాపై సంచలన విజయం తర్వాత 96 పాయింట్లకు చేరుకుంది. పర్సెంటేజీ కూడా 80 శాతానికి పెరిగింది. బంగ్లాదేశ్ దారుణమైన పరాభవం చవిచూడటం తో నాలుగో స్థానంలోనే ఉన్నప్పటికీ 66.67 శాతం నుంచి 55.56 శాతానికి పడిపోయింది. బంగ్లా ఖాతాలో 40 పాయింట్లు మాత్రమే ఉన్నాయి.

**భారత్‌కు ప్రయోజనం..**

డబ్ల్యూటీసీ పట్టికలో భారత్ ప్రస్తుతం ఐదో స్థానంలో ఉంది. బంగ్లాదేశ్ ఓటమితో టీమిండియాకు కూడా కొంత ఊరట లభించిం ది. ప్రస్తుతం భారత్ 53.33 శాతం కాగా బంగ్లా కంటే పర్సెంటేజీ కాస్త తక్కువే. అయితే శ్రీలంకతో జరుగుతున్న రెండో టెస్టులో గెలిస్తే బంగ్లాదేశ్‌ను వెనక్కి నెట్టి నాలుగో స్థానానికి చేరుకునే అవకాశం ఉంది. అలాగే న్యూజిలాండ్(72.22 శాతం)కు చేరువగా రావచ్చు. డబ్ల్యూటీసీ ఫైనల్ లక్ష్యంగా సాగుతున్న భారత జట్టుకు.. బంగ్లా పరాజయం కలిసొచ్చింది. శ్రీలంకతో జరుగుతున్న రెండో టెస్టులోనూ విజయం సాధిస్తే.. ఈ పోటీ మరింత రసవత్తరంగా మారనుంది.

### అంతర్జాతీయ, దేశవాళీ క్రికెట్‌కు

## కర్ణ్ శర్మ వీడ్కోలు



టీమిండియా లెగ్ స్పిన్నర్ కర్ణ్ శర్మ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. అంతర్జాతీయ, భారత దేశవాళీ క్రికెట్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించాడు. 38 ఏళ్ల కర్ణ్ శర్మ.. యూపీ టీ20 లీగ్‌లో కాన్పూర్ సూపర్‌స్టార్స్, మీరట్ మావెరిక్స్ మ్యాచ్ అనంతరం తన నిర్ణయాన్ని వెల్లడించాడు. ఆగస్టు 25న లఖ్‌నవూ లెగ్ జట్టు ఆడే చివరి మ్యాచ్‌తో ఆటగాడిగా కెరీర్‌కు పూర్తిగా ముగింపు పలకనున్నాడు. 'ఇప్పుడు నేను రిటైర్ కావాలనుకుంటున్నాను. నా ప్రయాణంలో అండగా నిలిచిన నా కుటుంబ సభ్యులు, బీసీసీఐ, రైల్వేస్, యూపీసీఏ, ఆంధ్ర, విదర్భ క్రికెట్ అసోసియేషన్‌తో పాటు ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు. ఇకపై క్రికెట్‌కు సంబంధించిన కోచింగ్, ఇతర బాధ్యతలకు అందుబాటులో ఉంటాను' అని కర్ణ్ శర్మ తెలిపాడు.

**దాదాపు రెండు దశాబ్దాల కెరీర్**

2007-08 దేశవాళీ సీజన్‌లో ఫస్ట్‌క్లాస్, లిస్ట్-ఎ, టీ20 క్రికెట్ అరంగేట్రం చేసిన కర్ణ్.. తొలినాళ్లలో ఆల్‌రౌండర్‌గా ఎదిగాడు. రంజీ ట్రోఫీ అరంగేట్రంలోనే సెంచరీ సాధించాడు. అయితే 2012-13 సీజన్ అతడి కెరీర్‌ను మలుపు తిప్పింది. ఆ సీజన్‌లో మూడు రంజీ మ్యాచ్‌ల్లో 21 వికెట్లు పడగొట్టాడు. ఈ ప్రదర్శనకు బీసీసీఐ బెస్ట్ అండర్-25 క్రికెటర్ అవార్డును అందుకున్నాడు. అనంతరం ఐపీఎల్‌లోనూ మంచి అవకాశం దక్కింది. 2014 ఐపీఎల్ వేలంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ కర్ణ్ శర్మను రూ.3.75 కోట్లకు కొనుగోలు చేసింది. అప్పట్లో అత్యధిక ధర పలికిన అన్‌క్యాప్డ్ భారత ఆటగాడిగా నిలిచాడు. 2014 ఇంగ్లండ్ పర్యటనకు భారత పరిమిత ఓవర్ల జట్టులో చోటు దక్కించుకున్నాడు. అక్కడే టీ20 అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. తన తొలి టీ20 మ్యాచ్‌లో జో రూట్‌ను ఔట్ చేసి.. టీమిండియా తరపున తన ఏకైక టీ20 వికెట్ సాధించాడు.

చైతన్య రథం
సినిమా
సోమవారం 24 ఆగస్టు 2026
X

# జాంబీరెడ్డి 2 నెక్స్ట్ లెవెల్

యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో తేజ సజ్జ చైల్డ్ ఆర్టిస్ట్‌గా మెప్పించిన తర్వాత, కథానాయకుడిగా పరిచయమై సంచలనం సృష్టించిన చిత్రం జాంబీరెడ్డి. దర్శకుడు ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తెలుగు చిత్రసీమలోనే తొలిసారిగా ఒక వినూత్నమైన జాంబీ కాన్సెప్ట్‌ను, రాయలసీమ ఫ్యాక్షనిజంతో మిక్స్ చేసి తెరకెక్కించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని సాధించింది. కరోనా తదుపరి పరిస్థితుల్లో కూడా థియేటర్లకు ప్రేక్షకులను భారీగా రప్పించి, తేజ సజ్జాను హీరోగా నిలబెట్టడంలో ఈ చిత్రం కీలక పాత్ర పోషించింది. ఈ మైలురాయి లాంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత ఇప్పుడు ఈ చిత్రానికి సీక్వెల్‌గా జాంబీ రెడ్డి 2ను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. నేడు తేజ సజ్జా పుట్టినరోజు కావడంతో ఈ ప్రాజెక్ట్ టైటిల్ అనౌన్స్‌మెంట్ వీడియోని రిలీజ్ చేసి తం హీరోకు బర్త్ డే విషెస్ తెలిపారు. మొదటి భాగానికి పనిచేసిన ప్రశాంత్ వర్మ ఈ సీక్వెల్‌కు కథను అందించగా, ది ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 2, రానా నాయుడు, హెచ్ఏక్యూ ఫేమ్ సుపర్ణ్ ఎస్.వర్మ దర్శకత్వ బాధ్యతలను స్వీకరించాడు. ఇక ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టి.జి. విశ్వప్రసాద్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సీక్వెల్‌లో తేజ సజ్జ సరసన బాలీవుడ్ బ్యూటీ షనయ కపూర్ నటిస్తోండగా కన్నడ రియల్ స్టార్ ఉపేంద్ర ఒక పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నట్లు మేకర్స్ తెలిపారు. చార్మినార్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ కథలో ఈసారి జాంబీల విధ్వంసం, హర్రర్, కామెడీ మరింత నెక్స్ట్ లెవెల్‌లో ఉంటాయని మేకర్స్ స్పష్టం చేశారు. ఇక ఏఐలో చేస్తే క్లారిటీ



సరిగ్గా రాదని ప్రశాంత్ వర్మ.. ఈ చిన్న వీడియోనే 3డిలో చేశారట. గ్లిమ్స్ అంతా ఒక ఎత్తు అయితే.. దానికి ఫోక్ సాంగ్‌ను యాడ్ చేయడం నెక్స్ట్ లెవెల్ అని చెప్పొచ్చు. ఈసారి బాలీవుడ్ టచ్‌తో రాయలసీమ ఫ్యాక్షనిజం చూపించడానికి ప్రశాంత్ వర్మ సిద్ధమయ్యాడు. గౌర హరి సంగీతం అందిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్ 2027లో ప్రపంచ వ్యాప్తంగా తెలుగుతో పాటు హిందీ, కన్నడ, తమిళం, మలయాళం, నేపాలి మరియు జపనీస్ భాషలలో పాన్-ఇండియా/గ్లోబల్ స్థాయిలో విడుదల కానుంది. తొలి భాగంతో సరికొత్త ట్రెండ్ సెట్ చేసిన తేజ సజ్జ, ఈ సీక్వెల్‌తో బాక్సాఫీస్ వద్ద ఎలాంటి విజయాన్ని అందుకుంటాడో చూడాలి.



# బాలయ్య ఫ్యాన్స్‌కు క్రేజీ న్యూస్

### ఎన్‌బీకే 111 రిలీజ్ డేట్ ఫిక్స్?

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ ఎన్‌బీకే 111. వీరసింహారెడ్డి వంటి హిట్ తర్వాత వీరిద్దరి కాంబోలో సినిమా వస్తుండటంతో నందమూరి అభిమానులతో పాటు సగటు సినీ ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా గ్లింప్స్ మూవీపై ఉన్న అంచనాలను ఆకాశాన్ని తాకేలా చేసింది. అయితే, తాజాగా ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించిన ఓ వార్త టాలీవుడ్ సర్కిల్స్‌తో పాటు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతోంది. అదే ఈ సినిమా రిలీజ్ డేట్ చేంజ్. అసలు విషయంలోకి వెళితే.. ఎటువంటి డూప్స్ వాడకుండా రిస్కీ యాక్షన్ సీన్స్ చేయడంలో నందమూరి బాలకృష్ణ స్టైలే వేరు. అయితే ఇటీవల ఈ సినిమాకి సంబంధించిన ఒక హై-వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్ షూటింగ్ చేస్తుండగా బాలకృష్ణకి చిన్నపాటి మజిల్ టేర్ అయ్యింది. దాంతో ఆయనకి ఒక చిన్నపాటి సర్జరీ జరిగింది. వైద్యుల సలహా మేరకు ప్రస్తుతం ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారు. బాలయ్య త్వరలోనే పూర్తిస్థాయిలో కోలుకుని, మళ్లీ సెట్స్‌లోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతున్నారు. బాలయ్య హెల్త్ అప్‌డేట్ తెలియడంతో అభిమానులు కూడా ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నారు. బాలయ్య గాయపడటంతో షూటింగ్ షెడ్యూల్స్ కాస్త మారాయి. దీనితో ఎన్‌బీకే 111 విడుదల తేదీ కూడా మారినట్లు తెలుస్తోంది. మొదట ఈ చిత్రాన్ని దసరా బరిలో గానీ, లేదా డిసెంబర్ 4వ తేదీన గానీ విడుదల చేయాలని నిర్మాతలు ప్లాన్ చేశారు. కానీ బాలయ్య కోలుకోవడానికి సమయం పట్టడం, మరోవైపు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న 'ఫౌజీ' చిత్రం సరిగ్గా డిసెంబర్ 4నే రిలీజ్‌కు సిద్ధమవుతుండటంతో చిత్ర యూనిట్ ఓ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రభాస్ మూవీతో బాక్సాఫీస్ వద్ద ఎలాంటి క్లాష్ లేకుండా, సోలోగా ఇయర్ ఎండింగ్‌లో డిసెంబర్ 24న ఈ సినిమాను వరల్డ్ వైడ్‌గా గ్రాండ్‌గా విడుదల చేయాలని మేకర్స్ భావిస్తున్నారట.



డిసెంబర్ 24న రిలీజ్ చేస్తే క్రిస్మస్ సెలవుల అడ్వాంటేజ్‌తో బాక్సాఫీస్ కలెక్షన్లకు బాగా కలిసి వస్తాయని మేకర్స్ ఆలోచిస్తున్నారు. ఇక అక్టోబర్, నవంబర్ నెలల్లో నాన్-స్టాప్‌గా షూటింగ్ జరిపి, నవంబర్ చివరి నాటికి టాకీ పార్ట్‌తో పాటు పాటల చిత్రీకరణను కూడా వేగంగా పూర్తి చేయాలని చూస్తున్నారు మేకర్స్. డిసెంబర్ లో పోస్ట్ ప్రొడక్షన్ పనులతో పాటు ప్రమోషన్స్ చేసి, క్రిస్మస్ హాలిడేస్ సీజన్‌ను క్యాష్ చేసుకునేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారట. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన రానుంది.దక్షిణ ఆసియా సినిమాలను ఆస్వాదించడం వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై సతీష్ కిలారు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రానికి మ్యూజిక్ సెన్సేషన్ ఎస్.ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నారు. కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. మంచు మనోజ్ నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటిస్తున్నారు. గోపీచంద్ మలినేని బాలకృష్ణను పక్కా మాస్, పవర్ ఫుల్ యాక్షన్ అవతార్‌లో ప్రెజెంట్ చేస్తున్నారు. మరి హై-వోల్టేజ్ మాస్ యాక్షన్ బాక్సాఫీస్ వద్ద ఎన్ని రికార్డులను తిరగరాస్తుందో చూడాలి.

# 'జనవరి 12 విడుదల' స్పెషల్ సర్‌ప్రైజ్

టాలీవుడ్‌లో వరుస విజయాలతో హిట్ మిషిన్‌గా పేరు తెచ్చుకున్న దర్శకుడు అనిల్ రావిపూడి. ఈ ఏడాది ఇప్పటికే సంక్రాంతి కానుకగా వచ్చిన 'మన శంకరవరప్రసాద్ గారు'తో సంచలన విజయం సాధించిన అనిల్.. ఇప్పుడు రాబోయే పొంగల్ రేసు కోసం మరో క్రేజీ మల్టీస్టారర్‌ను సిద్ధం చేస్తున్నారు. విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్‌రామ్ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న ఈ భారీ చిత్రానికి 'జనవరి 12 విడుదల' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేసిన సంగతి తెలిసిందే. వెంకటేష్ - అనిల్ రావిపూడి కాంబినేషన్ అంటేనే థియేటర్లలో నవ్వుల పండగ అని ప్రేక్షకులు ఫిక్స్ అయిపోతారు. అటు నందమూరి కళ్యాణ్ రామ్‌కు 'పటాస్' రూపంలో కెరీర్ బిగ్గెస్ట్ హిట్ ఇచ్చిన డైరెక్టర్ కూడా అనిల్ రావిపూడే. దీంతో వీరిద్దరి కాంబినేషన్లతో రాబోతోన్న ఈ మల్టీస్టారర్‌పై అభిమానులతో పాటు సినీ ప్రియుల్లో అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోన్న ఈ సినిమాలో అనిల్ తనదైన మార్క్ కామెడీ, టైమింగ్‌తో ప్రేక్షకులను అలరించడానికి సర్వం సిద్ధం చేస్తున్నారు. ప్రతి అప్‌డేట్‌తో తన మార్క్ ప్రమోషన్స్ చేస్తూ సినిమాపై హైప్‌ను నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్తున్నారు.

ఇక ఈ సినిమా కథ విషయానికి వస్తే.. 'జనవరి 12 విడుదల' పూర్తి స్థాయి బావాబావమరుదుల కథగా సాగనుందని ఫిలిం నగర్ వర్గాల్లో టాక్ నడుస్తోంది.



వెంకటేష్, కళ్యాణ్‌రామ్‌లు బావాబావమరుదులుగా కనిపించబోతున్నారట. వీరిద్దరి మధ్య వచ్చే కామెడీ సీన్లు మాత్రమే కాకుండా, గుండెలను పిండేసే బలమైన ఎమోషనల్ సీన్లు కూడా ఉండబోతున్నాయట. ఈ ఎమోషనల్ అండ్ కామెడీ కెమిస్ట్రీనే సినిమాకి ప్రధాన హైలైట్‌గా నిలవనుందని చెప్తున్నారు. పైగా ఈ చిత్రంలో విక్టరీ వెంకటేష్ 'లెఫ్టినెంట్ కల్నల్ వెంకట్ రెడ్డి'గా ఒక పవర్‌ఫుల్ పాత్రలో అలరించబోతున్నారు.

ఇక అసలు విషయానికి వస్తే.. తాజాగా ఈ మూవీకి సంబంధించిన ఒక ఆసక్తికరమైన వార్త సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ఈ సినిమాలో ఒక మైండ్ బ్లోయింగ్ స్పెషల్ సాంగ్ ఉండబోతోందట. ఈ ప్రత్యేకమైన పాట కోసం దర్శకుడు అనిల్ రావిపూడి ఒక భారీ సెట్‌ను సిద్ధం చేయిస్తున్నట్లు సమాచారం. విజువల్స్ పరంగా ఈ పాట గ్రాండ్‌గా ఉండేలా ప్లాన్ చేస్తున్నారట. వచ్చే నెల మొదటి వారంలోనే ఈ పాట చిత్రీకరణను ప్రారంభించేందుకు చిత్ర బృందం ఏర్పాట్లు చేస్తోంది. ఈ మాస్ అండ్ ఎనర్జిటిక్ పాటలో హీరోలు వెంకటేష్, కళ్యాణ్‌రామ్‌లతో పాటు ఇద్దరు హీరోయిన్లు కూడా స్టెప్పులతో రచ్చ చేయబోతున్నారట. వీరితో పాటు మరో స్టార్ హీరోయిన్ కూడా ఇందులో భాగం అవుతుందని అంటున్నారు. మరి ఆ స్టార్ హీరోయిన్ ఎవరనేది మాత్రం ప్రస్తుతానికి సస్పెన్సే. ఈ సినిమాలో నేషనల్ అవార్డ్ విన్నర్ కీర్తి సురేష్, యంగ్ బ్యూటీ కృతి శెట్టి కథానాయికలుగా నటిస్తున్నారు. సంగీత సంచలనం జీ.వి. ప్రకాష్ కుమార్ ఈ చిత్రానికి స్వరాలు అందిస్తుండగా, షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మిస్తున్నారు. అనిల్ రావిపూడి, వెంకీ, కళ్యాణ్ రామ్‌ల ఈ క్రేజీ మల్టీస్టారర్ బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి రికార్డులు సృష్టిస్తుందో చూడాలంటే వచ్చే సంక్రాంతి వరకు వేచి చూడాల్సిందే.

# కల్ట్ క్లాసిక్ ఇప్పుడు నచ్చలేదంటారేంట్రా

వెండితెరపై విజయోత్సవాలు జరుపుకున్న కొన్ని సినిమాలు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లోకి అడుగుపెట్టగానే ప్రేక్షకుల అభిరుచి మారిపోతుంటుంది. థియేటర్లలో బిగ్ స్క్రీన్ విజువల్స్, థియేటర్ ఎక్స్‌పీరియన్స్ ఆధారంగా హిట్ టాక్ తెచ్చుకున్న చిత్రాలు.. ఓటీటీ ఆడియన్స్ ముందుకు వచ్చాక కథ, కథనాల విషయంలో దారుణమైన విమర్శలు ఎదుర్కోవడం తరచు గా చూస్తుంటాం. తాజాగా కల్ట్ క్లాసిక్ అంటూ వచ్చిన చెన్నై లవ్ స్టోరీ చిత్రం కూడా సరిగ్గా ఇదే పరిస్థితిని ఎదుర్కొంటోంది. కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరీప్రియ జంటగా రవి నంబూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రానికి సాయిరాజేష్ స్క్రిప్ట్ అందించగా ఎస్కేఎన్ నిర్మించాడు. ఎన్నో అంచనాల మధ్య గత నెల విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద అసాధారణమైన ఆదరణ సొంతం చేసుకుంది. మిశ్రమ స్పందనతో ప్రారంభమైనప్పటికీ తొలి వీకెండ్ నుంచి ఊపందుకొని, రెండో వారంలోనూ బలమైన వసూళ్లను సాధించింది. దాదాపు రూ.60 కోట్ల గ్రాస్ కలెక్షన్లతో కిరణ్ అబ్బవరం కెరీర్‌లోనే అతిపెద్ద బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఇక ఆగస్టు 21 నుంచి సోనీలివ్‌లో చెన్నై లవ్‌స్టోరీ స్ట్రీమింగ్ అవుతోంది. థియేటర్‌లో సూపర్ సూపర్ అన్న ప్రేక్షకులు ఇప్పుడు డిజిటల్‌లో మాత్రం తీవ్రస్థాయిలో పెదవి విరుస్తున్నారు. థియేటర్లలో ఈ సినిమాను అంత పెద్ద హిట్ ఎలా చేశారంటూ సోషల్ మీడియాలో ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. కథ విషయానికొస్తే.. ప్రేమించిన అజయ్.. పెళ్లి వద్దని వెళ్లిపోవడంతో నివి డిప్రెషన్‌లో మందుకు బానిస అవుతుంది. చెన్నైలో జాబ్ చేస్తూ ఫ్రెండ్స్‌తో ఉంటున్న జీవితంలోకి స్టీఫెన్ శంకర్ వస్తాడు. అనాథ అయిన స్టీఫెన్ డైరెక్టర్ అవ్వాలని కలలు కంటాడు. అతని గతాన్ని తెలుసుకొని నివి హెల్ప్ చేస్తోంది. అలా వీరిద్దరి మధ్య పరిచయం ప్రేమగా మారుతోంది. పెళ్లి చేసుకోవాలనుకొనే టైమ్‌కి స్టీఫెన్ రోడ్డు ప్రమాదంలో మరణిస్తాడు. ఆ తరువాత అతను నివి ఏమైంది..? స్టీఫెన్ ఆమె జీవితంలో నుంచి వెళ్లిపోయాడా..? లేదా అనేది కథ. ఇక విమర్శలకు ప్రధాన కారణం సినిమాలోని సెకండాఫ్, దాని స్లో నెరేషన్ అని విశ్లేషకులు భావిస్తున్నారు. థియేటర్లలో గ్రాండ్ పాటలు, కలర్



ఫుల్ విజువల్స్ ప్రేక్షకులను డైవర్ట్ చేయగలిగినప్పటికీ, ఓటీటీలో ల్యాప్‌టాప్‌లు, మొబైల్స్‌లో చూసేటప్పుడు కథలోని లోపాలు స్పష్టంగా బయటపడుతున్నాయి. ముఖ్యంగా హీరో చనిపోయి ఆత్మగా తిరిగి వచ్చే సన్నివేశా లు, స్లోగా సాగే క్లైమాక్స్ డ్రామా ఓటీటీ ఆడియన్స్ సహనానికి పరీక్షగా మారిందని చెప్పు కొస్తున్నారు. ఆత్మగా మారాక.. స్టీవెన్.. నివిని అనుమానించడం, అజయ్‌తో మాట్లాడకుండా చేయడం చాలా క్రింజ్‌గా ఉందని అంటున్నారు. మరి ఈ సినిమా ముందు ముందు ఓటీటీలో ఎలాంటి రెస్పాన్స్‌ను అందుకుంటుందో చూడాలి.